RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 308 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, ఫిబ్రవరి, 12, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5/-

# సిసి రోడ్లు అంతా డొల్లే..!?

- కూలీలతో రోడ్డు నిర్మాణం చేయిస్తున్న కాంట్రాక్టర్లు..?
- నాణ్యత తిలోదాలను పట్టించుకోని బినామీ దారులు..?
- నిర్మించిన మరుసటి రోజే పగుళ్లతో దర్శనమిస్తున్న వైనం..?
- సభ కాంట్రాక్టర్లతో పెత్తనం చెలాయిస్తున్న బినామీదారులు..!
- అధికారులు లేకుండానే సిసి రోడ్లు పోయిస్తున్నారంటూ గ్రామస్తులు ఆవేదన..!
- ఏజెన్సీలో ఇసుక కొరత లేకపోవడంతో ఎక్కువగా వినియోగం..!
- పోసిన మూడు నెలలకే పగుళ్లతో దర్శనమిస్తున్న వైనం..!
- లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అంటూ ప్రచారం..!

12లో..




## మాఘపౌర్ణమితో కుంభమేళాలో

# ట్రాఫిక్ ఆంక్షలు...

### నో వెహికిల్జోన్‌గా ప్రకటన..కఠిన నిబంధనలు అమలు

### రద్దీని దృష్టిలో పెట్టుకుని భక్తుల రాకపై సిఎం సమీక్ష...



**ప్రయాగరాజ్,ఫిబ్రవరి11:** మాఘ పూర్ణిమతో పాటు కొన్ని రోజుల్లో కుంభమేళా పూర్తికానున్న నేపత్యంలో ప్రయాగ్‌రాజ్‌కు భారీగా భక్తులు తరలిరానున్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మౌని అమావాస్య సందర్భంగా భారీగా భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. సంగం ఘాట్ వద్ద చోటుచేసుకున్న ఆ దుర్ఘటనలో 30మంది ప్రాణాలు కోల్పోయారు. దానిని దృష్టిలో ఉంచుకొని మాఘ పూర్ణిమ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుండా యూపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం ఒకరోజు ముందు నుంచే మంగళవారమే ఆంక్షలు విధించారు. ఇప్పటికే గత వారాంతం ఎఫెక్ట్‌తో 350 కి.మీ. దూరం వరకు వాహనాలు నిలిచిన సంగతి తెలిసిందే. వీటన్నింటిని దృష్టిలోపెట్టుకొని అధికారులు కొత్త ఆంక్షలను అమల్లోకి తీసుకువచ్చారు. మంగళవారం ఉదయం 4 గంటల నుంచి కుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్‌గా మార్పు చేశారు. సాయంత్రం 5 గంటల నుంచి ప్రయాగ్‌రాజ్ మొత్తాన్ని నో వెహికల్ జోన్‌గామారుస్తామని వెల్లడించారు. శని, ఆది వారాల్లో లక్షల మంది కుంభమేళా యాత్రికులు ఏకంగా 24 గంటలకు పైగా రహదారి పైనే వాహనంలో ఉండిపోవాల్సి వచ్చింది. జబల్‌పుర్-ప్రయాగ్‌రాజ్ మార్గంలోని జాతీయరహదారిపై సుమారు 350కి.మీ. పొడవున వాహనాలు నిలిచిపోయాయి.

# సిఎం రేవంత్‌తో మందకృష్ణ తదితరుల భేటీ



**హైదరాబాద్,ఫిబ్రవరి,11,తెలంగాణ పత్రిక:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సీఎం రేవంత్‌తో ఆయన భేటీ అయ్యారు. వర్గీకరణ పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించారని కృతజ్ఞతలు తెలిపారు. అయితే కొన్ని లోపాలు ఉన్నాయంటూ ఆయన సిఎం దృష్టికి తీసుకుని వెళ్లారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికపై ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. 'సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేశారు.

# పాతబస్తీలో మెట్రో విస్తరణ ఆపాలి

### పురాతన కట్టడాలకు ప్రమాదమంటూ వ్యాజ్యం - 17కు విచారణ వాయిదా వేసిన హైకోర్టు



**హైదరాబాద్,ఫిబ్రవరి,11,తెలంగాణపత్రిక:** మెట్రో రైలు విస్తరణపై తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. పాతబస్తీలో మెట్రో విస్తరణ వల్ల పురాతన కట్టడాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నా రు. ఏపీడబ్ల్యూఎఫ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. తెలంగాణ సీఎస్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి, మెట్రో రైలు ఎండీ, వక్ఫ్ బోర్డు సీఈవోను పిటిషనర్ ప్రతివాదులుగా చేర్చారు. పాతబస్తీలో మెట్రో నిర్మాణంపై ఏపీడబ్ల్యూఎఫ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. పలు చారిత్రక కట్టడాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణాలు చేపడుతున్నారని పిటిషన్‌లో పేర్కొంది. తెలంగాణ హెరిటేజ్ యాక్ట్-2017 ప్రకారం చారిత్రక కట్టడాలను పరిరక్షించాల్సి ఉందని.. పాతబస్తీలో మెట్రోమార్గం సమీపాన చార్మినార్, ఫలక్‌ను మా ప్యాలెస్, పురాణాహవేలీ, మొఘల్‌పుర సమాధుల వంటి చారిత్రక కట్టడాలు ఉన్నాయని వివరించింది.

## పార్లమెంటులో మరో ఆరు భాషలకు

# అనువాదం

### - లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి11:** బోడో, డోగ్రీ, మైథిలి, మణిపురి, ఉర్దూ, సంస్కృతంతో సహా ఆరు కొత్త భాషలకు అనువాద సేవలను పొడిగిస్తున్నట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మంగళవారం ప్రకటించారు. ప్రస్తుతం హిందీ, ఇంగ్లీషుతోపాటు అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు వంటి ఈ పది భాషల్లో అనువాద సేవలు పార్లమెంటులో అందుబా టులో ఉన్నాయి. వీటితోపాటుగాతాజాగా మరో కొత్త ఆరు భాషలు బోడో, డోగ్రీ, మైథిలీ, మణిపురి, ఉర్దూ,సంస్కృతంలను అనువాద సేవల్లోకిచేర్చినట్లు ఆయన పేర్కొన్నారు. మానవ వనరులు అందుబాటు లోకి వచ్చినందున అదనంగా16భా షలను ఏకకాలంలో అనువాదాలను అందించడానికి తాము ప్రయత్నిస్తు న్నామని స్పీకర్ ఈ సందర్భంగా చెప్పారు.'భారత పార్లమెంట్ వ్యవస్థ అనేదిప్రజాస్వామ్యం ఆధారంగా ఉంటుంది. అందువల్ల చాలా భాషలలో అను వాదాలను అందించే అవకాశం ఉంది.

## కులగణనలో పాల్గొని వారు..

# బీసీలపై ప్రేమనా..?

## ముందు కులగణనలో పాల్గొనండి..

### కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు పత్రాలను పంపిన మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్ ,ఫిబ్రవరి,11,తెలంగాణ పత్రిక :** బీసీలపై ప్రేమ కురిపిస్తున్న బీఆర్ఎస్ నేతలు, మాజీ ముఖ్యమంత్రి,మంత్రులు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ముందుగా కులగణనలో పాల్గొనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా కులగణన దరఖాస్తులను వారికి పంపారు. ఈ సందర్భంగా మంగళవారం కరీంనగర్‌లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ముందుమీరు కులగణనలో పా ల్గొని.. అప్పుడు మాట్లాడాలన్నారు. బలహీన వర్గాలకు న్యా యం జరగడం ఇష్టం లేదా అని ప్రశ్నించారు.

బీజేపీ, బీఆరె స్‌కు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉందా.. చేతగకపోతే నోరు మూ సుకుని కూర్చోవాలన్నారు. కులగణనపై బీజేపీ కుట్ర చేస్తోందని.. సూచనలు, సలహాలు ఇస్తే తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మైనార్టీలను ఇప్పుడు కొత్తగా బీసీల్లో చేర్చలేదని.. మైనార్టీలు ఎప్పటి నుంచో బీసీల్లో ఉన్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు దమ్ముంటే కేంద్రంతో దేశవ్యాప్తంగాకుల సర్వే చేయాలని డిమాండ్‌చేశారు.సంజ య్‌ను అధ్యక్షపదవినుంచి తొలగిస్తే..బీసీ సమాజం బాధపడిం దనిఅన్నారు.ఎమ్మెల్సీ కల్వకుంట కవితలిక్కర్ నినాదం అయి పోయిందని,ఇప్పుడు బీసీ నినాదం ఎత్తుకున్నారని అన్నారు.



## వామనరావు దంపతుల హత్య కేసుపై

# సుప్రీంకోర్టులో విచారణ

**(తెలంగాణ పత్రిక బ్యూరో) ఫిబ్రవరి11 ఢిల్లీ:** తెలంగాణలో సంచలనం రేపిన న్యాయవాదుల దంపతుల హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కోర్టు ఆదేశిస్తే దర్యాప్తు చేపట్టడానికి అభ్యంతరం లేదని సీబీఐ తరపు న్యాయవాది తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ కేసును సీబీఐకి అప్పగించేందుకు అభ్యంతరం లేదని ఇప్పటికే చెప్పింది.న్యా యవాదులైన మంథని పట్టణానికి చెందిన వామన్ రావు దంపతులు ఇద్దరినీ కోర్టు ప్రాంగణంలోనే హత్య చేశారని,దీనికి సంబంధించిన వీడియోలన్నీ ఉన్నాయని వామనరావు తండ్రి గట్టు కిషన్‌రావు తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు.అందరూ చూస్తుండగానే ఇద్దరినీ అత్యంత కిరాతకంగా చంపారన్నారు.అవే వీడియోలు టీవీ ఛానళ్లలో ప్రసారమయ్యాయని చెప్పారు.

కేసు దర్యాప్తు నిష్పాక్షికంగా జరగడం లేదని ఆరోపించారు. తమపై లేని ఆరోపణలు చేసి నిందితులుగా చేర్చారని, కేసును కొట్టివేయాలని పుట్ట మధు తరపు న్యాయవాదులు కోర్టును కోరారు.మరణ వాంగ్మూలంలో ఎవరి పేరూ చెప్పలేదని,కా వాలంటే దానికి సంబంధించిన వివరాలు కోర్టుకు అందిస్తామన్న తెలిపారు.మరణ వాంగ్మూలాన్ని ట్రాన్స్‌క్రిప్ట్ చేసి ఇస్తా మని,దీనికి సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తదుపరి విచారణను జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ రాజేశ్ బిందాల్ ధర్మాసనం రెండు వారాలకు వాయిదా వేసింది.



## రాష్ట్రంలో ఇసుక అందుబాటులో

# ఉండేలా చూడాలి: సిఎస్

**హైదరాబాద్,ఫిబ్రవరి,11,తెలంగాణ పత్రిక :** రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక సరఫరా, ఇసుక అక్రమాల నిరోధంపై సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా ప్రభుత్వం కార్యాచరణకు దిగింది. రాష్ట్రంలో ఇసుక లబ్ధిని సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలంగాణ సచివాలయంలో మైనింగ్ అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల కలెక్టర్లతో సి.ఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సరిపడ ఇసుక అందుబాటులో ఉండేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆమె కలెక్టర్లను ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి ఇసుక రీచ్‌లు, స్టాక్‌యార్డులను భౌతికంగా తనిఖీ చేయాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. తనిఖీలు నిర్వహించే బృందాలలో ఖీఆక్ష, ఆఃూఖ స్థాయి అధికారి ఉండాలన్నారు. అధికారులు స్టాక్‌యార్డులు, ఇసుక రీచ్‌ల ప్రవేశ, నిష్క్రమణ పాయింట్‌లతో పాటు అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలను కూడా తనిఖీ చేయాలన్నారు.

## బండారి లక్ష్మారెడ్డి కూతురు వివాహము తాత్కాలికంగా వాయిదా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ ఫిబ్రవరి 11 ( తెలంగాణ పత్రిక)మా వదిన గారైన బండారి పద్మ W/o బండారి వెంకట్ రెడ్డి సతీమణి అకాల మరణం చెందడంతో ఈ నెల 15 వ తేది శనివారం జరగాల్సిన నా కూతురు వివాహం తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగింది దయచేసి అందరూ గమనించగలరు.

## మిషన్ భగీరథ పైపులను పగిలి కలుషితమైన నీరు తాగి ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని, అనేక ప్రాంతాల్లో మున్సిపల్ పరిధిలో మెషిన్ భగీరథ పైపు లైన్లో పగిలి . లీకేజీ అవుతుండడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. ఎక్కడ చూసినా మిషన్ భగీరథ పైప్ లైన్లు లీకవుతూ నీటి వృథా జరుగుతోంది. దీనితో పాటు ఇంట్లో దోమల పెరుగుదల, వీధుల్లో వీధికుక్కల బెడద, కోతుల ఉపద్రవం ప్రజలను మరింత ఇబ్బందులకు గురి చేస్తోంది.నీరు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి కలుగుతోంది. పైప్ లైన్ల లీకేజీ వల్ల నీటి సరఫరా సక్రమంగా జరగక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత మున్సిపల్ అధికారులు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా సరైన స్పందన లేకపోవడం వల్ల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది.పాల్వంచ మున్సిపాలిటీ అధికారులు, కమిషనర్. ఈ సమస్యలను సీరియస్‌గా తీసుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని, పైప్ లైన్ల లీకేజీ సమస్యలను పరిష్కరించి, శుభ్రత పరిరక్షణతోపాటు ప్రజలకు మంచినీటి సరఫరా నిరంతరం అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## జన్మదినాన్ని పురస్కరించుకొని కేటీఆర్ ఆశీర్వాదం తీసుకున్నా బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 11 ( తెలంగాణ పత్రిక )బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.అనంతరం కేటీఆర్ బన్నాల ప్రవీణ్ పుట్టినరోజు సందర్భంగా ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ బన్నాల ప్రవీణ్ పై ఉండాలని మంచి రాజకీయ భవిష్యత్తు ఆ భగవంతుడు ప్రసాదించాలని, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకి, నాయకునికి మంచి భవిష్యత్తు ఉండే విధంగా తాను అన్ని చర్యలు చేపడతానని కొని ఆడారు .బన్నాల ప్రవీణ్ కేటీఆర్ కు తిరుపతి వెంకటేశ్వర స్వామి మహా ప్రసాదం లడ్డూని ఎన్ జి ఆర్ ఐ అభయాంజనేయ స్వామి చందనం కేటీఆర్ కి పెడుతూ వారికి అభయాంజనేయ స్వామి ప్రసాదాలు అందజేశారు.కార్యక్రమంలో కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్యామ్,సంతోష్ నాయక్, సాయి మొదలగు వారు పాల్గొన్నారు.

## రాజపేట మండల ప్రత్యేక అధికారిణి గా శాంతినిర్మల నియామకం

యాదాద్రి భువనగిరి లోపలికి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 11రాజపేట మండల ప్రత్యేక అధికారిణి గా శాంతినిర్మలను నియమిస్తూ జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు.ఇప్పటివరకు మండల ప్రత్యేక అధికారిగా పనిచేసిన ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ స్థానంలో యాదగిరిగుట్ట వ్యవసాయ శాఖ ఏడిఏ వి.శాంతినిర్మాలను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.నాలుగు పథకాల ఎంపికలో మోడల్ గ్రామం బూరుగుపల్లి లో లబ్ధిదారుల ఎంపిక విషయంలో అనార్హులను ఎంపిక చేసి అర్హులను వదిలిపెట్టడం కారణమని పలువురు భావిస్తున్నారు.



# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి - మాజీ ఎంపీ నామ






(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 11): హైదరాబాద్ : త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అన్ని వర్గాల శ్రేణులు, బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకొనేందుకు కలిసి కట్టుగా కృషి చేయాలని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మాజీ మంత్రి పువ్వాడ నివాసంలో జరిగిన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతుదారులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యలపై చొరవగా స్పందిస్తూ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని నామ సూచించారు. ఎంపీపీ, జడ్పీ ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ గారికి కానుకగా ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిణామాలను గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆర్జేసీ కృష్ణ, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, బొమ్మెర రామ్మూర్తి, ఖమ్మం కార్పొరేషన్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మాక్బుల్, ఖమ్మం టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, రఘునాథపాలెం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరునాయక్, ఖమ్మం కార్పొరేషన్ కార్పొరేటర్లు, రఘునాథపాలెం మండలం, ఖమ్మం కార్పొరేషన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీల్లో మగ్గుతున్న బాల్యం

### - బాల కార్మికుల నిర్మూలన చట్టం ఉన్నప్పటికీ నిర్వర్యం చేస్తున్న బడా బాబులు.- పర్మిషన్ లేకపోయినా ఇటుక బట్టీల దందాన నడుపుతున్న దళారులు.-చోద్యం చూస్తున్న అధికారులు. మామూళ్ల మత్తులో అధికారులు.



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక ప్రతినిధి ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పెల్లి మండల పరిధిలోని, కారుకొండ గ్రామపంచాయతీ పరిధిలో పదుల సంఖ్యలో ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు. ఇటుక బట్టీలకు మట్టి వేల టిప్పులు డంపింగ్ చేసుకొని ఇటుక పట్టి తయారీ దారులు రెవెన్యూ మరియు మైనింగ్ అధికారులు ఇకనైనా ఇటుక బట్టలు నిర్మాణంపై పర్మిషన్ లేకపోయినా నిర్వహణ బాల కార్మికులు పలు అంటూ వ్యాధులు సోకి మృత్యువాత పడుతున్నారు. మధ్యప్రదేశ్ ఒడిశా నుంచి బాల కార్మికులకు తీసుకువచ్చి వారితో వెట్టి చాకిరి చేపిస్తున్నారు ఇకనైనా చైల్డ్వెల్ఫేర్. ఇటుక బటను సందర్శించి బాల కార్మికులను విడిపించాలని వాళ్లని చదువుకునే మార్గంలో నడపాలని ఉన్నత అధికారులను వేడుకుంటున్నారు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, సమ్మేతిత అధికారులు దృష్టి సారించి వెట్టి చాకిరి నుంచి విముక్తి కలిగించాలని ప్రజల కోరుకుంటున్నారు.

# కొత్తగూడెం నుండి ఇల్లెందు మరియు పాల్వంచ బైపాస్ రోడ్డు దుస్థితి ఇది

### - పట్టించుకోని రాజకీయ నాయకులు మరియు అధికారులు.-ఈ బైపాస్ రోడ్డుకు మోక్షం ఎప్పుడో అని ఎదురు చూస్తున్న వాహనదారులు





కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక ప్రతినిధి ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పరిధిలో నుండి పోస్ట్ ఆఫీస్ మీదుగా శేషగిరి నగర్ గ్రామపంచాయతీ మీదుగా, సింగరేణి మరియు ఆర్ అండ్ బి అధికారులు ఇకనైనా ఈ రోడ్డు దుస్థితి చూసి పనులు త్వరగా ప్రారంభిం చాలని, ఈ ప్రాంత ప్రజల ఎదురుచూస్తూ ఉన్నారు,, వాహనదారులు ఊర్లోకి వెళ్లే కార్లు ఆటోలు ద్విచక్ర వాహనాలు, ఈ గుంతలతో ఇబ్బంది పడుకుంటూ, గతంలో కూడా చాలా యాక్సిడెంట్ జరిగినాయి, అయినా అధికారులు గానీ సింగరేణి యాజమాన్యం గాని లారీ అసోసియేషన్ గాని పిరికెడా మట్టి కూడా పోయలేదు, ఒకటి రెండుసార్లు సింగరేణి యాజమాన్యం చొరవ తీసుకొని మరమ్మతులు చేశారు, అయినా గాని 40,50 టన్నుల బొగ్గు సరఫరా అవుతున్నది, అదేవిధం గా మణుగూరు ప్రాంతం నుంచి ఇసుకలోళ్లు కూడా అధికంగా రావడంతో ఈ రోడ్డు బాగా దెబ్బతిన్నది, శేషగిరి నగరర్ గ్రామపంచాయతీ కి ఆనుకొని ఉన్న ఈ రోడ్డు దుమ్ము ధూళితో నిత్యం పనులకు వెలుచుండే నిరుపేద కుటుంబ వలసదారులు, స్కిన్ ఎలర్జీ తో ఇబ్బంది పడుతున్నారు, ఇకనైనా అధికారులు చలించి ఈ ప్రాంత ప్రజలు మనోవేదన అర్థం చేసుకొని ఈ రోడ్డు మరమ్మతులు చూపించాలని, లేదంటే వాహనాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తామని, గతంలో కూడా రెండు మూడు సార్లు ధర్నాలు చేయడం జరిగినది, ఆ ధర్నాలు చేసినప్పుడే చిన్న చిన్న గుంటలు పూడ్చివేయటం , జరిగింది, భారీ నుండి అతి భారీ వాహనాలు ఈ ప్రాంతం నుంచి వెళుతుండగా ఏ రోజు ఏం జరుగుతుందోప్రజలు భయం ఆందోళనకు గురవుతున్నారు, సింగరేణి యాజమాన్యం చొరవ తీసుకొని స్థానిక ఎమ్మెల్యే గారు స్పందించి ఈరోజు 100 ఫీట్ల రోడ్డుగా సర్వే అయి కూడా రెండు సంవత్సరాలు పూర్తయింది, గతంలో ఎమ్మెల్యే కూడా వాగ్దానం ఇచ్చినారు ఈ రోడ్డు త్వరలో ప్రారంభం అవుతుందని, ఇంత మటుకు ఈ రోడ్డు పనులు మొదలు కాలేదు కాబట్టి ఎమ్మెల్యే గారికి మొరపెట్టుకున్నది ఏమనగా మాకు ఈ రోడ్డు పనులు త్వరగా అయ్యేటట్టు చూడమని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు,

# శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల.



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక ప్రతినిధి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని. పాత పాల్వంచలోని.శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో, వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 10 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు జరగనున్నాయి, రెండవరోజు మంగళవారం దేవాలయం,ప్రధాన పూజారి కందాల సింహాద్రి ఆనందకుమారాచార్యులు, ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాల ప్రవేశము, మండపారాధన, గరుడ వాహనము, ధ్వజారోహణము, గరుడ ముద్దా, అగ్ని ప్రతిష్ట, భోగానివేదన, మహిళలు పసుపు కొట్టుట, వంటి పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో,రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు. పాల్గొని, పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, నిర్వాహకులు కిలారి సుజాత, కోండం వెంకన్న, గంగుల చంద్రశేఖర్, ముళ్ళపూడి శ్రీకాంత్, విజయలక్ష్మి, సీతక్క, రాఘవమ్మ, లక్ష్మి, భవాని, జ్యోతి, సత్యవతి, మంగవేణి, జాహ్నవి, కృష్ణవేణి, కమల, రత్నమ్మ, సునీల్, జయ, వనమా రత్నం, మౌనిక, రామ, చంద్రకళ, రమాదేవి, కీర్తి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నేత మృతి

### - సంతాపం తెలిపిన జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 11 రాజపేట సిపిఐ సీనియర్ నేత మాజీ మండల కార్యదర్శి నమిల గ్రామానికి చెందిన గవ్వల బిక్షపతి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు.ఆయన మృతి పట్ల సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు బిక్షపతి పార్థివ దేహం పై కమ్యూనిస్టు పార్టీ జెండా కప్పి నివాళు లర్పించారు.బిక్షపతి పార్టీ కోసం ప్రజల కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించారని ఆయన మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. కుటుంబ సభ్యులకు కొల్లూరు రాజయ్య,చిగుళ్ల లింగం,జీడిపల్లి ఉప్పల్ రెడ్డి,పండుగ పెద్దులు,శివ లీల,భాషమైనా రవి, తదితరులు సంతాపం తెలిపారు.

## ఆటో బోల్తా. 11 మందికి గాయాలు



వేములవాడ, ఫిబ్రవరి 11,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి వద్ద ప్రయాణికులతో వెళుతున్న ఆటో బోల్తా పడగా, గాయపడిన వారిని ఏరియా ఆసుపత్రి వేములవాడ తరలించారు. అందులో ఒకరికి తలకి తీవ్ర గాయం అవడం వల్ల కరీంనగర్ కి తరలించారు.మరొకరిని సిరిసిల్ల కి తరలించారు. మిగిలిన 9 మందిలో ఇద్దరికీ ఎముకలు విరగగా వారిని ఆసుపత్రిలో ఉంచి వైద్యం చేస్తున్నారు.మిగిలిన ఏడుగురు చిన్న గాయాలు కాగా అందరికీ రే లు తీసి ప్రథమ చికిత్స చేసి పంపారు. జిల్లా వైద్యాధికారి డా. రజిత పరామర్శించారు.జిల్లా కలెక్టర్ శ్రీ సందీప్ కుమార్ జా క్షతగాత్రులకు అవసరమయిన వైద్యాన్ని అందించాలని ఆదేశించారు.స్థానిక ఎం ఎల్ ఎ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ సూపెరిండెంట్ డా.పెంచలయ్య కి ఫోన్ చేసి వారికి అవసరమయిన వైద్యం అందించాలని తెలియజేసారు . వైద్యులు డా.పెంచలయ్య,డా.అనిల్,డా.చారి,డా. పరమేశ్వరి ఇతర సిబ్బంది సేవలు అందించారు.

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి పోస్టర్ ఆవిష్కరించిన వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక ప్రతినిధి ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలోని, ఎదురుగడ్డ గ్రామపంచాయతీలో,బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను ఈనెల 17న, నిర్వహిస్తున్నట్లు లంబాడి గిరిజన సంఘాల జేఏసీ ప్రకటించింది.ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేతులమీదుగా వారి స్వగృహంలో కరపత్రాలను ఆవిష్కరించారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి మహోత్సవ కార్యక్రమం లో బంజారా సమాజం పాల్గొని విజయవంతం చేయాలని లంబాడి గిరిజన జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు.

## అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్లో ఖమ్మం సీనియర్ కరాటే మాస్టర్ వేణు మరియు కుమారుడు అభిషేక్ విజయం

ఖమ్మం : ఫిబ్రవరి 9 హైదరాబాద్ లోని ఎల్బీ నగర్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో 4ఇంటర్నేషనల్ ఓపెన్ టూ ఆల్ స్టైల్స్ కరాటే కుంగ్ ఫు ఛాంపియన్షిప్ – 2025 అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్ న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్టియల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది . ఈ టోర్నమెంట్ను 'న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్' వ్యవస్థాపకుడు మరియు అధ్యక్షుడు పీవీ శ్రీ రాములు నిర్వహించారు . నేపాల్ , భూటాన్ , శ్రీలంకతో పాటు తమిళనాడు , మహారాష్ట్ర ఆంధ్రప్ర దేశ్ , తెలంగాణ రాష్ట్రాల నుండి 3000 మంది విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు . ఈ టోర్నమెంట్లో ఖమ్మం జిల్లా సీనియర్ కరాటే మాస్టర్ కరాటే వేణు ఘన విజయం సాధించారు . మరియు తన కుమారుడు మోదుగు అభిషేక్ ఈ కరాటే టోర్నమెంట్ లో పాల్గొని బంగారు పతకం గెలుచుకున్నారు . మీ విజయాలు ఖమ్మం జిల్లాకి గర్వకారణం అని పలువురు కొనియాడారు . కరాటే మాస్టర్ కరాటే వేణు సీనియర్ బ్లాక్ బెల్ట్ కుమిటే విభాగంలో ప్రథమ బహుమతి గోల్డ్ సర్టిఫికెట్, ఛాంపియన్షిప్ – 2025 ను దక్కించు కుని సినీ నటు భానుచందర్ తదితరు చేదు మీదుగా అందుకున్నారు .

**CHANGE OF NAME**

**VEMULA SHIV S/o VEMULA SRINIVAS (Old Name),** R/o H.No. 8-7-73, Nehru Nagar, sircilla, Rajanna sircilla district-505301, Telangana, Hereby declare that I have changed my name from **VEMULA SHIV to VEMULA RUDRA (New Name)**

# సంపాదకీయం

## కాంగ్రెస్, ఆప్ అనైక్యత.. బిజెపి గెలుపు...

దేశ రాజధాని ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు వచ్చేశాయి. 27 సంవత్సరాలుగా అక్కడి అధికారానికి దూరంగా వుండిపోయిన బిజెపి అత్యధిక మెజార్టీతో ప్రభుత్వంలోకి రాబోతున్నది. 1998 కి ముందు దీర్ఘకాలం పాటు బిజెపి పట్టులో వుండి 1998-2013 మధ్య కాంగ్రెస్ హ్యాట్రిక్‌లు చూసి ఆ పైన (శాసనసభ వరకూ) ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కంచుకోటగా కనిపించిన ఢిల్లీ ఆ పార్టీ చేజారిపోయింది. ఎలాగైనా ఉనికి కాపాడుకోవాలని పాకులాడిన కాంగ్రెస్ ఖాతానే తెరవలేకపోయింది. ఒక దశలో జాతీయ ప్రత్యామ్నాయంగా ప్రచారమై తర్వాత సిబిఐ, ఇడి కేసులలో వరుసగా సవాళ్లనెదుర్కొని పదవిని కూడా వదులుకున్న అరవింద్ కేజ్రీవాల్ స్వయంగా ఓడిపోయారు. ఆయన సన్నిహితులైన ముఖ్య నాయకులు కూడా ఓటమి చవిచూశారు. 2014, 2019 ఎన్నికలలో లోక్‌సభ స్థానాలు మొత్తం తెచ్చుకుని కూడా 2015, 2020 శాసనసభ ఎన్నికలలో బోల్తాపడిన బిజెపి ఈ సారి మాత్రం 2024 నాటి ఫలితాలనే కొనసాగించగలిగింది. లోక్‌సభలో స్వంతంగా మెజార్టీ తెచ్చుకోలేక చతికిల పడిన ప్రధాని మోడీ నాయకత్వంలో ఢిల్లీని కైవసం చేసుకోవడంతో ఎక్కడ లేని ఉత్సాహం వచ్చినట్టు హడావుడి చేస్తున్నారు. విడివిడిగా తలపడిన ఆప్ 43 శాతం పైన, కాంగ్రెస్ ఆరు శాతంపైన ఓట్లు తెచ్చుకుని కూడా తమలో తామే ఓట్లు చీల్చుకుని బిజెపి నెత్తిన పాలు పోశాయి. శాసనసభ ఎన్నికల ప్రకటనకు ముందు నుంచి కాంగ్రెస్, ఆప్‌లు కలిస పోటీ చేస్తాయా లేదా అన్నదే కీలకాంశంగా చర్చ జరిగింది. కాంగ్రెస్ విషయానికి వస్తే ఇటీవల హర్యానా శాసనసభ ఎన్నికల్లో ఆప్‌కు కనీస స్థానాలు కేటాయించేందుకు కాంగ్రెస్ నిరాకరించింది. తర్వాత మహారాష్ట్రలోనూ అంతే జరిగింది. తాను బలంగా వున్న చోట్ల ఇతర పార్టీలతో సీట్ల సర్దుబాటు చేసుకోకుండా తను లేని చోట మాత్రం ఇతరులు ఇవ్వాలని కాంగ్రెస్ కోరుకోవడం 'ఇండియా' వేదికలో భాగస్వాములు ఆమోదించడం లేదు. ఢిల్లీ వరకైతే ఆప్, కాంగ్రెస్ రెండూ ఒంటరిగానే వెళతామని గతంలోనే ప్రకటించాయి. ఆప్ కూడా అదే కోరుకుంది. లిక్కర్ స్కాంలో అరెస్టయిన అరవింద్ కేజ్రీవాల్ బెయిలు మీద బయిటకు రాగానే తాము ఒంటరిగా పోటీ చేస్తామని ప్రకటించారు. ఎందుకంటే అంతకు ముందు జరిగిన హర్యానా శాసనసభ ఎన్నికల్లో ఆప్‌కు కనీస స్థానాలు కేటాయించేందుకు కాంగ్రెస్ నిరాకరించింది. తర్వాత మహారాష్ట్రలోనూ అంతే జరిగింది. ఫలితాలలో ఘోరంగా దెబ్బతిన్న తర్వాత కూడా కాంగ్రెస్ కలసి పోటీ చేయకపోవడం నష్టం కలిగించిందని ఒప్పుకోవడం లేదు. పైగా ఇందుకు బాధ్యత తమది కాదన్నట్టే మాట్లాడుతున్నది. ఫలితాలు వస్తుండగానే జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఒక ట్వీట్ చేస్తూ మీరు పోట్లాడుకుంటూ వుండండి. వారు గెలుస్తూ వుంటారని హెచ్చరించారు. నిజానికి కాశ్మీర్ ఎన్నికలలో కూడా నేషనల్ కాన్ఫరెన్స్, సిపిఎంలతో కలసి పోటీ చేసిన కాంగ్రెస్ వ్యవహరించిన తీరు, సాధించిన ఫలితాలు ప్రతికూలంగా వున్నాయి. ఉత్తరాది చివర ఉమర్ ఆ విధంగా వ్యాఖ్యానిస్తే తెలంగాణలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కూడా అదే తరహాలో రాహుల్ గాంధీ వల్లనే బిజెపి గెలవగలిగిందని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. నిజానికి తెలంగాణలోనూ కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల పరస్పర పోటీలో బిజెపి లబ్ధి పొందుతున్నదని దేశమంతటికీ తెలుసు. ఇక నేరుగా ఆప్ అధినేత కేజ్రీవాల్ స్పందన చూస్తే తమ పాలనలో చేసిన పనులు చెప్పుకుని, విజయం సాధించిన బిజెపికి శుభాకాంక్షలు చెప్పడం తప్ప ఓటమిపై ఆత్మ విమర్శ, పరిశీలన కనిపించవు. ఆప్ ఓటమికి దారి తీసిన తప్పిదాలు, పాలనలో పొరబాట్లు చాలా వున్నాయి. లిక్కర్ స్కాం వంటి ఆరోపణలకు అవకాశం ఇవ్వడం కూడా సమర్థనీయం కాదు. లౌకికతత్వం కోసం పోరాడటంలోనూ. బిజెపి వ్యతిరేకులను కలుపుకొని పోవడంలోనూ ఆప్ పెద్ద ఆసక్తి చూపింది లేదు. వ్యక్తిగతంగా కేజ్రీవాల్ కూడా తనే ప్రత్యామ్నాయం అన్న సంకేతాలిస్తూ వచ్చారు. కొన్ని సందర్భాల్లో మతపరమైన క్రతువులలోనూ పాల్గొని అత్యుత్సాహం ప్రదర్శించారు. రాజకీయ విధానాల పరంగా స్థిరత్వం లేకపోవడం నిజమే అయినా రాజ్యాంగ రీత్యా ఢిల్లీ ప్రత్యేక పరిస్థితిని ఆసరా చేసుకుని లెఫ్టినెంట్ గవర్నర్‌ను అడ్డం పెట్టుకుని అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తూ వేధించిన తీరు మాత్రం సరి కాదు. ఆప్ నాయకత్వం కూడా ఒక దశలో మోడీ పట్ల మెతకదనం, కాశ్మీర్ 370 రద్దుకు మద్దతు వంటి పనులు చేసినా వీటన్నిటి తర్వాత కళ్లు తెరవక తప్పలేదు. ఇండియా వేదికలో భాగస్వామి కావడం వివిధ రాష్ట్రాలు సందర్శించి మద్దతు కోరడం అందులో భాగమే. కానీ ఢిల్లీకి వచ్చేసరికి కాంగ్రెస్, ఆప్ తీవ్ర ప్రత్యర్థులుగానే వ్యవహరించాయి. ఉభయ పార్టీలూ తమ దారిలో తాము నడిచాయి. అందువల్లనే ఈ పరాజయం అనివార్యమైంది. పొలిటికల్ స్టార్టప్‌లా కొన్ని ప్రయోగాలతో దేశాన్ని ఆకర్షించిన ఆప్ పదేళ్ల తర్వాత పరాజయం కొనితెచ్చుకుంది. కేసుల ఒత్తిడి కారణంగా కేజ్రీవాల్ వైదొలగి అతిషిని ముఖ్యమంత్రిని చేసినా ఆయనను మళ్లీ పదవిలో కూర్చోబెట్టడమే తన లక్ష్యమని ఆమె ప్రకటించారు. ఆయన కూర్చున్న కుర్చీలో కూర్చోబోనంటూ అతి వినయం ప్రదర్శించడం ఒక విధంగా తమిళనాడులో పన్నీర్ సెల్వాన్ జయలలిత పట్ల వ్యవహరించిన తీరును గుర్తు చేసింది. ఎన్నికల్లో చివరకు ఆమె గెలవగా కేజ్రీవాల్ మాత్రం ఓడిపోయారు. అవినీతిపై పోరాటంలో ఒకప్పుడు ఆయనకు మార్గదర్శిగా వుండిన అన్నా హజారే వెంటనే రంగంలోకి వచ్చి ఏకపక్షంగా శాపనార్థాలు పెట్టడంలో సమతుల్యత లోపించింది. అంటే ఇతర రాజ్యాంగ ప్రజాస్వామిక కోణాలు ఆయన పట్టించుకోలేదని చెప్పాలి. తమాషా ఏమంటే లిక్కర్ స్కాంతో సంబంధం వున్న మాగుంట శ్రీనివాసరెడ్డి టిడిపి ఎంపీగా ఎన్డీఎలోనే వున్నారు. ఢిల్లీలో మొదలైన ఈ స్కాంలోనే బిఆర్ఎస్ ఎంఎల్‌సి, కెసిఆర్ కుమార్తె కవితను అరెస్టు చేసి చాలా కాలం జైలులో నిర్బంధించారు. ఆరోపణలను విచారించ వలసిందే గానీ తమతో వుంటే ఒకలా లేకపోతే మరోలా ద్వంద్వ ప్రమాణాలు పాటించడం ఎలా చెల్లుతుంది? ఢిల్లీ బిజెపి నాయకులు ముఖ్యమంత్రి అతిషితో సహా అనేక మంది నాయకులపై చవకబారు వ్యాఖ్యలతో వివాదాలు రగిలించారు. బంగ్లా శరణార్థులు రోహింగ్యాల రాకను ప్రధాన సమస్యగా మతపరమైన అంశాలను ముందుకు తెచ్చారు. పోలింగ్‌కు రెండు రోజుల ముందు నుంచి ప్రచారం ఆపేయాలని నిబంధనలున్నా ప్రధాని మోడీ త్రివేణీ సంగమంలో మహాకుంభ స్నానం చేసి మతపరమైన సంకేతాలు పంపించారు. ప్రతిపక్షాల వాగ్దానాలను రేవడీ (తాయిలం)గా అపహాస్యం చేసే మోడీ స్వయంగా ఢిల్లీ వాసులకు ఆపద మొక్కుల్లాంటి వరాల వాన కురిపించారు. ఏకంగా మూడు ఎన్నికల ప్రణాళికలు ప్రకటిస్తూ కొత్త కొత్త వాగ్దానాలు గుప్పించారు. సరిగ్గా బడ్జెట్‌లో ఆదాయ పన్ను మినహాయింపు 12 లక్షలకు పెంచడం కూడా ఢిల్లీ ఎన్నికల కోణంలోనేనన్న అభిప్రాయం నెలకొన్నది. తాము వస్తే ఆప్ పథకాలను రద్దు చేస్తామన్నది ప్రచారం మాత్రమేనని అన్నీ యథాతథంగా కొనసాగిస్తామని ప్రచారం చేసింది. ఈ సామదానబేధ దండోపాయాలతో పాటు ప్రతిపక్షాల ఓట్ల చీలిక కూడా తోడై బిజెపి పెద్ద విజయమే సాధించగలిగింది. కేంద్రంలో తమ అధికారం సంపూర్ణంగా చలాయించడానికి ఢిల్లీ పగ్గాలు చేతిలో పట్టుకోవడం తప్పనిసరి అని బిజెపి భావన.

# ఓ అర్చకుడి కథ

## (చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకులు రంగరాజన్)



హైదరాబాదు శివార్లలోని చిలుకూరు బాలాజీ దేవాలయానికి. అక్కడ కూడా భక్తుల హడావిడి ఎక్కువే. కానీ హుండీ కనపడని ఆలయం అది. వీ.ఐ.పీ. బ్రేకులు, టిక్కెట్ల మీద ప్రత్యేక దర్శనాలు లేని దేవాలయం అది. పెద్దవాళ్లు, చిన్నవాళ్లు, ఉన్నవాళ్లు, లేనివాళ్లు అనే తేడా లేకుండా అందరూ వరుసగా వెళ్లి దైవదర్శనం చేసుకోవడానికి వీలైన గుడి అది. అందుకే నాకు ఆ గుడి అంటే మక్కువ ఎక్కువ. గర్భగుడిలో వున్న బాలాజీకి వీసా దేవుడు అనే పేరుంది. అక్కడికి పోయి పదకొండు ప్రదక్షిణలు తర్వాత దర్శనం చేసుకుని మనసులో కోరుకుంటే అమెరికన్ వీసా దొరుకుతుంది అనే నమ్మకం ఆ గుడి విషయంలో వుంది అని విన్నాను. కోరిక తీరిన వాళ్ళు మళ్ళీ ఆ గుడికి వెళ్లి నూట ఎనిమిది ప్రదక్షిణ లు చేసి మొక్కు తీర్చుకుంటారు అంటారు. సువిశాల ప్రాంగణంలో అనేక ఏళ్ళుగా నిద్రాణంగా ఉండిపోయిన ఆ దేవాలయానికి ఇంతగా ప్రాచుర్యం లభించడానికి కారణం సౌందర రాజన్ అనే పెద్దమనిషి. ఉన్నత చదువులు అభ్యసించారు. కామర్స్ లెక్చరర్ నుంచి ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ స్థాయికి ఎదిగారు. చిలుకూరు గుడికి అనువంశిక ధర్మకర్త. రిటైర్ అయిన తర్వాత అదే దేవాలయంలో ప్రధాన అర్చక వృత్తి స్వీకరించారు. దేవాలయాలు ప్రభుత్వ అధీనంలో ఉండరాదని దశాబ్దాలుగా సాగిస్తున్న ఉద్యమానికి ఆయన వన్ మ్యాన్ ఆర్మీ ఈ వ్యాసానికి స్ఫూర్తి. తండ్రిలాగే ఆయన కూడా విద్యాధికుడు. తండ్రీ కొడుకులు పెద్ద చదువులు చదివి ఈ వృత్తిని ఎంచుకోవడంలో ఏదైనా కారణం ఉందా? "మా ఇంట్లో ముగ్గురం అబ్బాయిలమే. నేను నడిమివాణ్ణి. నేను చదువుకున్నదంతా క్రైస్తవ మిషనరీ బడుల్లోనే. అక్కడి దేవుని ప్రార్థనా గీతాలు అలవోకగా పాడేవాణ్ణి. టీచర్లు నా చేత సంస్కృత శ్లోకాలు చెప్పించుకుని ఆనందించేవాళ్లు. నుదిటిమీద పెద్దగా నామాలు పెట్టుకునే బడికి వెళ్లేవాణ్ణి. క్రైస్తవ పాఠశాలలైనాసరే ఈ విషయంలో అక్కడెవరూ నన్ను ఆక్షేపించింది లేదు. ఆ పరమత సహనమే నా వ్యక్తిత్వాన్నితీర్చి దిద్దిందని చెప్పాలి. "ఇంజినీరింగ్ పూర్తయ్యాక చెన్నైలో ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం. అక్కడ పనిచేస్తున్నంతకాలం చిలుకూరు గుడికి దూరమవుతున్నాననే బాధ పీడిస్తూనే ఉండేది. ఆరేళ్లు గడిచాయి. ఇక ఉండబట్టలేక ఉద్యోగం మానేస్తానని చెప్పాను. దాంతో నాకోసం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా ప్రాంతీయ కార్యాలయం ఒకటి తెరిచారు. "దక్షిణాది మొత్తానికి నన్ను హెడ్‌గా నియమించారు. 1999 లోనే సంవత్సరానికి పది లక్షల రూపాయల జీతం! "అప్పుడు ఉమ్మడి రాష్ట్రం. 1987లో నాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హిందూ దేవాలయాల్లో వంశపారంపర్య అర్చకత్వాన్ని రద్దు చేసింది. "నాన్నగారు చట్టరీత్యా పోరాడి సుప్రీంకోర్టు నుంచి కొత్త మార్గదర్శకాలు తెప్పించుకోవడంతో పరిస్థితి కాస్త సద్దుమణిగింది. 1995 తర్వాత ఆలయానికి భక్తుల తాకిడి పెరగడంతో దేవాదాయశాఖ దీన్ని సొంతం చేసుకోవాలనుకుంది. "మా గుడిని యాదగిరిగుట్టకి అనుబంధ ఆలయంగా మార్చాలనుకుంది. అప్పుడు నాన్నగారు సుప్రీంకోర్టు మార్గదర్శకాలు చూపించి వాదించారు. అప్పుడు ఓ అధికారి ఇలా అన్నారు. 'సౌందర్‌రాజన్‌గారూ, మీ అబ్బాయిలు ముగ్గురూ ఇంజినీర్లు. వాళ్లు ఇక్కడికొచ్చి అర్చకత్వం ఎలాగూ చేయరు. ఇక దేనికండీ మీకీ వారసత్వపు హక్కుల గురించిన ఆరాటం!' అన్నారు. ఆ మాటలు నన్ను ఓ కొరడాలా తాకాయి. ఆ రోజే నిర్ణయించుకున్నా, నాన్న వారసత్వాన్ని నేనే ముందుకు తీసుకెళ్లాలని! "నాకప్పుడు 35 ఏళ్ల. మంచి జీతం, ఇంకా మంచి భవిష్యత్తు వున్న ఉద్యోగం. ప్రేమించి పెళ్ళాడిన భార్య. చీకూ చింతాలేని సంసారం. 'ఇంతమంచి ఉద్యోగం వదులుకుని అర్చకత్వం చేస్తారా!' అని నలుగురూ నవ్వారు. ఎవరేమన్నా, అర్చకుడిగా నా ఆహార్యం మార్చుకుని ఆలయంలోకి అడుగుపెట్టి హారతి పళ్లెం అందుకున్నాను. "రోజూ దేవుడికి సమర్పించిన నైవేద్యం మాత్రమే నా ఆహారం. ఆధునిక వస్త్ర ధారణ వదిలేసి అలా మారిపోయిన నన్ను చూసి మా ఆవిడ మొదట్లో వచ్చే కన్నీళ్లని దాచుకునేందుకు విఫలయత్నం చేసేది. "ఆదాయం లేకపోవడంతో అప్పటిదాకా ప్రైవేటు బడుల్లో చదువుతున్న పిల్లల్ని తెచ్చి కేంద్రీయ విద్యాలయంలో చేర్చాను. "అర్చకుడిగా మారిన తొలి రోజుల్లోనే నాన్న తో మాట్లాడి ఆలయంలో హుండీని తీసేయించాను. వీఐపీ దర్శనాలూ, టిక్కెట్టు దర్శనాలు లేకుండా ఆలయానికి వచ్చే భక్తులందరూ సమానమేనని ప్రకటించాను. ఇప్పటికీ అదే తు.చ.తప్పకుండా పాటిస్తున్నాం. "ఏ ఆదాయమూ లేదు కాబట్టి దేవాదాయ శాఖకి మా ఆలయం మీద ఆజమాయిషీ చలాయించే అవకాశం లేకుండా పోయింది. "1990కి ముందు మా ఆలయానికి వారం మొత్తం మీద వెయ్యిమంది వస్తే గొప్ప! ఇప్పుడు వారాంతాల్లో నలభై వేల మంది దాకా వస్తున్నారు. గుడికి వచ్చేవారికి సనాతనధర్మం గొప్పతనం గురించి చెబుతుంటాం. సనాతన ధర్మమంటే మూఢాచారాలు, స్త్రీలపట్ల వివక్ష, అంటరానితనాన్ని ప్రోత్సహించడం కానేకాదు. అవన్నీ నడమంత్రంగా వచ్చిన ఆచారాలు మాత్రమే. "వాటిని పట్టుకుని వేలాడితే హిందూ మతానికే ముప్పు తప్పదు. అసలైన హిందూ ధర్మం మన చుట్టూ ఉన్న ప్రతి జీవినీ ప్రేమించడమే. మన వేద వేదాంగాలసారం అదేనని నేను నమ్ముతా. "ఓ దళిత సంఘం నన్నో సమావేశానికి పిలిచి ప్రసంగించాలని చెప్పింది. దళితులని ఆలయ ప్రవేశం చేయించడం శ్రీవైష్ణవ సంప్రదాయంలో వేలాది సంవత్సరాలుగా ఉందంటూ 'మునివాహన సేవ' గురించి చెప్పాను. (శ్రీరంగం దేవాలయంలో ఓ దళితుడు స్వామి దర్శనం కోసం అల్లాడుతుంటాడు. కానీ అతడికి ప్రవేశం దొరకక పోగా ప్రధాన అర్చకుడు అతడిని గులక రాయితో కొడతాడు. గుడిలోకి వెళ్లి చూస్తే స్వామి విగ్రహం నుదుటి నుంచి రక్తం స్రవిస్తూ వుంటుంది. దానితో పూజారికి జ్ఞానోదయం అవుతుంది. ఆ దళితుడిని తన భుజాల మీదకు ఎత్తుకుని దేవాలయంలోకి తీసుకువెళ్లి స్వామి దర్శనం చేయించి ప్రాయశ్చిత్తం చేసుకుంటాడు. ఇలా భుజాలకు ఎత్తుకుని దళితుల చేత దేవాలయ ప్రవేశం చేయించడాన్ని మునివాహన సేవ అంటారు)

"అప్పుడో సభ్యుడు లేచి 'మీరయితే ఓ దళితుణ్ని అలా భుజాలపై మోసుకెళ్తారా!' అని సవాలు విసిరాడు. ఒక్క క్షణం కూడా ఆలోచించలేదు. చేసి తీరతాననే చెప్పాను. చెప్పినట్టే చేశాను. ఓరోజు 'బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే..' అని పాడుకుంటూ, మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఆదిత్య అనే ఒక హరిజన భక్తుణ్ణి గుడిలోకి మోసుకెళ్లాను. "ఈ విషయం మీడియాలో రావడంతో, బౌద్ధ గురువు దలైలామా ప్రశంసాపూర్వక లేఖ రాసారు. అభినందనలు అనంతంగా సాగాయి. ఇవన్నీ ఆ బాలాజీ దయ అని నేను నమ్ముతాను. "వీటన్నింటి వెనక నా భార్య సుధ ఇచ్చిన నైతిక మద్దతు అంతాఇంతా కాదు. లక్షల రూపాయల జీతం వదులుకుని, అర్చకత్వం స్వీకరించిన భర్త వెంట నడవాలంటే గొప్ప మానసిక బలం కావాలి. బాగా చదువుకుని పైకి వచ్చిన నా పిల్లల్లో ఒకరిని బాలాజీ సేవకే అప్పగించాలని నేను తీసుకున్న నిర్ణయానికి కూడా అంగీకారం తెలిపింది" ఇదీ ఒక అర్చకుని కథ. ఆచరించాల్సిన అంశాలతో కూడిన జీవనగాథ.



సేకరణ : ఆనంద అనుదీప్

## ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీల అమలుకై చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయండి:: ఐఎఫ్ టి యు




కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 11 ( తెలంగాణ పత్రిక)14 నెలల కిందట అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో హామీల అమలుకై భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ కొత్తగూడెంలో వివిధ డిపార్ట్మెంట్ల మీద ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి జె సీతారామయ్య, ప్రసంగించారు. కొత్తగూడెంలో రైటర్ బస్తి మరియు వివిధ ఏరియాలలో జరిగిన ప్రచారంలో వారు ప్రసంగిస్తూ 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బస్సు ఫ్రీ పథకం తప్పితే మిగతా ఏ ఒక్కటీ అమలు చేయలేదని కార్మికులకు ఇచ్చిన హామీలను నట్టేట ముంచిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై ఈనెల 20న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ప్రధానంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని సమాన పనికి సమాన వేతనం ఇస్తామని ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని స్థలాలు లేని వారికి ఇంటి స్థలం ఇస్తామని మీడియా తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇచ్చిన హామీని విస్మరించాయని వారు గుర్తు చేశారు ఈ సమస్యల పరిష్కారం కై ఈనెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్మికులంతా కదిలి రావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్, జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు ఏరియా నాయకులు కృష్ణ నరసింహ రామకృష్ణ ప్రభాకర్ కరుణా నాగలక్ష్మి సంధ్య రాధా పుష్ప రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత...ఇద్దరి రిమాండ్



సిరిసిల్ల,ఫిబ్రవరి11,(తెలంగాణ పత్రిక) నమ్మదగిన సమాచారం మేరకు ఈ రోజు మధ్యాహ్నం అందజా మధ్యాహ్నం 4 గంటల సమయం లో పోత్తూరు గ్రామం శివారులో గల బిక్క వాగు నుండి ఇల్లంతకుంట గ్రామం నకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను కందికట్కూరు లో పట్టుకొని స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకురావడం జరిగింది. పట్టుబడిన నిందితుని వివరాలు 1. రంగు రజినీకాంత్ , s/o సాయిలు , 36 years , గౌడ్ r/o కందికట్కూరు గ్రామం2. మామిండ్ల పర్శరాములు s/o పోచయ్య, 42 years, ముదిరాజ్, r/o కందికట్కూరు స్వాధీన పరుచుకున్న వాహనాల వివరాలు ఇసుకతో కూడిన ట్రాక్టర్ అక్రమంగా ఇసుకను తరలించిన ట్రాక్టర్ ను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకురావడం జరిగింది.అక్రమంగా తరలించిన వ్యక్తులను రిమాండ్ చెయ్యడం జరిగింది.

## ఆలేరు లో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నూతన కార్యాలయ నిర్మాణానికి సన్నాహాలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 11 ఆలేరు లో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయం నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నామని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ తెలిపారు.ఫిబ్రవరి 11నాడు ఆలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మూల మలుపు వద్ద సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయం నిర్మాణ స్థలంలో కార్యాలయాన్ని చూచించే బోర్డు ను,కార్యాలయం స్థలం మొత్తం సరేవండ్ లో కనీలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూసీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కి ఆలేరు రైల్వే గేట్ లో ప్రస్తుతం ఉన్న పార్టీ కార్యాలయం శిథిలావస్థకు చేరినందున ఆలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మూలమలుపు వద్ద పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయాన్ని నిర్మిస్తున్నామని, ఈ కార్యాలయ నిర్మాణానికి అన్ని వర్గాల ప్రజలు,వ్యాపారులు, శ్రేయోభిలాశులు అందరు అన్ని విధాల సహాయం అందించాలని జనార్ధన్ కోరారు.ప్రజా సమస్యల పరిష్కారం, ఉద్యమ అవసరాల కోసం పార్టీ కార్యాలయం అనేది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి పార్టీ కార్యాలయానికి రావడం,తమ సమస్యలను చెప్పుకోవడం,పార్టీ నాయకత్వం,కార్యకర్తలు ప్రజలను ప్రత్యక్షంగా కలిసి సమస్యలను తెలుసుకోవడం వాటి పరిష్కారం కోసం కృషి చేయడానికి, పోరాట పథం లో సాగిపోయేల ఈ కార్యాలయం వేదికగా ఉంటుందని జనార్ధన్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్ష పతి, సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య,జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కల్లేపు అడవయ్య, బేజాడి కుమార్,జిల్లా నాయకులు బర్మ బాబు,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పద్మ సుదర్శన్,గడ్డం నాగరాజు,టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి, పీ వై ఎల్ జిల్లా అధ్యక్షులు మారు జోడు సిద్దేశ్వర్ ,ప్రజా సంఘాల జిల్లా నాయకులు వగ్గు మల్లయ్య,మాలోత్ మోతీలాల్,ఇక్కిరి శ్రీనివాస్,మామిడాలబాల మల్లేష్,వంగాల నర్సింహారెడ్డి, చిర బోయిన కొమురయ్య, తలారి వెంకటేష్,బూష శ్రీశైలం,గోవింద్ పరమేశ్, కొమ్మిడి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పాండురంగ భజన మందిరం కు విచ్చేసిన( బిఎస్ ఏ) నేషనల్ కమిటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ.

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక)ఈరోజు శ్రీపాండురంగ భజన మందిరం నకు బహుజన సాహిత్య అకాడెమీ( బిఎస్ఏ) నేషనల్ కమిటీ ఆఫ్ ఇండియా యొక్క జాతీయ అధ్యక్షులు
నల్లా రాధాకృష్ణ మరియు వారి కుటుంబ సభ్యులు విచ్చేసి శ్రీ స్వామివార్లను దర్శించుకోవడం జరిగినది. ఆలయ ఈఓ శ్రీమతి కె.సులోచన, అర్చక - సిబ్బంది వారిని ఆహ్వానించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనం చేసి, సత్కరించడం జరిగినది.



# లండన్లో జరిగిన అంతర్జాతీయ క్యాన్సర్ సెమినార్లో నూటికి నూరు మంది సైంటిస్ట్ లు చెప్పిన నిజమిది

## ఇండియాలో చదువుకున్న వాళ్లు కూడా కాగితం కప్పులల్లో టీలు, కూల్ డ్రింక్‌లు తాగుతూ క్యాన్సర్‌ని కొనుక్కుంటున్నారు,



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక ప్రతినిధి )గవర్నమెంట్ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు అని బాధపడ్డారు. మీరు ఎప్పుడైనా కాగితం తయారు చేసే ఫ్యాక్టరీ కి వెళ్ళరా? ఒకసారి వెళ్లి చూడండి. జీవితంలో మీరు కాగితం కప్పులో టి తాగరు. కాగితం తయారు చేయడానికి మురికి కాలువలో ప్రవహించే నీళ్ళు వాడతారు.వాటర్ ట్యాంక్ నాచుతో కంపు వాసనతో ఉంటుంది. దాని నిండా పురుగులే. చనిపోయిన ఎలుకల ఎముకలు తేలుతాయి. రా మేటిరియల్ని కుల్లబెడతారు. కాళ్ళతో తొక్కి మెత్తగా చేస్తారు. దాదాపు 15 రకాల కెమికల్స్ వాడుతారు. అందులో ఆసిడ్ లాంటి విషపూరిత కెమికల్స్ ఎక్కువ.కాగితం కప్పు మెత్తబడుకుండా ప్లాస్టిక్ తో చేసిన ఫెవికాల్ లాంటి కెమికల్ గమ్ కూడా వాడతారు.ఆ కాగితంలో చేసిన కప్పులో వేడి వేడి టీ పోయగానే చాలా రకాల కెమికల్స్ బయటికి వచ్చి టీలో కలుస్తాయి. మీరు గమనించండి.

# కీచక టీచర్‌కి దేహశుద్ధి


## పెళ్లైంది ఇద్దరు పిల్లలు,వేరే మహిళతో అక్రమ సంబంధం

### సహనం కోల్పోయిన భార్య గ్రామస్థులతో కలిసి ఇరువురికి దేహశుద్ధి



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 11( తెలంగాణ పత్రిక ప్రతినిధి)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం పరిధిలోని చుంచుపల్లి తండాలో జరిగిన గాద,అజ్మీరా హరిదాసు మునియా తండాలో గల యస్.జీ.టీ గవర్నమెంట్ టిచర్,ఇతనికి పదహేను సంవత్సరాల క్రిందట విజయ పాల్వంచ మండల పరిధిలోని పండురంగాపురం గ్రామంలో నివసించే మహిళతో వివాహం జరిగింది,విరి వివాహ జీవితంలో వీరికి ఇద్దరు మగ పిల్లలు సంతానం,యాద విధిగా స్కూల్ టైం కి వెళ్లి స్కూల్ ఐపోగానే వచ్చే హరిదాసు నైట్స్ ఇంటికి రావడం మానేశాడు, అనుమానం వచ్చి భార్య విజయ నిలదీయగా చెప్పే సమాధానం కరెక్ట్ ఉండేది కాదు,భార్య ఒక సారి భర్తను అనుసరించి ఎక్కడికి వెళుతున్నాడు అని వెంబడించగా చుంచుపల్లి తండా లో వేరే వివాహేతర తో దొరికాడు ఇరువురిని నిలదియగా నిను ఈ మహిళను వివాహం చేసుకున్నాను,నితో,నీ పిల్లలతో నాకు ఏటువంటి సంబంధం లేదు నిను ఈ మహితో నే ఉంటాను అని భార్యను కొట్టి పంపించేసాడు,పాల్వంచ పోలీస్ స్టేషన్ లో విజయ పిర్యాదు చేయగా, యస్.ఐ వారిని పిలిపించి మాటలడగా నిను ఎప్పుడో ఈ వదిలేశాను, వేరే మహిళను పెళ్లి చేసుకున్న అని నా భార్య కి నాకు ఏటువంటి సంబంధం లేదు, చెప్పారు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు, అయిన కానీ ఈ కీచక టీచర్ బుద్ధి మారలేదు, ఇంటికి వచ్చి భార్య నీ పలు మార్లు విచక్షణ రహితంగా కొట్టే వాడు,భార్య తల్లితండ్రులు,బంధువులు ఎంత చెప్పినా పెడ చెవిన పెట్టి ఆ మహిళ దగ్గరికి వెళ్లె వాడు,భార్య విజయకు తన జీతం నుండి ఒక రూపాయి కూడా ఇచ్చే వాడు కాదు,ఇద్దరు పిల్లలు డిగ్రీ చదువుతున్నాను వారికి కాలేజీ ఫీజులు కట్టక,ఇంటిలో సరుకులు లేక విజయ ఎన్నో రోజులు పస్తులు పడుకునేది ఓపిక పట్టిన విజయ సహనం కోల్పోయింది,కడుపు మండింది బంధువులతో కలిసి వెళ్లి భర్తకి,మహిళకు దేహశుద్ధి చేసి పోలీస్ స్టేషన్ లో మళ్ళీ పిర్యాదు చేశారు ఏమి జరుగుతుంది విజయాకు న్యాయం జరుగుతుందా? లేదా ఎదురు చూడాలి.

# నేడు శ్రీ భీమేశ్వర స్వామి కళ్యాణం , బ్రహ్మోత్సవాలు...





జగిత్యాల ఫిబ్రవరి 11(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి)రాయికల్ పట్టణ కేంద్రంలో ప్రతి సంవత్సరం శ్రీ భీమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించే శ్రీ భీమన్న జాతర మహోత్సవం ఈ నెల12 నుండి 14 వరకుజరగనుంది. నేడు (బుధవారం) శ్రీ భీమేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం,13న (గురువారం)స్వామివారి దర్శనం,పటేల్స్ యూత్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం మహా అన్నప్రసాద వితరణ, భీమన్న యూత్ ఆధ్వర్యంలో సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు,14న (శుక్రవారం)స్వామి వారి రథోత్సవం(జాతర ప్రధాన ఘట్టం)నిర్వహించబ డునని, భక్తులందరు ఈ ఉత్సవానికి హాజరై, భీమన్న స్వామి ఆశీర్వాదాలను పొందాలని పూజారి దేవుని రాజం, భీమన్న యూత్ సభ్యుడు కునారపు భూమేష్ కోరారు.

## రేణుక ఎల్లమ్మ బోనాల పండుగకు

# హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్



నర్సంపేట ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక) నర్సంపేట మండలం ద్వారక పేట, సర్వాపురం గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ బోనాల పండుగ మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా రేణుక ఎల్లమ్మ ఆలయంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై గౌడ సంఘం కమిటీ పెద్దలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.మొదట ద్వారక పేట, సర్వాపురం గ్రామాల్లోని గౌడ కులస్తులు, బంధువులతో కలిసి పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో సర్వాపురం లోని రేణుక ఎల్లమ్మ ఆలయానికి తరలి రావడం జరిగింది. అనంతరం బోనాలను గౌడ కులస్తుల ఆరాధ్య దేవత ఐన రేణుక ఎల్లమ్మకు ఆపదల నుంచి కాపాడమని, ఒడి బియ్యం, వస్త్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మోకుదెబ్బ రమేష్ గౌడ్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు గౌడ కులస్తులకు ఉండాలన్నారు.వృత్తి నిర్వహించుకునే క్రమంలో గీత కార్మికులకు ప్రమాదాలు జరుగకుండా రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు లతో పాటు కాపాడాలని కోరుకున్నట్లు రమేష్ గౌడ్ తెలిపారు. అలాగే నర్సంపేట ఆబకారి శాఖ సీఐ ఆర్. నరేష్ రెడ్డి రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మోకుదెబ్బ వరంగల్ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం వీరన్న గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, దుగ్గొండి మండల అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్, మల్లంపల్లి గౌడ సంఘం అధ్యక్షులు గుండెబోయిన రమేష్ గౌడ్,సర్వాపురం, ద్వారకపేట గౌడ సంఘం కమిటీ సభ్యులు కందుకూరి వెంకటేశ్వర్లు గౌడ్, బూర్గు సాయి గౌడ్, బూర్గు చరణ్ గౌడ్, సట్ల సురేష్ గౌడ్, కందుకూరి అశోక్ గౌడ్, బూర్గు కట్టన్న గౌడ్, గోపగాని రాజు గౌడ్, మండ రవి గౌడ్, మేరుగు రమేష్ గౌడ్, బూర్గు సాంబయ్య గౌడ్, కందుకూరి ఎల్లా గౌడ్, మేరుగు కుమారస్వామి గౌడ్, బూర్గు సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా తరలిస్తున్న ద్విచక్ర వాహనాల పట్టివేత



నర్సంపేట ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక) నాటు సారా నిర్మూలనకై నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో విస్తృత స్థాయిలో వాహనాల తనిఖీలను నిర్వహించగా నర్సంపేట మండలం భానోజీపేట గ్రామ శివారులలో ఒక వ్యక్తి అక్రమంగా నాటసార తరలించగా అధికారులు పట్టుకొని ద్విచక్ర వాహనాన్ని ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని సీతారాం తండా కు చెందిన వంకుడోతు రవి అనే వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా నెక్కొండ మండలం, పెద్ద కోర్పోల్ గ్రామ శివారు లో వాహన తనిఖీ నిర్వహించగా మర్లబాట తండాకు చెందిన బానోతు హనుమ, జర్పుల చందు లాల్ అనే వ్యక్తులు ద్విచక్ర వాహనంపై నాటు సారా తరలిస్తూ అధికారులకు పట్టుపడగా వారిపై కేసు నమోదు చేసి ద్విచక్ర వాహనాన్ని సెల్ ఫోన్ 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

## ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు

# రేవంత్ రెడ్డిని నిలదీస్తూనే ఉంటాం

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు.




కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 11 ప్రతినిధి( తెలంగాణ పత్రిక) సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు చేయాలని లిచర్ల బస్టాండ్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ర్యాలీ ధర్నాలినిర్వహించడం జరిగింది,ఈ ధర్నా ను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు పాల్గొని మాట్లాడుతూ,ఏమాయే రేవంత్ రెడ్డి ఎటుపాయే నీ ఆరు గ్యారంటీలు ప్రజలను మోసపూచ్చడంలో కెసిఆర్ ను తలదన్నావు. ఇందిరమ్మ ఇండ్లు ఎటుపాయే, రేషన్ కార్డులు ఏడబాయే, పోడు భూముల పట్టాలు ఊసే లేదు, ఆదివాసీలపై నువ్వు చూపించే ప్రేమ ఇదేనా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా పాతర పెట్టావు. కార్పొరేట్ పెట్టుబడిదారులకు గొడుగు పట్టావు .సామాన్య ప్రజల నడుము విరిచావు అధికారంలోకి వచ్చే ముందు రైతన్నలపై ప్రేమ వలస పోశావు ఇప్పుడు రైతు భరోసా ఏది రైతు భరోసాని ఉక్కు పాత్ర వేశావు ఇదేనా నీ అతి తెలివితేటలు ప్రజలను మోసపుచ్చుదాం అనుకుంటే ఉద్యమాలతో బుద్ధి చెబుతాం వెర్రి బాగుల ఆలోచనలు మానేయండి ప్రజా అభివృద్ధి గురించి ఆలోచించండని ఆయన అన్నారు. చర్ల మండలంలో రహదారుల రోడ్ల సమస్య ఇందిరమ్మ ఇండ్ల సమస్య విద్యా,వైద్యం సమస్యలను పరిష్కరించే వైపు అధికార యంత్రాంగాన్ని కదిలించండి.రేవంత్ రెడ్డి ప్రజల అభివృద్ధి కోసం నిధులు కేటాయించండని ఫిబ్రవరి 20వ తారీఖున 6 గ్యారంటీ అమలుకై చర్ల మండల ప్రజలు కదిలి రావాలని మధు పిలుపునిచ్చారు. వృద్ధులు,వితంతువులు,వికలాంగుల పెన్షన్లకు 4 వేల రూపాయలు తూతూ మంత్రంగా చేస్తే మాత్రం ఊరుకునే ప్రసక్తే లేదని రైతన్నలు పండించిన మిర్చి పంటకు ఎకరానికి గిట్టుబాటు ధర 25 వేల రూపాయలు ప్రభుత్వం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మహిళలకు 500 గ్యాస్ పథకం అమలు చేయాలని ఆరోగ్యశ్రీ ఇవ్వాలని ఆదివాసుల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని,ఆదివాసీల రెండో పంటైన తునికాకు 50ఆకుల కట్టకు ఆరు రూపాయల రేటు పెంచాలని,లేనియెడల రైతన్నల ముళ్ళు కర్ర తిరగబడుతుందని చంద్ర కోలలు మరలబడతాయని రైతన్నల తరపున కారెడ్లు రంకె లేస్తాయని ఇప్పటికైనా రైతన్నల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తరపున డిమాండ్ చేస్తా ఉన్నాం.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్,పి ఓ డబ్ల్యు మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఇరుప సమ్మక్క,డివిజన్ కమిటీ సభ్యురాలు సూర్యకాంతం అరుణోదయ జిల్లా నాయకులు కొండలరావు పిడిఎస్యు మండల నాయకుడు ఇరుప రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకుక్యాష్ లెస్ ట్రీట్మెంట్

### - 24 గంటల్లో రూ.1.5 లక్షల తక్షణ సాయం అందజేత- హిట్ అండ్ రన్లో మృతిచెందిన వ్యక్తి ఫ్యామిలీకి రూ.2 లక్షలు-కొత్త పథకాన్ని ప్రకటించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక)న్యూఢిల్లీ: రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకునేం దుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. 'క్యాష్ లెస్ ట్రీట్మెంట్ టు రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్' పేరిట కొత్త స్కీమ్ ను ప్రకటించింది. ఈ పథకం ప్రకారం... ప్రమాదం జరిగిన 24గంటల్లో బాధితుడికి 7 రోజుల చికిత్స ఖర్చు లేదా గరిష్ఠంగా రూ. 1.5 లక్షలు వెంటనే అందజేస్తారు. అయితే, ప్రమాదానికి సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందజేసిన తర్వాతే ట్రీట్మెంట్ అమౌంట్ ఇవ్వనున్నారు. అలాగే.. హిట్ అండ్ రన్లో లో మరణించిన వ్యక్తి కుటుంబానికి రూ.2 లక్షలు అందజేయనున్నారు. మంగళవారం పలురా ష్ట్రాల రవాణాశాఖ మంత్రులతో కేంద్ర రోడ్డురవాణా. రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ సమావేశ మయ్యారు. అనంతరం ఆయన ఢిల్లీలోని భారత్ మండపంలో మీడియాతో మాట్లాడుతూ.. 'రోడ్డు భద్రతకే మా మొదటి ప్రాధాన్యం. 2024లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 1.8 లక్షల మంది చనిపోయారు. అందులో 30 వేలమంది హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్లే మృతిచెందారు. మరో బాధాకరమైన విషయం ఏమిటంటే.. మృతుల్లో 66% మంది 18 నుంచి 34 ఏండ్ల మధ్య వయస్సు గలవారే. ఇక స్కూళ్లు, కాలేజీల్లో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు సరిగ్గా ఏర్పాటు చేయకపోవడం వల్ల జరిగిన ప్రమాదాల్లో 10 వేలమంది పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తులు వెహికల్ నడపడం వల్ల జరిగిన ప్రమాదాల్లో దాదాపు 3 వేల మంది మరణించారు' అని నితిన్ గడ్కరీ వివరించారు. రోడ్డు ప్రమాద బాధితులను దృష్టిలో ఉంచుకుని 'క్యాష్ లెస్ ట్రీట్మెంట్ టు రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్' స్కీమ్ తెచ్చామని నితిన్ గడ్కరీ తెలిపారు. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టుగా పలు రాష్ట్రాల్లో అమలు చేసి సక్సెస్ అయ్యామని..

ఇక దేశవ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. దేశంలో 22 లక్షల మంది డ్రైవర్ల కొరత ఉందని వెల్లడిం చిన ఆయన.. కొరతను తీర్చేందుకు కోసం కొత్త విధానా న్ని రెడీ చేస్తున్నామని చెప్పారు. మన దేశం నాలుగు నెలల క్రితమే ఆటోమొబైల్ రంగంలో జపాను వెనుకకు నెట్టి మూడవస్థానానికి చేరిందని తెలిపారు. స్క్రాపింగ్ కారణంగా ఆటోమొబైల్ రంగం బాగా అభివృద్ధి చెందుతున్నదని గడ్కరీ పేర్కొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ పాశికంటి మల్లేశం దంపతులను సత్కరించిన పద్మశాలి సంఘం నేతలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ ఫిబ్రవరి 11 ( తెలంగాణ పత్రిక )తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం – గ్రేటర్ హైద్రాబాద్ కన్వీనర్ గా నియమితులైన సి. ఎస్. బ్రదర్స్ అధినేత పాశికంటి మల్లేశం దంపతులను మంగళవారం శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం చిలుకానగర్, ఉప్పల్ రామంతపూర్‌నాచారం సంఘ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు దేవసాని బాలచందర్ మాట్లాడుతూ మన సంఘ ఐక్యత కోసం గ్రేటర్ హైద్రాబాద్ పరిధిలో ఉన్న పద్మశాలి కుల సంఘాలను సమన్వ యం చేసుకుంటూ, కార్యక్రమాలను రూపొందించుకొని తరచుగా కలుసుకుంటూ ఉండాలని, ఏ చిన్న కార్యక్రమమైన సమూహంతో వెళ్లి మన ఐక్యతను, శక్తిని చాటాలని ఉప్పల్ ప్రాంతానికి కన్వీనర్ పదవి ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులైన వల్లకాటి రాజ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.సన్మాన గ్రహీత పాశికంటి మల్లేశం మాట్లాడుతూ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ నా శక్తి మేరకు సంఘ శ్రేయస్సు కోసం పాటుపడతానని కుల బాంధవులకు మనసా వాచా కర్మన త్రికరణశుద్ధిగా నా వంతుసేవ చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ పద్మశాలి సంఘం సలహాదారులు నాగుల సురేష్, బోడ విద్యాసాగర్ , పద్మశాలి సంక్షేమ సంఘం చిలుకానగర్ సంఘ అధ్యక్షుడు సకినాల ప్రసాద్ , ప్రధాన కార్యదర్శి బెజగం శ్రీనివాస్ , కోశాధికారి పెండెం నాగార్జున , గౌరవ సలహాదారులు గూడ శ్రీశైలం , సుల్తాన్ జగన్నాధం , దుర్గా ప్రసాద్ , పుట్ట బత్తిని నర్సింగ్ రావు ,సకినాల చందు , పాము రాజేష్ కుమార్, రామంతపూర్ పెద్దలు నారాయణదాస, నాచారం సంఘ పెద్దలు సదానంద్ , శేఖర్, బాలరాజు , అఖిల్ , హేమెన్దర్ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై ఘనంగా సన్మానించారు.

## మృతుల కుటుంబాలకు

# ప్రగాఢ సంతాపం: బండారి లక్ష్మారెడ్డి

### మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ తో ఫోన్ లో మాట్లాడిన ఎమ్మెల్యే మృతదేహాలను మధ్యప్రదేశ్ నుండి త్వరగా తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని కోరారు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ ఫిబ్రవరి 11 ( తెలంగాణ పత్రిక ):మహా కుం భమేళా నుంచి తిరిగొస్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం నాచారంకి చెందిన ఏడుగురు మృతి చెందడం పట్ల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఎన్ హెచ్ 30పై మధ్యప్రదేశ్లోని జబల్‌పూర్ జిల్లా సిహెూరా వద్ద వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును లారీ ఢీకొట్టిన ఘటనలోఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరికొందరికి గాయాలైనట్లు తెలుస్తోంది అని ఆయన అన్నారు.వీరి మృతి పట్ల తీవ్రదిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పోస్టుమార్టం త్వరగా పూర్తి చేయాలని కోరారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు.ఎప్పటికప్పుడు సమాచారం అందజేయాలని స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ని కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం



మఠంపల్లి, ఫిబ్రవరి 11,(తెలంగాణ పత్రిక )రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజుర్ నగర్ నియోజకవర్గంలో అత్యధిక స్థానాలు గెలుచుకొని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి కానుక గా ఇస్తామని సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రామచంద్రపురం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాలోతు భీముడు నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో హుజుర్ నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచిన అభివృద్ధి ప్రధాత రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి కి తమ విజయాన్ని కానుక ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలులోకి తెచ్చి వాటిని అమలు పరుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు.

## నున్న నరసింహారావు ప్రథమ వర్ధంతి సందర్భంగా మన ఆశ్రమం లో అన్నదానం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 11): రిటైర్డ్ ఎమ్మార్వో నున్నా నరసింహారావు ప్రథమ వర్ధంతి సందర్భంగా మన ఆశ్రమంలో అన్నదానం చేయడం జరిగింది. ఒకరోజు మొత్తం ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం సాయంత్రం అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నున్నా నరేందర్ కుమార్, నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరాటే వేణు చింతమల్ల గురుమూర్తి మరికొందరు పాల్గొనడం జరిగింది.

## చర్లపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయం 12 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు





వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 11 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం చెర్లపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం హనుమాన్ దేవాలయం 12వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో స్వామివారికి విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. మంగళవారం గ్రామంలోని నల్ల పోచమ్మ తల్లికి బోనాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించామని గ్రామస్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డి నరసింహారెడ్డి పెంటా రెడ్డి మరియు మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఎల్లమ్మ దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

తొగుట, ఫిబ్రవరి11(తెలంగాణ పత్రిక):తోగుట మండలం పెద్ద మాసన్ పల్లి ఎల్లమ్మ దయతో ప్రజలందరూ సుబిక్షంగా ఉండాలని మంగళవారం ఎల్లమ్మ దేవాలయంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పెద్దమాసన్ పల్లి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ ఎల్లమ్మ దయతో సుభిక్షంగా ఉండాలన్నారు. అనంతరం ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు బెజ్జనమైన ప్రవీణ్ జ్యోతి ల కుమార్తె(ఆధ్య )పుట్టు వెంట్రుకల కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో తొగుట మాజీ ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊళ్లేంగాల సాయి ముదిరాజ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగాల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బెజ్జనమైన అనిల్, రాములు, ప్రశాంత్, అంజి, శ్రీను, సాజిద్, కొత్తపల్లి రాజు, భాను, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులకు న్యాయం చేస్తాం. అవినీతిపరుల ఆట కట్టిస్తాం

### మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ పత్రిక 11 ఫిబ్రవరి మహబూబ్నగర్ పట్టణంలోని 523 సర్వే నంబర్లో ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాల పట్టా సర్టిఫికెట్లను ప్రభుత్వానికి స్వాధీనపరిచి డబల్ బెడ్ రూమ్ లు పొందుటకు అర్హులుగా నిర్ధారించబడిన వారిని తక్షణం డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని మహబూబ్నగర్ ఎమ్మెల్యే శ్రీ ఎన్నం శ్రీనివాసరెడ్డికి టి ఎఫ్ టి యు మరియు పాలమూరు అధ్యయన వేదిక నాయకులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ ఎన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మహబూబ్నగర్ నియోజకవర్గంలో డబల్ బెడ్ రూమ్లో కేటాయింపుల్లో అవినీతి జరిగినట్టు తమ దృష్టిలో ఉందని వారందరిపై చట్టరీత్యా చర్యలు త్వరలో తీసుకుంటామని హామీ ఇచ్చారు. 523 సర్వేనెంబర్ లో పట్టా సర్టిఫికెట్లు ప్రభుత్వానికి స్వాధీన పరిచిన అర్హులందరికీ డబల్ బెడ్ రూములు ఇస్తామని ఆయన హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టి ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్, పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం రాఘవాచారి టీ ఎఫ్ టీ యూ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పి విజయకుమార్, స్కూల్ స్వీపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి గట్టన్న తదితరులు మాట్లాడుతూ



మహబూబ్నగర్ వ్యవస్థాపక కాలం నుండి మూలవాసులుగా ఉన్న పాత పాలమూరు, వీరన్నపేట్, బండ్ల గిరి, తిరుమల్ దేవి గుట్ట ఫైర్ స్టేషన్ తదితర ప్రాంతాల్లో నివాసం ఉన్నవారికి తీరని అన్యాయం జరిగిందని తెలిపారు. డబల్ బెడ్ రూంల కేటాయింపుల్లో కూడా మహబూబ్నగర్ మూలవాసులకు అన్యాయం జరిగిందని వారు తెలిపారు. అవినీతి అక్రమాలకు పాల్పడ్డ మాజీ మంత్రి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. మాజీ మంత్రికి సహకరించిన రెవెన్యూ ఉద్యోగులందరికీ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల డిమాండ్ ను తమ ప్రభుత్వం పరిశీలించి సంబంధిత అధికారులపై రాజకీయ నాయకులపై చట్టరీత్యాచర్యలు తీసుకుంటామని స్థానిక ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న మద్యం దుకాణాల పై ఫిర్యాదు.

### - పిడిఎస్ యు, పివైఎల్ సంఘాలు.



సిద్దిపేట, ఫిబ్రవరి11(తెలంగాణ పత్రిక):సిద్దిపేట పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న మద్యం దుకాణాలపై మంగళ వారం ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్), ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యూ) ఆధ్వర్యంలో ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పీవైఎల్, పీ.డీ.ఎస్.యూ సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అనిల్, గణేష్ మాట్లాడుతూ సిద్దిపేట పరిధిలో పొన్నాల దాబాల వద్ద టోల్ గేట్ హొటల్ పక్కన రాజీవ్ రహదారికి ఆనుకొనే మద్యం దుకాణం నిర్వహిస్తున్నారని తెలిపారు. దీనివల్ల ఇక్కడ జరిగిన ఎన్నో ప్రమాదాలలో ఎంతోమంది గాయాలపాలయ్యారని అన్నారు. అదే విధంగా సిద్దిపేట ప్రభుత్వ బాలుర పాఠశాల,కళాశాల ఎదుట ఇంకో మద్యం దుకాణం నిర్వహిస్తున్నారని గతంలో దీని పైన ఫిర్యాదు చేసిన లాభం లేదన్నారు. నిబంధనల ప్రకారం విద్యాసంస్థలు, ప్రార్థన మందిరాలు,ప్రభుత్వ కార్యాలయాల పరిసర ప్రాంతాలలో మద్యం దుకాణాలు నిర్వహించకూ డదని గుర్తు చేశారు. ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా ఇలాంటి ప్రాంతాలలో మద్యం దుకాణాలకు ఏ విధంగా అనుమతులు ఇస్తారో సమాధానం చెప్పాలన్నారు. తక్షణమే ఈ రెండు ప్రాంతాల్లో ఉన్న మద్యం దుకాణాల అనుమతులను రద్దు చేయాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

# అక్రమ ఇసుక నిల్వలపై కొరడా ఝులిపించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

### జిల్లాలో ఎక్కడైనా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలుంటాయి



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 11:- మంగళవారం మధ్యాహ్నం నిర్మల్ పట్టణంలో జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల ఐపిఎస్ స్వయంగా అక్రమంగా ఉంచిన ఇసుక నిల్వలపై ఆకస్మికంగా గాజుల్ పెట్, రాంనగర్, మంజులపూర్ ప్రాంతాల్లో తనిఖీలు చేసి సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో ఎస్పి తో పాటు నిర్మల్ ఏఎస్పి రాజేష్ మీనా ఐపిఎస్, పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్, అర్బన్ తహసిల్దార్ రాజు, పోలీస్ మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలించినా, నిల్వ ఉంచినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ జానకి షర్మిల హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రత్యేక పోలీస్ టీం, స్పెషల్ టాస్క్ ఫోర్సెస్ లను ఏర్పాటు చేశామని, అనుమతులు లేకుండా జిల్లాలో వేర్వేరు ప్రాంతాలనుండి ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో విశ్వసనీయమైన సమాచారంతో 17 ఇసుక రీచ్ లు మరియు 35 ఇసుక నిల్వలు ఉన్నాయని సమాచారం ఉందని తెలియజేసి వాటిని సీజ్ చేసామన్నారు. అనంతరం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో, బ్లూ కోల్ట్, పెట్రోల్ కార్ సిబ్బందితో ఆన్లైన్ మీటింగ్ ఏర్పాటు చేసి అందరికీ ఈ అక్రమ నిల్వలపై సూచనలు ఇవ్వటం జరిగింది. జిల్లాలోని గోదావరి, స్వర్ణ వాగు, సుద్ధ వాగు, పరిసర ప్రాంతాల్లో నుండి ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని తెలిసిందన్నారు. కాబట్టి ఆ ప్రాంతాల్లో బాధ్యతలు నిర్వహించే పోలీస్ సిబ్బంది కి తగిన సూచనలు చేశారు. అన్ని ప్రాంతాల్లో తిరిగి ఇసుక అక్రమ నిల్వలను సీజ్ చేసేలా రెవెన్యూ అధికారుల సహకారం తీసుకోవాలని తెలియజేసారు. రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండా ఇసుకరీచ్ ల నుండి ఎవరు ఇసుక తరలించకుండ చూడాలన్నారు. ఈ ఆన్లైన్ మీటింగ్ లో భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐ.పి.ఎస్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా ఐ.పి.ఎస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, అన్ని పోలీస్ స్టేషన్ ఎస్ఐ లు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బంజారా సేవా సమితి ఆధ్వర్యంలో సేవాలాల్ ఉత్సవాలు



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 11 దండేపల్లి దండేపల్లి మండలంలోని మామిడిపల్లిలో గ్రామంలో మంగళవారం సేవాలాల్ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా అవిష్కరణ, హెూమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం త్రిమూర్తి, నూర తిరుపతి, గడ్డం రాంచందర్, ముంజంపెల్లి సత్తయ్య, భూక్యా రాములు, అజ్మీర రవి, భూక్యా మల్లేష్, ఇస్లావత్ శంకర్, రవి, కృపాకర్, పరశురామ్, బంజారా కులస్తులు పాల్గొన్నారు,,

# దేవాలయాలను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

### -కోనాయిపల్లి వెంకటేశ్వర ఆలయ వార్షికోత్సవాల్లో పాల్గొన్న హరీశ్ రావు

### -తెలంగాణ రాష్ట్రానికి పూర్వవైభవం రావాలని ప్రత్యేక పూజలు





నంగునూరు, ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక):రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాలను నిర్లక్ష్యం చేస్తోందని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట జిలా నంగునూరు మండలం కోనాయిపల్లిలోని ప్రఖ్యాత సెంటిమెంట్ వెంకటేశ్వర ఆలయ వార్షికోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత దేవాలయాలకు నిధులు విడుదల చేయడం లేదని ఆరోపించారు. కొత్తగా ఒక్క దేవాలయాన్ని కూడా అభివృద్ధి చేయలేదు అని అన్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను కూడా నిలిపివేశారని తెలిపారు. కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఆలయం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కి ఇష్టమైన ఆలయమని గుర్తు చేశారు. ఈ గుడిలో ప్రత్యేక పూజలు చేసి తెలంగాణ ఉద్యమాన్ని కెసిఆర్ ఇక్కడి నుంచే ప్రారంభించి రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. ఏ ముఖ్య కార్యక్రమాన్ని అయినా కెసిఆర్ ఈ దేవాలయం నుండే ప్రారంభిస్తారని తెలిపారు. ఈ దేవాలయాన్ని రూ.3.6 కోట్లతో దేవాలయాన్ని అభివృద్ధి చేశామని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు ఈ ఆలయానికి వచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రానికి పూర్వ వైభవం వచ్చే విధంగా చూడాలని వెంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాలను కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు అభివృద్ధి చేశారని, సిద్దిపేట జిల్లాలో రూ.75 కోట్లతో అనేక దేవాలయాల అభివృద్ధి జరిగిందని వివరించారు.

## నాగపెల్లి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో నూతన సి.సి రోడ్డు ప్రారంభోత్సవం



వెల్గటూర్ ఫిబ్రవరి 11(తెలంగాణ పత్రిక )వెల్గటూర్ మండలం కిషనరావు పేట గ్రామ శివారులో ఉన్నటువంటి శ్రీ నాగపెల్లి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం కి వెళ్ళే మార్గంలో రాష్ట్ర రహదారి నుండి దేవస్థానం వరకు సి. సి రోడ్డు ని ప్రారంభించడం జరిగింది. వచ్చే మార్చి నెలలో లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం, బ్రహ్మోత్సవాలు ఉండడం వలన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు,ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులను ముందస్తుగా ఏర్పాటు చేస్తున్నామని ఆలయ కమిటీ అధ్యక్షులు నైనాలా అజయ్, మాజీ అధ్యక్షులు పుదారి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమం లో గజేందర్ రావు, శివ, తిరుపతి, కొమురయ్య, మల్లయ్య, ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పడం తప్ప నిలబెట్టుకోవడం ముఖ్యమంత్రికి చేతకాదు

### మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

నంగునూరు, ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక):మాట తప్పడమే తప్ప మాట నిలబెట్టు కోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేత కాదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఎద్దేవా చేశారు. మంగళవారం నంగునూరు మండలం కోనాయిపల్లి వెంకటేశ్వర ఆలయం లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి హెూదాలో దేవుళ్ళ మీద ఒట్టు వేసి పంద్రాగస్టు కల్లా రైతు రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి మోసం చేశారని తెలిపారు. పంద్రాగస్టు దాటింది, చబ్బీస్ జనవరి దాటింది అయినా పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని తెలిపారు. చబ్బీస్ జనవరికి రైతు భరోసా అందరు రైతులకు ఇస్తామన్నారు ఇప్పటివరకు పూర్తి చేయలేదన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామన్నా...ఇప్పటివరకు 10 శాతం మందికి కూడా అందలేదని చెప్పారు. ఈ రోజు (ఫిబ్రవరి 11 వ తేదీ)ప్రామిస్ డే(హామీల రోజు) సందర్భంగా అయినా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు కోతలు పెట్టారని విమర్శించారు. వానకాలం రైతు బంధు ఎగబెట్టి ఎనిమిది వేల కోట్ల రూపాయలు రైతుల కందకుండా చేశారని పేర్కొన్నారు. కెసిఆర్




కిట్టు మహిళలకు అందించకుండా వేల కోట్లు ఎగబెట్టారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా మోసం చేస్తున్నదని తెలిపారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ఇతర రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించారని అని అన్నారు. మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలతో పాటు, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఒడగొట్టారని, హామీలను నిలబెట్టుకోకపోతే వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి భంగపాటు తప్పదన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాల కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. హామీని తుంగలో తొక్కి రిజర్వేషన్లు అమలు చేయకుండా కేవలం పార్టీ పరంగా 42శాతం టికెట్ ఇస్తామని చెప్పడం ఆయా వర్గాలను మోసగించడమే నన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని స్థానిక ఎన్నికలకు వెళ్లాలని అన్నారు.

# మీడియాను వాడుకొని టిఆర్ఎస్ పార్టీ వాళ్లు ఇష్టానుసారంగా మాట్లాడడం సబబు కాదు.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 11.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని. స్థానిక ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి నివాసములో. మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో ప్రత్యక్ష పార్టీలు సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచ్చారం చేస్తున్నాయని, రాష్ట్రం ప్రభుత్వముపై అబద్ధాల ప్రచారం నిర్వహిస్తుందని, గత ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాలన చేసి లక్షల అప్పులు చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది లో బిజెపి పార్టీ టిఆర్ఎస్ పార్టీ వాళ్లు తప్పుడు ప్రచారం సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, పది సంవత్సరాలు పరిపాల చేసిన వారు ఏం చేయలేని టిఆర్ఎస్ పార్టీ వాళ్లు ఒక సంవత్సరంలోనే అన్ని పనులు చేయాలని మా వెంట పడడం సమంజసం కాదుఅని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజల వద్దకు వెళ్లి మనం చేసే సంక్షేమ పనులను ప్రతి కుటుంబంలోని ఓటర్లకు వివరించాలని కోరినారు, ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనించాలని వచ్చే స్థానిక ఎలక్షన్లలో, టిఆర్ఎస్ పార్టీని,బిజెపి పార్టీని, చిత్తుగా ఓడించి సరైన బుద్ధి చెప్పాలని, రాష్ట్రంలో అన్ని కులాలు అభివృద్ధి లక్ష్యంతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, మాట్లాడినారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,పట్టణ అధ్యక్షులు కనుకల కిష్టయ్య, మార్కెట్ చైర్మన్, మాజీ ఎంపీపీ, మండల నాయకులు తుమ్మల శ్రీనివాస బద్దం సంజీవరెడ్డి రేసు బుచ్చిరెడ్డి జక్క జంగారెడ్డి గరిస రవి కాసుల వెంకన్న ఐటి పాముల రవీందర్ చెరుకు శివయ్య గౌడ్ సహా దేవు కొండూరు భాస్కర్ పాలకూర్ల వెంకన్న రామిరెడ్డి పులి పలుపుల రాములు గౌడ్ పహిల్వాన్పురం మాజీ ఎంపీటీసీ రమేష్ పాశం స్వామి చిట్టేడి జనార్దన్ రెడ్డి వరుణ్ ప్రవీణ్ పలుసం సతీష్ గౌడ్ గంగాపురం సతీష్ గౌడ్ మంగళ తిరుపతియ్య మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

## రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతుల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి11 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాఫర్: ఎంపిటిసి, జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 87- ఎంపిటిసి, 10- జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే ఎంపిటిసి, జెడ్పీటీసీ స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసుకుని, నోటిఫికేషన్ లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరఫున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఎం పి డి ఓ లు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు పాల్గొన్నారు.

# శేరిపల్లి లో ఆర్ వి ఎం ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం



నార్సింగి ఫిబ్రవరి 11 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ ఆధ్వర్యంలో ఆర్ వి ఎం ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరంన్ని ఏర్పాటు చేశారు.కాళ్ల నొప్పులు, బ్లడ్ ప్రెషర్ లాంటి వివిధ రకాల టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపించేశారు.ఈ సందర్భంగా వైద్యురాలు అపూర్వ మాట్లాడుతూ లక్ష్మక్కపల్లి ఆర్వీఎం హాస్పిటల్ వారి సౌజన్యంతో పేదలకు వైద్యం అందాలనే ఉద్దేశంతో ఉచితంగా అల్ట్రాసౌండ్, స్కానింగ్, ఎక్రేలు, కంటి లాంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు కూడా చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జంగార్ల గోవర్ధన్ మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఆర్వీఎం హాస్పిటల్ వారి సాకారంతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు శేరిపల్లి లో ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అందరికీ ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు చెప్యాల మల్లేశం,తాళ్ల కృష్ణ గౌడ్,మాజీ వార్డు సభ్యులు నర్సింలు గౌడ్, మ్యాకల శ్రీనివాస్, గ్రామస్తులు మల్లేశం,భరత్,బాలకృష్ణ గౌడ్, సకాలి శ్రీనివాస్, గజవెల్లి కుమార స్వామి, వైద్యులు అపూర్వ, పవన్, ప్రత్యుష, మార్కెటింగ్ మేనేజర్ లక్ష్మణ్,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గణేష్ రెడ్డి,పవన్,నర్సులు రేఖ, అఖిల,కావ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని నిలబెట్టకుండా లోపాయికారీ ఒప్పందంతో బీజేపీ గెలుపుకు కాంగ్రెస్ ఓటమికి సహకరిస్తుంది

## - కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు అంచనురి రాజేష్



నార్సింగి ఫిబ్రవరి 11 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం అంచనురి రాజేష్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కై బీఆర్ఎస్ పార్టీ నుంచి అభ్యర్థిని నిలపెట్టకుండా ఆ పార్టీలు లోపాయి కారి ఒప్పందం చేసుకొన్నాయని అన్నారు.కరీంనగర్,నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని నిలబెట్టకుండా లోపాయికారీ ఒప్పందంతో బీజేపీ గెలుపుకు కాంగ్రెస్ ఓటమికి సహకరిస్తుందని అన్నారు. ఈ విషయాన్ని గ్రాడ్యుయేట్ ఓటర్లు గమనించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఎంపీ ఎన్నికలలో కూడా బీజేపీ పోటీలో ఉన్న స్థానాలలో బలహీనమైన అభ్యర్థులను పెట్టి బీజేపీ కి ఎక్కువ సీట్లు వచ్చేలా చేసిందని గుర్తు చేశారు. కవిత కు బెయిల్ రావడం ఒప్పందం లో భాగం అని అన్నారు. గతంలో పది సంవత్సరాలు పాలన లో ఉన్న బీఆర్ఎస్ గ్రాడ్యుయేట్, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఎన్నో ఉద్యోగాలు ఇచ్చిందని, డీఎస్సీ నిర్వహించిందని అన్నారు. పైకి సెక్యులర్ పార్టీ అని చెప్తూ మతతత్వ పార్టీ అయిన బీజేపీ గెలుపుకు సహకరిస్తుందన్న విషయాన్ని ఓటర్లు గమనిస్తున్నారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నీ భారీ మెజారిటీ తో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ, మండల నాయకత్వం తరపున గ్రాడ్యుయేట్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, ఎస్సి సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, ఫిషెర్మెన్ అధ్యక్షుడు సుధాకర్, కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎంఎస్ఎస్ఓ నాయకుడు చందూ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ విధుల పట్ల అవగాహన ఉండాలి

## - అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్



కొత్తగూడెం 11 ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక) ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న జరుగనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఎన్నికల సిబ్బందికి సూచించారు.జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు ఎన్నికల నియమావళిని అనుసరించి, జిల్లా పరిధిలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలకు మొత్తం 74 మందికి ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం మొదటి విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా పీవోలు, ఏపీవోలను ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ భిన్నంగా ఉంటుందన్నారు. ఈ నెల 27న ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నంబర్లు అందించి వారితో ఓటింగ్ జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీవోలు తమ పర్యవేక్షణలోనే ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి వెంకటేశ్వర చారి, ఎన్నికల సూపరిండెంట్ ధారా ప్రసాద్,డి ఎల్ ఎం టి పూసపాటి సాయి కృష్ణ, కిరణ్ కుమార్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య సభ్యులచే వెదురు సాగు.. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన.



కొత్తగూడెం 11 ఫిబ్రవరి ( తెలంగాణ పత్రిక) మన రాష్ట్రంలోని 5 జిల్లాల లో ( భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, అదిలాబాద్ మరియు ఆసిఫాబాద్ ) జిల్లాకు వెయ్యి మంది చొప్పున 5000 మంది మహిళా సమాఖ్య సభ్యులచే వెదురు సాగు ప్రయోగాత్మకంగా చేపట్టుటకు గ్రామీణ అభివృద్ధి సంస్థ నిర్ణయించడం జరిగిందని స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో రెండవ రోజు ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వెదురు సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని చండ్రుగొండ, ములకలపల్లి మరియు గుండాల మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద తీసుకోవడం జరిగిందని ఈ మండలాల్లోని 1000 మంది మహిళా సమాఖ్య సభ్యులను గుర్తించి వారికి వెదురు సాగు పై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వీరికి ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు సరఫరా మరియు నిర్వహణ కొరకు నిధులు సమకూర్చడం జరుగుతుంది ఆమె తెలిపారు. వెదురు మొక్కలు నాటిన తర్వాత నాలుగు సంవత్సరాలకు దిగుబడి ప్రారంభమవుతుందని, అప్పటి నుండి 80 సంవత్సరముల వరకు ప్రతి సంవత్సరం వెదురు దిగుబడి అమ్మడం ద్వారా రైతు ఆదాయం గడించవచ్చని తెలిపారు. ఇందుకు సంబంధించి సర్టిఫికెట్ మరియు మార్కెటింగ్ కు సంబంధించి సెర్ప్ మరియు ఇండస్ట్రీ సంస్థ సాంకేతిక సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ నీలేష్, మూడు మండలాల డీపీఎంలు, ఏ పీ ఎం లు, సీసీలు, ఏపీవోలు, ఎఫ్ పి ఓ లు, బి ఓ డి లు, ఉద్యానవన శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు, ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ అధికారులు రమ్య, శ్రీకాంత్, సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

## ప్రతి మంగళవారం తహసీల్దార్ కార్యాలయాల్లో రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో 11 గంటల నుంచి 12 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరణ




నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 11:– మంగళవారం నిర్మల్ పట్టణ తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, పోలీసు శాఖలకు సంబంధించి భూ సమస్యలను పరిష్కరించేందుకై ఏర్పాటు చేసిన 'స్పందన' ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు రెవెన్యూ, పోలీసు కేసులతో ముడిపడి ఉన్న భూ సమస్యల పరిష్కారానికై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ, పోలీస్ శాఖలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి రెవెన్యూ, పోలీసు అధికారులకు పలుకీలక సూచనలు చేశారు. భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా భూ సమస్యలకు సంబంధించి అర్జీలను పరిష్కరించాలన్నారు. ఈ స్పందన కార్యక్రమం ద్వారా జిల్లాలో చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న పలు భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. భూ సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు అందిన వెంటనే అవసరమైన చోట హద్దులు గుర్తించుటకు రెవెన్యూ, పోలీసు అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో వెళ్లి భూ హద్దులను గుర్తించాలన్నారు. పోలీసు శాఖతో ముడిపడి ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రతి మంగళవారం తహసీల్దార్ కార్యాలయాల్లో రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో 11 గంటల నుంచి 12 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించబడతాయని కలెక్టర్ తెలిపారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలపై ఫిర్యాదులను అందించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రాజేష్ మీనా, ఆర్డీవో రత్నకళ్యాణి, తహసిల్దార్ రాజు, రెవెన్యూ, పోలీసు శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రెండు లైన్ల సీసీరోడ్డు పనులు త్వరగా పరిష్కరించాలి

## వినతి పత్రం అందచేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య.



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 11, (తెలంగాణ పత్రిక)మదీనాగూడ గ్రామంలో గాంధీ బొమ్మ నుండి పోచమ్మ ఆలయం వరకు రెండు లైన్ల రోడ్డు,పోచమ్మ ఆలయం నుండి శ్రీ కృష్ణ ఆలయం వరకు మరియు పోచమ్మ ఆలయం నుండి మల్లన్న స్వామి ఆలయం వరకు ఒక లైన్ రోడ్డు నిర్మాణం చెప్పట్టాలని చందనగర్ ఉప కమిషనర్ మోహన్ రెడ్డికి ముద్దంగుల మల్లేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య వినతి పత్రం అందజేశారు . సుమారు 15 సంవత్సరాల క్రితం నుండి జాప్యం జరుగుతూ వస్తుంది. వివిధ కారణాలతో రోడ్డు నిర్మాణంలో జరిగిన జాప్యం కారణంగా రాకపోకలకు త్రివ్ర అంతరాయం ఏర్పడుతుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య మరియు స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముద్దంగుల మల్లేష్ పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ... ప్రజలు మరి ముఖ్యంగా వాహనదారులకు నిత్యం అవస్థలు తప్పడం లేదన్నారు. ఒకే మార్గంలో వాహనాలు రాకపోకలు సాగించాల్సి రావడం, కొన్నిచోట్ల పనులు జరుగుతున్నా అసంపూర్తిగా ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అని అన్నారు. ఈ మార్గంలో నిత్యం ప్రయాణించే పాఠశాల బస్సులు, ద్విచక్ర వాహనాలు, కార్లు ట్రాఫిక్ లో నిలిచి ఉన్న కాస్త సమయం వృథా అవుతుందని ఆయన వాపోయారు. ముఖ్యంగా ఒక మార్గంలో వెళుతున్న వాహనాలకు రోడ్డు మధ్యలో ఎటువంటి ప్రమాదా హెచ్చరికలు లేక ఎందరో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రోడ్డు విస్తరణ పనులు చెప్పట్టి తరగతి పెంచి పూర్తి చేయడంతో పాటు వాహనాలు సాఫీగా రాకపోకలు సాగించేలా కనీస ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులకి విజ్ఞప్తి చేశారు.దీనిపై ఉప కమిషనర్ మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలోనే నిర్ణయం తీసుకొని,తగిన విధంగా సమస్యను పరిష్కరిస్తము అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ చైర్మన్ పక్కి వెంకటయ్య, శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముద్దల మల్లేష్ , సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు..

# నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన సీఐ రమేష్



సంగారెడ్డి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 12సంగారెడ్డి వాస్తవ తెలంగాణ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను పరకాల సీఐ రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య మంచి సంబంధాలు కొనసాగిస్తుందన్నారు. వాస్తవ తెలంగాణ న్యూస్ పేపర్ ఇలాగే ముందుండాలని సీఐ రమేష్ కోరారు. ప్రజలకు వెనువెంటనే ఎప్పటికప్పుడు వార్తలు అందిస్తూ దిశ ముందు వరసలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా వాస్తవ తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ మాణిక్యం, తెలంగాణ జహీరాబాద్ ఆర్ సి ఇంచార్జి బాబురావు

# 2 ఎకరాలలోపు రైతులకు రైతు భరోసా డబ్బులు జమ

**-రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపిన**

**-డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు.**



వనపర్తి ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): వనపర్తి జిల్లా పరిధిలో రైతులకు ఈరోజుటి వరకు రైతు భరోసా డబ్బులు జమ రెండు ఎకరాల వరకు మొత్తం గల రైతులు 59,858 మంది రెండు ఎకరాల వరకు డబ్బులు 27,87,88,597(27కోట్ల 87లక్షల 88వేల 597 రూపాయలు ) జమ కావడం జరిగిందని డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ఒక ప్రకటనలో తెలియజేశారు మిగిలిన రైతులకు విడుతల వారిగా డబ్బులు జమ కావడం జరుగుతుంది అని టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఏమన్నా ఉంటే అగ్రికల్చరల్ ఆఫీసర్ల వద్ద రైతుల సమస్యలను పరిష్కరించవచ్చుకోవచ్చు అని తెలియజేశారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారికి రాష్ట్ర ప్రజలు వనపర్తి ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

# కుంభమేళాలో స్నానమాచరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

## తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 11)ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళలో పుణ్య స్నానాల కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది కోట్లది మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి కుంభమేళలో పాల్గొని పుణ్య స్నానాలను ఆచరించారు ఈ సందర్భంగా సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి గారు మాట్లాడుతూ మహా కుంభమేళలో పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించడంతో తన జీవితం ధన్యమైందని అన్నారు ప్రతి ఒక్కరి జీవితంలో ఈ ఘట్టం చారిత్రాత్మక క్షణం అని చెప్పారు తెలంగాణ రాష్ట్ర ప్రజలు జహీరాబాద్ నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని స్వామి వారి ఆశీర్వాదం ఉండాలని మొక్కులు చెల్లించి పుణ్య స్నానం ఆచరించడం జరిగిందన్నారు

# కాంగ్రెస్ కనుమరుగు అవుతున్న పార్టీ.. నాయకులు కుక్క మూతి పిందెలు.

**-తోట ఆగయ్య, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు.**



రాజన్న సిరిసిల్ల బ్యూరో. ఫిబ్రవరి 11, (తెలంగాణ పత్రిక). కాంగ్రెస్ పార్టీ దేశంలోనే కనుమరుగు అవుతున్న పార్టీ అని జిల్లాలో ఉన్న నాయకులు కుక్క మూతి పిందెలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య విమర్శించారు. మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటకం మృత్యుంజయం పైరవీల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజలకు అన్ని విషయాలు అర్థమవుతున్నాయని సరైన సమయంలో సరైన విధంగా స్పందిస్తారని అన్నారు. ఈ సందర్భంగా తోట ఆగయ్య మాట్లాడుతూ దేశంలోని కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవుతున్న పరిస్థితిలో ఉందని జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు కుక్క మూతి పిందె లాంటివారని ఆరోపించారు. సమావేశంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ మండలంలో నవోదయ స్కూల్ ఏర్పాటు చేయాలి...



మల్లాపూర్ ఫిబ్రవరి 11 2025 (తెలంగాణ పత్రిక)మాకు నవోదయ స్కూల్ కావాలంటూ మల్లాపూర్ మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు. నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ కృషి వలన కేంద్ర ప్రభుత్వం జగిత్యాల జిల్లాకి నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేసిందని, మంజూరు కావడానికి కృషి చేసిన నిజామాబాద్ ఎంపీ పార్లమెంటు పరిధిలో పాఠశాల ఏర్పాటు చేయాలనుకోవడం 100% న్యాయమైనదని, పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వంలో విప్ గా ఉన్న మీరు అధికార బలంతో ధర్మపురి నియోజకవర్గానికి తీసుకొని వెళ్లాలని ప్రయత్నం చేయడం అన్యాయమని, కోరుట్ల నియోజకవర్గంకి రావలసిన నవోదయ విద్యాలయాన్ని రాకుండా అడ్డుకోవడం న్యాయమా అని, అవసరమైతే పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు కలిసి మరో విద్యాలయ ఏర్పాటుకు ప్రయత్నం చేయండని, తమ నియోజకవర్గానికి రావలసిన నవోదయ విద్యాలయం ఏర్పాటును అడ్డుకోకండని అఖిలపక్ష నాయకులు అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ప్రత్యేక చొరవ తీసుకుని నవోదయ పాఠశాలను జగిత్యాల జిల్లాలో రెండవ అతిపెద్ద గ్రామీణ మండలంగా ఉన్న మల్లాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరారు.

# నెహ్రూ యువ కేంద్ర మై భారత్ ఆధ్వర్యంలో

**-బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్**



వేములవాడ(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 11)రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ కేంద్రం లో నెహ్రూ యువ కేంద్ర %-% మై భారత్ మరియు శివసేన యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఈరోజు వేములవాడ పరిధిలోని బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్ షెటిల్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యూత్ ఆఫీసర్ వెంకట రాంబాబు, ప్రారంభించారు అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పుడు నేటి సమాజంలో ప్రతి ఒక్కరు శారీరకంగా దృఢంగా ఉండాలని రోజువారి తమ సమయంలో కొద్ది సమయాన్ని వ్యాయామానికి కేటాయిస్తూ శరీరాన్ని దృఢంగా ఉంచుకోవాలని కోరారు. అనంతరం కబడ్డీ మొదటి స్థానం చెక్కపల్లి మరియు వాలీబాల్ మొదటి స్థానం జేవీస్టీయూ అగ్రహారం క్రీడా సామాగ్రి అందించడం జరిగింది. రన్నింగ్ బ్యాట్మింటన్ షాట్ పుట్ వారికి మెడల్స్ సర్టిఫికెట్స్ మెమెంటోస్ క్రీడాకారులందరికీ సర్టిఫికెట్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నెహ్రూ యువ కేంద్ర మాజీ వాలంటీర్ గంగిపెల్లి స్వామి కుమార్,నిర్వాహకులు శివసేన యూత్ అసోసియేషన్ అధ్యక్షులు దొగ్గలి గంగరాజు, యూత్ సభ్యులు మైలారం రాజు, తుమ్ ప్రవీణ్, చందనం సాయి వరుణ్, బొల్లం విగ్నేష్ ,పిట్టల లక్కీ, మనోజ్, సాయి,చరణ్,గంగరాజు, రాజశేఖర్, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ లకు రావలసిన పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలి

**-పెండింగ్ బిల్లులు ఇవ్వకపోతే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేసే కాంగ్రెస్ అభ్యర్థిని ఓడిస్తాం అంటున్న మాజీ సర్పంచ్ లు.**



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 11)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తాజా మాజీ సర్పంచ్ లు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి, సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని చెప్పి అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్న సర్పంచ్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించకుండా కక్ష సాధింపు చర్య చేస్తున్నారు. అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన పంచాయతీ రాజ్ మినిస్టర్ సీతక్క, ఆర్థిక శాఖ మంత్రి%-% ఉప ముఖ్యమంత్రి, అసెంబ్లీ సాక్షిగా 10 లక్షల రూపాయలు లోపు త్వరలో చెల్లిస్తామని చెప్పి, సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందు అడుగు వేస్తుంది, సర్పంచుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఓడించాలని సర్పంచ్ల పక్షాన ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్పంచులారా ఏకంకండి నిజాంబాద్ మెదక్ అదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడిస్తాం. సర్పంచ్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులకు విడుదల చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని లేదంటే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ రాష్ట్రంలో బొంద పెడతామని తాజా మాజీ సర్పంచ్ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్ హెచ్చరించారు

# బీసీలను నమ్మించి మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్

**-బోయ వాల్మీకి సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు మీనుగు చంద్రశేఖర్**



మల్లాపూర్ ఫిబ్రవరి 11 2025 (తెలంగాణ పత్రిక) సమగ్ర కులగణన లో బీసీ లు 46 శాతం ఉన్నట్టుగా సర్వే ఫలితాలు చూపటం పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయని 2014 లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 52 శాతం ఉన్నట్టుగా అధికారికంగా ప్రకటించుకున్న సర్వే రిపోర్ట్ గణ%శ%కాలు చెబుతుంటే 2024 లో 46 శాతం ఉన్నట్టు బీసీ జనాభాను తగ్గించి చూపటం బీసీ లను రాజకీయంగా అణిచివేయాలనే కుట్ర జరుగుతోందని గత పది సంవత్సరాల్లో బీసీ జనాభా దాదాపు 5 శాతం పెరిగిందని అగ్రకులాల జనాభా పెరుగుతున్న 2 శాతం పెరిగినట్టుగా తప్పుడు సర్వేలు చూపి ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్ కాపాడుకోవడానికి బీసీలను బలిపశువులను చేస్తున్నారని హిందు బీసీలుగా ముస్లిం బీసీలుగా బీసీల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం మానుకోవాలని ఏ మతం లో ఉన్న ఏ కులం లో ఉన్న బీసీలు బీసీలుగానే సర్వే రిపోర్ట్ ఉండాలని జగిత్యాల జిల్లా కార్యదర్శి బోయ వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు మీనుగు చంద్రశేఖర్ రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహంవ్యక్తం చేశారు.అలాగే పట్నం కులాల్లోని మొత్తం జనాభా దాదాపు 26 లక్షల ఉంటే 16 లక్షలు ఉన్నట్టు చూపించడం తో మండి పడ్డారు.ఒక్క గ్రేటర్ హైదరాబాద్ లోనే గౌడ జనాభా దాదాపు 5 లక్షల జనాభా ఉంటున్నారు. తెలంగాణలో రెడ్ల నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బీసీలను అణిచి వేస్తోందని కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి తప్పుడు రిపోర్ట్ ఇచ్చి అన్యాయం చేస్తోందని అన్నారు.అసెంబ్లీ ఎలక్షన్ ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు స్థానిక సంస్థల ఎలక్షన్ల్లో 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి కాలయాపన చేసి రిజర్వేషన్ అమలుచేయకుండా హడావిడిగా అసెంబ్లీ ఆమోదం తెలిపి కేంద్రప్రభుత్వం మీద నెట్టి తప్పించుకోవాలని చూస్తోందని ఈ కుట్రను బీసీలు పసిగట్టి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క కుటిల రాజకీయాలను ఎండగట్టాలని డిమాండ్ చేశారు.మొదటి నుండి కూడా ఆంధ్ర తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రెడ్ల పార్టీగా అవతరించి బీసీలను పాలితులను చేసారని ఇప్పుడు కూడా అదే కుట్ర జరుగుతోందని మండి పడ్డారు.ఈ విషయంలో రాహుల్ గాంధీ గారు జాతీయ నాయకత్వం ఆలోచించాలన్నారు లేకుంటే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నామరూపాలు లేకుండా చేయటానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని ఇప్పటికైనా బీసీ కుల గణన చేపట్టి రిజర్వేషన్ ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని లేకుంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కి బంగ పాటు తప్పదని హెచ్చరించారు.ఈ పరిణామాలు చూస్తుంటే అగ్రవర్ణ పార్టీల చేతుల్లో అణిచి వేతకు గురవుతున్న బీసీలు రాజకీయంగా బీసీల నాయకత్వంలో కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఉందని మీనుగు చంద్ర శేఖర్ సూచించారు.

# ఒత్తిడిని జయిస్తే.. విజేతలు మీరే!



వరంగల్ జిల్లా ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక)ఎంత బాగా చదివే విద్యార్థి అయినా పరీక్షలు అనే సరికి ఒత్తిడికి లోనవుతుంటారు. దాని ప్రభావం పరీక్షల ఫలితాలపై పడుతుంది. దీంతో ఎంత చదివినా ఒత్తిడిని జయించ లేకపోతే ఫలితాలు తారుమారవుతాయి. ఈ నేపథ్యంలో విద్యార్థి భవిష్యత్తును కీలక మలుపు తిప్పే పదో తరగతి పరీక్షలు మార్చి 15 నుంచి 31వరకు నిర్వహించనున్నారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. 2024-25 ఈ సంవత్సరానికి ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా సమయపాలన పాటిస్తూ పరీక్షలు రాస్తే సత్ఫలితాలు సాధించవచ్చు.ఇవి గుర్తుంచుకోవాలి పరీక్షల సమయంలో విద్యార్థులు ప్రశాంతంగా ఉంటే మంచిది. రాని జవాబుల గురించి ఆలోచించకుండా. వచ్చిన సమాధానాలను చక్కటి దస్తూరితో రాయాలి. జవాబు పత్రాలను దిద్దే సమయంలో దస్తూరిని పరిగణలోకి తీసుకుంటారన్న విషయం మరువద్దు. జవాబులను పాయింట్లు వారీగా రాస్తే బాగుంటుంది.ఆత్మవిశ్వాసంతో రాయండి పరీక్షలంటే ఎలాంటి భయం ఉండకూడదు. ఆత్మవిశ్వాసంతో సమాధానాలు రాయాలి. స్వీయ రచనా నైపుణ్యాలను పరీక్షించేలా ప్రశ్నపత్రాలు ఉంటాయి. ప్రశ్నను అర్థం చేసుకుంటే జవాబురాయడం సులభం. ఇందుకోసం ప్రశ్నపత్రాన్ని బాగా చదివి అర్థం చేసుకోవడానికి విద్యార్థులకు 15 నిమిషాల పాటు సమయాన్ని పెంచారు.పరీక్షలకు ముందు చదివిన అంశాలను రివిజన్ చేసుకోవాలి. ప్రతి ప్రశ్నను రాయడం ద్వారా మెదడులో నిక్షిప్తమవుతుంది. క్రమబద్ధమైన ఆహారం తీసుకుంటూ మౌనం, ధ్యానం, బ్రీతింగ్ ఎక్సర్సైజ్ లు చేస్తూ బాగా నిద్రపోతే ప్రశాంతత, ఆత్మవిశ్వాసం పొందవచ్చు. సులభం నుంచి క్లిష్టమైన అంశాలు చదవడం అలవాటు చేసుకుంటే ఒత్తిడి తగ్గి ఉత్సాహం పెరుగుతుంది. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్నేహితులను అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలి.బొజ్జ సురేశ్, (సెర్ప్ సిసి) వ్యక్తిత్వ వికాస నిపుణులు. 8008200870

# కేంద్రంలో బిజెపి కుట్రలను తిప్పి కొట్టాలి...

**- ఉమ్మడి రాష్ట్ర మాజీ ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి, మణికంఠ రెడ్డి.**

**- పలువురు ఎస్ఎఫ్ఐ నాయకులు ఏఐ ఎస్ఎఫ్ లో చేరిక.**



రాజన్న సిరిసిల్ల బ్యూరో. ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక). విద్య కాషీకరణ కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను విద్యార్థిలోకం తిప్పి కొట్టాలని ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ కార్యదర్శి మణికంఠ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కార్మిక భవన్లో జరిగిన సమావేశంలో పలువురు ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు ఏఐఎస్ఎఫ్ లో చేరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గుడ్ల వేణు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కార్యదర్శి మర్రి వెంకటస్వామి కండువా కప్పి ఆహ్వానించారు అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూకేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉన్నత విద్యను కాషాయీకరణ చేసే కుట్రలను విద్యార్థులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఓ వైపు ఇప్పటికే కేంద్రం జాతీయ నూతన విద్యావిధానం -2020 పేరుతో మరోవైపు నేడు యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్(యూజీసీ) 2025 జారీ చేసిన ముసాయిదా డ్రాఫ్ట్ ఇది ఉన్నత విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రల విద్యార్థులు అర్థం చేసుకోవాలని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎస్ఎఫ్ఐ నుండి ఏఐఎస్ఎఫ్ లోకి భారీగా చేరడం జరిగింది ఈ సందర్భంగా వారికి సిరిసిల్ల జిల్లా కేంద్ జాతీయ నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి మంద అనిల్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాకేష్, ముగ్గురు ఆఫీస్ బేరర్స్,6మండలాల నుండి ఏఐఎస్ఎఫ్ లో చేరడం జరిగింది.కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ,సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, నాయకులు కదారి రాములు,పంతం రవి, మంద సుదర్శన్,విద్యార్థి నాయకులు మంద అనిల్ కుమార్, కుర్ర రాకేష్, పెండల ఆదిత్య, విక్కుతి అరవింద్,పల్లె శ్రీకాంత్, పుట్టి సాత్విక్, దొంతి అరుణ్, కత్తి పవన్, పాటి సన్ని, గద్దమీది అభిలాష్, గొంటి రాహుల్ తదితరులు పాల్గొన్నారు

# రెసిడెన్షియల్ విద్యాలయంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి?





**-విద్యార్థులను ఆరా తీసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**-నర్మాల తెలంగాణ సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయం ఆకస్మిక తనిఖీ**

గంభీరావుపేట,తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 11రెసిడెన్షియల్ విద్యాలయంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి? మెనూ పాటిస్తున్నారా?" అని విద్యార్థులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆరా తీశారు. గంభీరావుపేట మండలం నర్మాలలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయం ఆవరణ, తరగతి గదులు పరిశీలించారు. అనంతరం కిచెన్, స్టోర్ రూమ్ లో ఆయా ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. పదోతరగతి, ఇంటర్ విద్యార్థినులు రివిజన్ చేస్తుండగా, కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడారు. విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ఇంకా ఏ ఏ సౌకర్యాలు కావాలో అడిగి తెలుసుకున్నారు. పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో నిత్యం చదవాలని పిలుపు నిచ్చారు. ప్రతి సబ్జెక్టులో వచ్చే సందేహాలు ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని, వాటి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సృజన,ఉపాధ్యాయినులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా భవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి..



ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధి గురించి మాట్లాడటం విస్మయం కలిగిస్తోంది.ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాలను అభివృద్ధికి కేరాఫ్ అడ్రెస్స్ గా మార్చాను.ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో భాగంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్, మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశారుహైదరాబాద్ లో మినహా రాష్ట్రంలో జగిత్యాల లో 4000 ఇళ్లు బీఆర్ఎస్ కేటాయించినప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో4000 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నాంది పలికింది నేనే అని అన్నారు.ఇళ్లు లేని నిరుపేదలకు రెండు దశాబ్దాల క్రితం టీ ఆర్ నగర్లో ఇళ్లు కేటాయించిన అని గుర్తు చేశారు.నూకపల్లీలో ప్రభుత్వ భూమికి అదనంగా మరో వంద ఎకరాల సేకరించి, ప్రతి లబ్ధి దారుడికి వారసత్వ హక్కుగా భూమి కేటాయించినం.బీఆర్ఎస్ పాలనలో ఇందిరమ్మ ఇళ్లు బేస్మెంట్ లెవెల్, లెంటల్ లెవెల్, రూఫ్ లెవెల్ లో ఉన్న ఇళ్లను తొలగించినారు.బీఆర్ఎస్ ప్రభుత్వం 4000 డబుల్ బెడ్రూమ్ ఇళ్లకు కేటాయించిన నిధుల్లో సగం కేటాయించిన ఇందిరమ్మ ఇళ్లు పూర్తి అయ్యేవి.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కి విన్నవించిన అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం విధాన పరమైన అభివృద్ధి మినహా చేసింది ఏమీ లేదు.జగిత్యాల ను అభివృద్ధికి కేరాఫ్ గా మార్చింది నేనే అని అన్నారు.తెలంగాణ ప్రాంతానికి చెందిన న్యాక్ శిక్షణ కేంద్రం రీజినల్ ట్రెయినింగ్ సెంటర్ ను జగిత్యాల లో ఏర్పాటు చేసిన అని గర్వంగా చెబుతున్న అని అన్నారు.రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా రు.200 లకే నల్లా కనెక్షన్ అమలు చేసింది జగిత్యాల లో మాత్రమే.జగిత్యాల లో 1994 లో 40 ఫీట్లు ఉన్న యవర్ రోడ్డు ను 60 ఫీట్లు పెంచిన.పెరిగిన రద్దీ తగ్గేలా బై పాస్ రోడ్డు ఏర్పాటు చేసిన.యావర్ రోడ్డు కేవలం ప్రభుత్వ కార్యాలయాల వద్ద మాత్రమే విస్తరించారు.కాంగ్రెస్ పార్టీ రైతుల సంక్షేమం కోసం రెండు లక్షల మాఫీ చేసేందుకు 21 వేల కోట్లు ఖర్చు చేసింది.రైతులను ఆదుకోవాలని రైతు బంధు పంటకు 7500 ఇవ్వాలని సంకల్పించిన మాట వాస్తవమే..ఏవిధమైన ఆంక్షలు లేకుండా సాగు యోగ్యమైన భూమికి రైతు బంధు ఇస్తున్నాం.గత ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వాలనే ఆలోచన కూడా చేయలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం అర్హతకు అనుగుణంగా ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు ఇస్తాం.గత ప్రభుత్వం చేపట్టిన పథకాలు కొనసాగిస్తూ, నూతన పథకాలు అమలు చేస్తున్నాం.మాటలు, విమర్శలకే పరిమితం కాకుండాఅభివృద్ధి ప్రణాళికలు అమలు చేయాలి అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.

# పూజారి రంగరాజన్ పై దాడిని ఖండిస్తున్నాం

**-పరాశరం అయ్యప్ప**



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 11చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన పూజారి రంగరాజన్ పై చేసిన దాడిని ఖండిస్తున్నామని పరాశరం అయ్యప్ప తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన చిలుకూరు దేవాలయం ప్రధాన అర్చకుడైనటువంటి రంగరాజన్ పై కొంతమంది అల్లరి మూకలు సనాతన ధర్మంపై మరియు దేవాలయ అర్చకులపై దాడి చేయడం అమానుషమని వెంటనే నిందితులను కఠినంగా శిక్షించాలని మరొకరిపై దాడి చేయడానికి కూడా వారు భయపడేలా వారికి శిక్ష విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అలాగే చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన పూజారిని ఫోన్లో పరామర్శించడం జరిగిందన్నారు ఇకపై దేవాలయ అర్చకులు పై ఎవరైనా దాడులకు పాల్పడితే తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని తెలియజేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి, రెండు రోజుల జైలుశిక్ష..!

**-మద్యం సేవించి వాహనాలు నడిపిన ఆరుగురికి రూ.3500 జరిమాన..!**




గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 11, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన ఆరుగురికి రూ. 3,500 వేల జరిమానా, ఒక వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి పేర్కొన్నారు. గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా ఆరుగురు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి ఆరుగురికి రూ. 3,500 వేల జరిమాన విధించారని, అదేవిధంగా ఒక వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించారని తెలిపారు. జైలు శిక్ష పడిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.. చెల్లి నర్సింలు తండ్రి మల్లయ్య, గ్రామం జబ్బాపూర్, మండలం వర్గల్ నివాసిగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం..

**-డాక్టర్ సుధాకర్ నాయక్**



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి, ఫిబ్రవరి 11జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమములో భాగంగా తేది మంగళవారం మఠంపల్లి మండలంలోని పెదవీడు గ్రామం నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిచే 100 రోజుల నిక్షయ్ శివిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యమన్ని ఉద్దేశించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ మాట్లాడుతూ 2030 వరకు క్షయ వ్యాధిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.అందులో భాగంగాప్రతి అనుమానిత వ్యక్తికి ముందస్తుగా తెమడ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఇంతకు ముందు చికిత్స చెపించుకున్న వారి కుటుంబీకులు, షుగర్ వ్యాది గ్రస్తులు, వ్యాది నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు, పొగ త్రాగడం అలవాటు ఉన్నవారు, కార్పెంటర్ పని చేయుచున్నవారు మొదలగు వారు విధిగా ముందస్తు పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు.ఈ క్రమంలో 88 మందికి తెమడ పరీక్షలు,ఎక్స్ రే పరీక్షలు మరియు క్షయ వ్యాధి నిర్ధారణ ఇంజెక్షన్ పరీక్షలు చేసారని తెలియజేశారు.ఇట్టికార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ప్రభాకర్ సూపర్వైజర్ రవి, నాగేంద్రమ్మ హుజూర్నగర్ టీబి యూనిట్ సూపర్వైజర్ మమత ఎం ఎల్ హెచ్ పి ఆదిలక్ష్మి లాబ్ టెక్నీషియన్ రమేష్ ఏఎన్ఎం సీతమ్మ ఆరోగ్య సహాయకులు శ్రీనివాస్ భాస్కర్ జిల్లా టీబి యూనిట్ కోఆర్డినేటర్ ప్రసాద్ డిఈఓ మాధవరెడ్డి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# అక్రమ ఇసుక రవాణా పై ఉపేక్షించం...


**-పిడిపిపి,మైనింగ్ ఆక్ట్ కేసులు నమోదు.**

**-ఎస్సై రమేష్ బాబు.**



(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు ఫిబ్రవరి 11: అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే ఇకనుంచి ఉపేక్షించేది లేదని ఎస్సై చిర్ర రమేష్ బాబు హెచ్చరించారు.మండలంలోని ఆకేరు వాగు పరివాహక ప్రాంతం ఎక్కడి నుంచి ఇసుక అక్రమ దందాకు పాల్పడి రవాణా చేసిన,విక్రయించిన పిడిపిపి, మైనింగ్ యాక్ట్ ల ప్రకారం కేసులు పెడతామన్నారు.ఈ మేరకు జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఇసుక రీచ్ లు,స్టాక్ పాయింట్లు వద్ద నిఘా పెంచి భద్రత చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.ప్రభుత్వఅనుమతి పొందినవారు మాత్రమే ఇసుక తరలింపు,విక్రయాలు చేపట్టాలన్నారు.ఇతరులె వరైనా తాము సబ్ కాంట్రాక్టర్లమని,ఇతరుల పేర్లు చెప్పి రవాణాకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.ఇసుక దందాకు ఎవరు పాల్పడిన 100 నెం.కు డయల్ చేసి సమాచారం అందించాలని సూచించారు.పోలీసు సూచనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు చేపడుతామన్నారు.

# ఘనంగా ప్రగతి ఉన్నత పాఠశాల 40వ వార్షికోత్సవ వేడుకలు





జగిత్యాల ఫిబ్రవరి 11(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాల 40 వ వార్షికోత్సవ వేడుకలు" ప్రగతి విజయయానం" అనే పేరుతో ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో అట్టహాసంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ పాఠశాల 40 సంవత్సరాలు విద్యారంగ చరిత్రలో ఎందరో విద్యార్థులను గొప్పవారీగా కీర్తి దిద్దిన ఘనత ప్రగతికి దక్కిందని, ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, చదువుపై మక్కువను ఏర్పర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా ఊరు పల్లెటూరు... జానపద పాటలు... దేవుళ్ల పాట ఆహుతలను మైమరిపింపజేశాయి. అనంతరం పాఠశాల పోషకులకు విద్యార్థులకు భోజన పద్ధతిని ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ బృందాన్ని శాలువతో సన్మానించారు. ఉపాధ్యాయ బృందం పాఠశాల యాజమాన్యాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాలె జయశ్రీ , అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్ ఉపాధ్యాయ బృందము పోషకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతర ఏర్పాట్ల ను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11(తెలంగాణ పత్రిక ):తెలంగాణ రాష్టం లోనే రెండవ అతిపెద్ద జాతర శ్రీ శ్రీ శ్రీ లింగ మంతులస్వామి (పెద్దగట్టు) జాతర సందర్భంగా దురాజ్ పల్లి నందు గుట్ట క్రింద పురపాలక సంఘము,సూర్యాపేట ఆధ్వరంలో రూ167.30 లక్షల వేయంతో వివిధ అభివృద్ధి పనులను చేయడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ బోళ్ల శ్రీనివాస్ అన్నారు. మంగళ వారం గుట్ట ప్రాంతంలో జరుగుచున్న జంగిల్ క్లియరెన్స్, బారికేడింగ్,లైటింగ్,బాత్రుమ్స్ రిపేర్లు,కోనేరు పెయింటింగ్ రిపేర్లు,తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు,రోడ్ల పై గుంతలు పూడ్చుట,ప్యాచ్ వర్క్స పనులను పరిశీలించి నాణ్యత తో పనులను చేసి త్వరత గతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ లనుఆదేశించారు. బాతురూమ్స్ దగ్గర , నీటి సంపుల వద్ద నీరు రోడ్ల మీదకు రాకుండా సంపులు ఎత్తు పెంచాలి అని మురికి నీరు వెళ్ళుటకు పైపు లైన్లు వేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి జాతరకు వొచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి అన్నారు. గుట్ట చుట్టూ పారిశుద్ధ్య నిర్వహణ చేప్పట్టాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇఇ యం.కిరణ్,డి.ఇ.సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,ఏ.ఇ తిరుమలయ్య, రాజిరెడ్డి, జూనియర్ అస్సిటెంట్లు యండి.గౌసుద్దీన్,ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్, ఇండ్ల మనోజ్ కుమార్,హెల్త్ అస్సిటెంట్ సురేష్,శివప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.



# మాకు వేతనాలు ఇవ్వండి మహాప్రభో

### -జీతాలు రాక ఇబ్బందుల్లో 1962 సంచార పశు వైద్య వాహన సిబ్బంది

ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి11 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:మాకు జీతాలు ఇవ్వండి మహాప్రభో అని జీతాలు రాని సంచార వైద్యులు, వాహన సిబ్బంది వేడుకుంటున్నారు. గురువారం సంచార పశు వైద్యురాలు డాక్టర్ అనూష మాట్లాడుతూ పాడి సంపద పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1962 సంచార పశు వైద్య వాహనాల్లో విధులు నిర్వహిస్తున్నవైద్యులు ,సిబ్బందికి మూడు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నాము అన్నారు. గత ప్రభుత్వం 2017 లో పశువులకు వైద్య సేవలు అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 100 వాహనాలు ఏర్పాటు చేసింది. 1962 సంచార పశు వైద్య వాహనం ద్వారా పశువులకు సకాలంలో వైద్య సేవలు అందించడంతో గ్రామాల్లో పశు మరణాలు తగ్గుముఖం పట్టాయి. ప్రభుత్వం గత ఏడాది 1962 వాహనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోవడంతో మందుల కొరత ఏర్పడింది ఉన్న మందులతో సిబ్బంది పశువులకు వైద్య సేవలు అందిస్తున్నాము. సిబ్బందికి సకాలంలో వేతనాలు అందడం లేదు. 1962 వాహనాల బలోపేతానికి నిధులు మంజూరు చేసి మందుల కొరత నివారించి సిబ్బందికి సక్రమంగా వేతనాలు చెల్లించాలని మేము కోరుచున్నాము. 2017 వ సంవత్సరం నుండి ఇంతవరకు ఎలాంటి ఇంక్రిమెంట్లు కూడా ఇవ్వలేదని, సమాన పనికి సమాన జీతం ఇవ్వాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా మాకు ఎలాంటి నిధులు కేటాయించలేదని వారు కోరారు.పారవేట్ ధనుంజయ్ మాట్లాడుతూ సకాలంలో జీతాలు ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలని అన్నారు. వీరితోపాటు కెప్టెన్ రవితేజ, హెల్పర్ శ్యామ్ లు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణపై జిల్లా అధికారుల సమావేశం

### - ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 11యాసంగి(రబీ) 2024-25 కు సంబంధించి ధాన్యం సేకరణ గురించిన సన్నాహక సమావేశం రాయగిరిలోని లింగ బసవ గార్డెన్ లో జరిగింది. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధ్యక్షతన జరిగినటువంటి ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ..ఖరీఫ్ పంట కాలంలో ధాన్యం సేకరణ సజావుగా జరిగిందని,అదేవిధంగా రానున్న యాసంగి పంట కాలంలో అధిక దిగుబడి రానున్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఇప్పటినుంచి ధాన్యం సేకరణకు సంబంధించిన సన్నాహాలు చేయాలని సూచించారు.గత సీజన్ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్యలు తల ఎత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఏజెన్సీ అధికారులు మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని, గ్రామస్థాయిలో క్రమ పద్ధతిన దశలవారీగా కోతలు జరిగే టందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. దాని కొరకు హార్వెస్టర్ యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేయమని సూచించారు.జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ రానున్న రబీ సీజన్లో గత సీజన్ కంటే రెట్టింపు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్నందున దానికి తగ్గట్టుగా ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో మరియు మిల్ పాయింట్లలో సరిపడు హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.రానున్న వేసవి దృష్ట్యా కొనుగోలు కేంద్రాల్లో మంచినీటి వసతి మరియు టెంట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు.అదేవిధంగా ఈ సీజన్లో అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి కేంద్రం కు అనువైన ఎగువ ప్రాంతంలో ఉన్న స్థలాన్ని గుర్తించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ఒక్కొక్కరికి 30 చొప్పున టార్పాలిన్లు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ వారికి సూచించారు.జిల్లాలో సుమారు 395 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి వచ్చిన ధాన్యాన్ని క్రమ పద్ధతిలో తగు నాణ్యత పరిమాణాలతో తీసుకోవాలని,అదేవిధంగా కేంద్రం నిర్వహణలో ప్రముఖమైన బుక్ కీపింగ్ ట్యాబ్ ఎంట్రీ విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు.ధాన్యం చెల్లింపుల విషయంలో వెనువెంటనే ఓపిఎంఎస్ లో టాబ్ ఎంట్రీ చేసి రైతులకు 48 గంటల్లో వారి ఖాతాలకు డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచుల నిర్వహణ ముఖ్యమైనందువలన ఆ ప్రక్రియను సరిగా నిర్వహించాలని కోరారు.మిల్లర్ల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండడానికి గాను నాణ్యమైన తూర్పార పట్టిన ధాన్యాన్ని తగినంత తేమశాతంతో కొనుగోలు చేసి పంపాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ హరికృష్ణ ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,జిల్లా సహకార అధికారి శ్రీధర్,జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్,జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ, జిల్లా కోపరేటివ్ అధికారి రవీందర్, సహాయ పౌర సరఫరాల అధికారిని రోజా జిల్లాలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, ఇతర అధికారులు హాజరయ్యారు.

# అర్బన్ ఎమ్మెల్యే ఇంట్లో తేనీటి విందు ఆరగించిన త్రిపుర గవర్నర్...



నిజామాబాద్, (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా మంగళవారం నిజామాబాదు అర్బన్ నియోజకవర్గనికి విచ్చేసిన త్రిపుర గవర్నర్ ఎన్ ఇంద్రసేన రెడ్డి కి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తన స్వగృహంలో తేనీటి విందు ఏర్పాటు చేశారు..అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ జిల్లా ప్రముఖులతో కలిసి గవర్నర్ కి బొకే, శాలువాతో ఘనంగా సత్కారించి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మి నారాయణ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు, పోతన్ కర్ లక్ష్మి నారాయణ,న్యాలం రాజు, బీజేపీ, మండల అధ్యక్షులు, ఎర్రం.సుధీర్ తదితరులు,బీజేపీ పాల్గొన్నారు. నాయకులు తదితరులు

# అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న మోడ్రన్ ధోబి ఘాటులను వెంటనే పూర్తి చేయాలి

### -ఉచిత విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించాలి
### -రజకులకు ఇచ్చిన హామీలన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి
### -వడ్డెబోయిన వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి (తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం)







యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 11ఆలేరు పట్టణ కేంద్రంలో సంగం ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమం మంగళవారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వడ్డెబోయిన వెంకటేష్ మాట్లాడుతూ..గత రాష్ట్ర ప్రభుత్వం ఆలేరు పట్టణంలో రెండు కోట్ల నిధులు కేటాయించి మోడ్రన్ ధోబి ఘాటులను ప్రారంభించి అసంపూర్తిగా బేస్మెంట్,పిల్లర్ల వరకు నిర్మాణం చేసి అసంపూర్తిగా నిర్మాణం చేపట్టారని అన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి అసంపూర్తిగా ఉన్నటువంటి మోడ్రన్ ధోబి ఘాటును వెంటనే పూర్తి చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో రజకులకు ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని ఆ హామీలను అన్నిటినీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అత్యంత వెనుకబాటులో ఉన్న సేవావృత్తులైన ఇల్లు లేనటువంటి రజకులకు మొదటి ప్రాధాన్యతగా బీసీఏ కోటలో ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.జీవో నెంబర్ 2 ప్రకారం అమలవుతున్నాము ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించినటువంటి విద్యుత్ బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థకు చెల్లించి ఉచిత విద్యుత్ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని కోరారు.ప్రభుత్వం సకాలంలో ఉచిత విద్యుత్ బకాయిలను చెల్లించకపోవడంతో ఇస్త్రీ చేసుకున్న వృత్తిదారులపై అదనపు ఆర్థిక భారం పడుతుందని ఒక్కోవృత్తిదారుడు ఏసిడి బిల్లు ఉచిత విద్యుత్ పథకం ప్రారంభమైన తర్వాత కొద్ది రోజుల నుండి రూ.2000 నుండి రూ.4000 వరకు అంతకు ఎక్కువగా కూడా అదనంగా చెల్లిస్తున్నారని,ప్రభుత్వం విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించకపోవడంతో విద్యుత్ అధికారులు ఇచ్చే బిల్లుల్లో 30 నుండి 60 వేల వరకు బిల్లులు ప్రింట్ ఇవ్వడంతో వృత్తిదారులు ఆందోళన చెందుతున్నారని,ప్రభుత్వం వెంటనే బకాయిలను చెల్లించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.ఇందిరమ్మ పథకంలో బీసీ ఏ కోటలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని,50 సంవత్సరాలు పైబడిన వృత్తిదారులందరికీ పెన్షన్ ఇవ్వాలని,ప్రమాద బీమా వర్తింపజేయాలని,వృత్తి చేసుకుంటూ చనిపోయిన వృత్తిదారులందరికీ 10 లక్షలు ఎక్స్రేషియాచెల్లించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాబోయే బడ్జెట్లో రజక వృత్తిదారుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. రజకులకు ఇచ్చినటువంటి హామీలన్నింటిని అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈసభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వద్దేమాన్ బాలరాజు,వృత్తిదారులు ఆలేటి బాలరాజ్,నమిలే బాలమని,నమిలే కవిత,మంద్రిపల్లి ప్రకాష్, వద్దేమాన్ సత్తయ్య,గాజరాజుల లాలయ్య,వద్దెమాను అశోకు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక అందజేసిన కమిటీ



ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డినీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. పట్టణంలోని పురానిపేట బోయవాడ లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ని కలిసిన కమిటీ సభ్యులు తెలిపారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ విధులపై సంపూర్ణ అవగాహన ఉండాలి

### -సీపీఓ, మ్యాన్ పవర్ అండ్ ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసాచారి
### -పీఓలు, ఏపీఓల శిక్షణ తరగతులు





సిరిసిల్ల, ఫిబ్రవరి11,(తెలంగాణ పత్రిక)నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సీపీఓ, మ్యాన్ పవర్ అండ్ ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసాచారి సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో మంగళవారం మొదటి విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఓ మాట్లాడారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందని తెలిపారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు కొంత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవహరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువులోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి టోకెన్ నెంబర్లు అందించి ఓటింగ్ చేయించాలని ఆదేశించారు. ఈ నెల 26వ తేదీన ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పోలింగ్ సామగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్టు అనుగుణంగా మెటీరియల్ అంతా ఉందా? లేదా సరిచూసుకోవాలని స్పష్టం చేశారు. అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగ్ జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీఓలు తమ పర్యవేక్షణలో ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత పీఓలదేనని స్పష్టం చేశారు. పోలింగ్ అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పీఓలు, ఏపీఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతలపై మాస్టర్ ట్రైనర్లు మహేందర్ రెడ్డి, శ్రీధర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో పీఓలు మొత్తం 42 మంది, ఏపీఓలు 42, ఓపీఓలు 97, మైక్రో అబ్జర్వర్స్ 17 కేటాయించగా, కామన్ పోలింగ్ కేంద్రాలు 07, జనరల్ పోలింగ్ కేంద్రాలు 27 ఏర్పాటు చేయనున్నారు. శిక్షణ తరగతుల్లో డీడబ్ల్యూఓ, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి లక్ష్మీరాజం, పీఓ, ఏపీఓలు, ఓపీఓలు పాల్గొన్నారు.

# హెచ్ ఏ ఎం కింద జిల్లా కేంద్రం నుంచి హైవే రోడ్ల ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

మంగళవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో రోడ్లు లేని గ్రామాలకు బి.టి రోడ్లు వేయించడం, ఉన్న రోడ్లను మరింత అభివృద్ధి పరచేందుకు హైబ్రిడ్ యాన్యూటి మోడల్ ప్రోగ్రాం రూపొందించడం జరిగిందన్నారు.

# జాతీయ సమైక్యత శిబిరంలో మెరిసిన జగిత్యాల మహిళ డిగ్రీ కళాశాల విద్య కుసుమాలు

### -జాతీయ సమైక్యత శిబిరం నర్సాపూర్లో పాల్గొన్న శ్రీయ కుమారి,మనీషా

రాయికల్ ఫిబ్రవరి 11 తెలంగాణ పత్రికప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి),జగిత్యాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు యం.శ్రియా కుమారి బి జెడ్ సి మూడవ సంవత్సరం,ఎస్.మనీష బీకాం, రెండవ సంవత్సరం యువజన క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రాంతీయ సంచాలకులు, హైదరాబాద్, శ్రీ వై ఎన్ కళాశాల, నర్సాపూర్ ,పశ్చిమగోదావరి, ఆంధ్ర ప్రదేశ్ సంయుక్తంగా 03/02/2025 నుండి 09/02/ 2025 వరకు నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేసుకొని వచ్చిన సందర్భంగా ఈరోజు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే. రామకృష్ణ శాలువా,పుష్పగుచ్ఛంతో వాలంటీర్లను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ,జాతీయ సేవా పథకం వ్యక్తిత్వ నిర్మాణ వారధిగా వాలంటీర్ల ప్రతిభను పెంపొందిస్తూ ద్వారా సమాజానికి తన వంతు సేవను అందించేందుకు కృషి చేస్తుందని' తెలియజేశారు. జాతీయ




సమైక్యత శిబిరంలో మెరిసిన జగిత్యాల మహిళ డిగ్రీ కళాశాల విద్య కుసుమాలు శ్రీయ కుమారి, మనీషాలను మరియు దీనికై కృషి చేసిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.జి. శ్రీలత, ఎన్.సంగీతా రాణి ,డి.సుజాత లను అభినందించారు.ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు డా.ప్రమోద్ కుమార్, చంద్రయ్య , డా. వరప్రసాద్, డా. వాసవి, నీరజ, రామచంద్రం, మల్లికార్జున్, జమున తదితర అధ్యాపక బృందం వాలంటీర్లకు అభినందనలు తెలిపారు.

# కళాశాలను సందర్శించిన కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి మంగళవారం ఆకస్మికంగా సందర్శించి కళాశాలలో విద్యార్థులు చదువుకునేందుకు ఉన్న తరగతి గదులు, లైబ్రరీని వసతులను పరిశీలించారు. ఎమ్మెస్సీ కంప్యూటర్స్ మొదటి సంవత్సరం విద్యార్థులతో కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టుపై కొన్ని ప్రశ్నలు వేసి వారి సబ్జెక్ట్ నాలెడ్జిని పరిశీలించారు. విద్యార్థుల కెరీర్లో సాంకేతిక పరిజ్ఞానం చాలా ఉపయోగకరంగా ఉంటుందని అధ్యాపకుల మార్గదర్శకత్వంలో కంప్యూటర్లో అన్ని విభాగాలను శ్రద్ధ చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జీవన్ కుమార్ కళాశాల ఆవరణను చూపించి 325 మంది విద్యార్థినిలు కళాశాలలో చదువుతున్నారని... వారికి క్లాస్ రూమ్ లు సరిపోడం లేదని తెలిపారు. అదనపు తరగతి గదులు, విద్యార్థుల కోసం ఒక హాస్టల్ కావాలని, ఒక సెమినార్ హాల్ కావాలని, కాలేజ్ చుట్టూ అసంపూర్తిగా ఉన్న ప్రహరీ గోడను పూర్తిగా నిర్మించాలని కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్



కళాశాలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం మహిళ డిగ్రీ కళాశాల పరిసరాల్లోని కాలనీలోని గృహాలకు త్రాగునీరు అందించేందుకు అవుసరమైన ట్యాంక్ నిర్మాణానికి కళాశాల ఆవరణ మరియు పక్కనే ఉన్న మియావకి ప్లాంటేషన్ లో స్థలాన్ని పరిశీలించాలని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రీత్ కుమార్ కు సూచించారు.

# మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిల్లల మానసిక ఆరోగ్యం ,ప్రేరణ అనే అంశంపై అవగాహన సదస్సు..

రాయికల్ మండల ఫిబ్రవరి11 (తెలంగాణ ప్రతిక):రాయికల్ పట్టణంలోని ప్రభుత్వం బాలుర ఉన్నత పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడాలో అనే కార్యక్రమాన్ని 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మరియు పిల్లలకు మానసిక ఆరోగ్యము, ప్రేరణ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జగిత్యాల ప్రాజెక్ట్ సిడిపిఓ మమత మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉంటూ భారత దేశ ప్రగతికి రథచక్రాలుగా మారాలని వారి అభివృద్ధి తో పాటు సమాజ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. అదేవిధంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇంచార్జీ సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో పిల్లలు అనేక రకాల ఆకర్షణలకి ముఖ్యంగా మొబైల్,ఫోన్,డ్రగ్స్, మరియు ప్రేమ అనే అంశాలకు ఆకర్షితులు కావద్దని, అదే వారి బంగారు భవిష్యత్తుకు ఆటంకం కలిగించుకుంటున్నారని వాటి నుంచి బయటపడి ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని ఎన్ని రకాల అవంతరాలు వచ్చినా ఆకర్షణలు వచ్చినా లోను కాకుండా మానసిక ధైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు అదేవిధంగా మహిళ సాధికారత నుండి స్వప్న మాట్లాడుతూ నేటి సమాజంలో ఇప్పటి కి వయసు నిండకుండా వివాహాలు చేస్తున్నారని బాల్య



వివాహాల రూపంలో బాలికల యొక్క హక్కులకు భంగం కలుగుతుందని వారు 23 సంవత్సరాల వచ్చేంత వరకి లేదా ఒక వృత్తిలో పడేంత వరకి వివాహం చేసుకోరాదని సూచించారు. అలాగే తేజస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న సఖి కేంద్రం కౌన్సిలర్ గౌతమి మాట్లాడుతూ పిల్లలు ఒక లక్ష ఏర్పాటు చేసుకొని భవిష్యత్తులో ఆ లక్ష్యాన్ని చేరుకునే విధంగా వారు ముందుకు వెళ్లాలని అలాగే సఖి అందించే సేవలు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పద్మావతి, సువర్ణ మరియు ప్రధానోఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# మినీ మేడారం జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి

### -జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి11 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ఈనెల 12 బుధవారం నుండి ప్రారంభం కానున్న మినీ మేడారం జాతరకు అన్ని ప్రత్యేక ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని, అమ్మవార్లనుదర్శించుకునేందుకు వచ్చే భక్తులు జిల్లా అధికారుల సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.ఎస్.తాడువాయి మండలం మేడారంలో జరుగనున్న మినీ మేడారం జాతరను పురస్కరించుకొని గత పక్షం రోజుల నుండి పారిశుద్ధ పనులను చేపట్టడం జరిగిందని, ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో భక్తులు జంపన్న వాగులో పుణ్య స్థానాలు ఆచరించడానికి నల్లాలు ఏర్పాటు చేయడం మహిళలు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులను ఏర్పాటు చేశామని అన్నారు. జాతరలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీసు సిబ్బందిని నియమించడం జరిగిందని, గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద భక్తులు ఎలాంటి ఇబ్బందుల గురికాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని వివరించారు. ఏటూరు నాగారం మండలం కొండాయి, ఐలాపూర్




గ్రామాలలో జరుగనున్న మినీ మేడారం జాతరకు సైతం ఏర్పాట్లు పూర్తి చేయడంతో పాటు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చిన్న బోయిన పల్లి గ్రామం నుండి కొండాయి వరకు, తాడ్వాయి, ఊరటం గ్రామాల నుండి కొండాయి వరకు భక్తులను తరలించడానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారని తెలిపారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకొని సంతోషంగా తమ గ్రామాలకు చేరుకోవాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా పండిత్ దీన్ దయాల్ వర్ధంతి వేడుకలు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 11)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో ఈ రోజు పండిత్ దీన్ దయాల్, ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా ఈరోజు బోయినిపల్లి మండల శాఖ అధ్యక్షులు ఏడపెల్లి పర్శరాములు, ఆధ్వర్యంలో వారి యొక్క చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది, ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, నాయకులు గంగిపల్లి స్వామి కుమార్, సారంపల్లి రాజు,గంగాధర్ చారీ,, రాజురి కిరణ్,తుమ్మనపెల్లి కిరణ్,లక్ష్మణ్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు,



# బీసీలను నమ్మించి మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్

### -బైరి విశ్వనాథం గౌడ్
### -సర్వాయి పాపన్న మోకు దెబ్బ
### యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 11సమగ్ర కులగణన లో బీసీ లు 46 శాతం ఉన్నట్టుగా సర్వే ఫలితాలు చూపటం పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయని 2014 లో గత ప్రభుత్వం 52 శాతం ఉన్నట్టుగా అధికారికంగా ప్రకటించకున్న సర్వే రిపోర్ట్ గణ%శీ%కాలు చెబుతుంటే 2024 లో 46 శాతం ఉన్నట్టు బీసీ జనాభాను తగ్గించి చూపటం బీసీ లను రాజకీయంగా అణిచివేయలనే కుట్ర జరుగుతోందని గత పది సంవత్సరాల్లో బీసీ జనాభా దాదాపు 5 శాతం పెరిగిందని అగ్రకులాల జనాభా పెరుగకున్న 2 శాతం పెరిగినట్టుగా తప్పుడు సర్వేలు చూపి ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్ కాపాడుకోవడానికి బీసీలను బలిపశువులను చేస్తున్నారని హిందు బీసీలుగా ముస్లిం బీసీలుగా బీసీల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం మానుకోవాలని ఏ మతం లో ఉన్న ఏ కులం లో ఉన్న బీసీలు బీసీలుగానే సర్వే రిపోర్ట్ ఉండాలని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్ రాష్ట ప్రభుత్వపై అగ్రహంవ్యక్తం చేశారు.అలాగే బీసీల్లో గౌడ ఈడిగ శ్రీశయన శెట్టిబలిజ ఉపకులలైన గౌడశెట్టి ఏనుగుటి పటం కులాల్లోని మొత్తం జనాభా దాదాపు 26 లక్షలు ఉంటే 16 లక్షలు ఉన్నట్టు సర్వే రిపోర్ట్ ప్రకటించటం విడ్డురంగా ఉందని విశ్వనాథం గౌడ్ మండి పడ్డారు.ఒక్క గ్రేటర్ హైదరాబాద్ లోనే గౌడ జనాభా దాదాపు 5 లక్షల జనాభా ఉందన్నారు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం రాహుల్ గాంధీ తెలంగాణ ను ఆదర్శంగా తీసుకొని దేశవ్యాప్తంగా బీసీలకు న్యాయం జరిగే విదంగా పోరాడుతుంటే తెలంగాణలో రెడ్ల నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బీసీలను అణిచి వేస్తోందని కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి తప్పుడు రిపోర్ట్ ఇచ్చి అన్యాయం చేస్తోందని విశ్వనాథం గౌడ్ అన్నారు.అసెంబ్లీ ఎలక్షన్ ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు స్థానిక సంస్థల ఎలక్షన్లో 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి కాలయాపన చేసి రిజర్వేషన్ అమలుచేయకుండా హడావిడిగా అసెంబ్లీ ఆమోదం తెలిపి కేంద్రప్రభుత్వం మీద నెట్టి తప్పించుకోవాలని చూస్తోందని ఈ కుట్రను బీసీలు పసిగట్టి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క కుటిల రాజకీయాలను ఎండగట్టాలని విశ్వనాథం గౌడ్ డిమాండ్ చేశారు.మొదటి నుండి కూడా ఆంధ్ర తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రెడ్ల పార్టీగా అవతరించి బీసీలను పాలితులను చేసారని ఇప్పుడు కూడా అదే కుట్ర జరుగుతోందని విశ్వనాథం గౌడ్ మండి పడ్డారు.ఈ విషయంలో రాహుల్ గాంధీ గారు జాతీయ నాయకత్వం ఆలోచించాలన్నారు లేకుంటే తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ నామరూపాలు లేకుండా చేయటానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని ఇప్పటికైనా బీసీ కుల గణన చేపట్టి రిజర్వేషన్ ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని లేకుంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కి బంగ పాటు తప్పదని విశ్వనాథం గౌడ్ హెచ్చరించారు.ఈ పరిణామాలు చూస్తుంటే అగ్రవర్ణ పార్టీల చేతుల్లో అణిచి వేతకు గురవుతున్న బీసీలు రాజకీయంగా బీసీల నాయకత్వంలో కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఉందని విశ్వనాథం గౌడ్ సూచించారు.

# నరసింహ స్వామి కళ్యాణానికి ఎమ్మెల్యేకి ఆహ్వానం

ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల పట్టణంలోని తులసీ నగర్ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నిర్వహించు కళ్యాణానికి హాజరు కావాలని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో అక్రణ ఇసుక రవాణా అరికట్టేందుకు ఎన్ఫోర్స్మెంట్ బృందాలు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 11 వనపర్తి జిల్లాలో అక్రమ ఇసుక వ్యాపారం చేసేవారి పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరించారు.మంగళవారం మధ్యాహ్నం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు, తహసీల్దార్లతో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. జిల్లాలో 12 ఇసుక రీచ్ లు ఉన్నాయని, గృహ నిర్మాణాలు చేపడుతున్న జిల్లా ప్రజలకు మన ఇసుక వాహనం ద్వారా తక్కువ ధరకే ఇసుకను ఇంటివద్దకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. మన ఇసుక వాహనం ద్వారా కాకుండా రీచ్ ల నుండి అక్రమంగా ఇసుక తరలించి జిల్లా ప్రజలకు, ఇతర జిల్లాలకు అధిక ధరకు అక్రమంగా రవాణా చేస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రీచ్ కు ఎన్ఫోర్స్మెంట్ బృందం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తహసిల్దార్, ముగ్గురు పోలీస్ సిబ్బంది ఒక రెవెన్యూ సిబ్బందితో ఎన్ఫోర్స్మెంట్ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ బృందాలు రాత్రి, పగలు చూడకుండా రీచ్ ల పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి యజమాని పై కేస్ బుక్ చేయాల్సిందిగా ఆదేశించారు.ఎన్ఫోర్స్మెంట్ వాట్సాప్ గ్రూప్ పెట్టి అందులో ఆకస్మిక తనిఖీ ఫోటోలు, సమాచారం ఎప్పటికప్పుడు పెట్టాలని సూచించారు. ఎన్ఫోర్స్మెంట్ బృందం ద్వారా ఒక ట్రాక్టర్ పట్టుకుంటే రూ. 500 టిప్పర్ పట్టుకుంటే రూ. 1000 బహుమానంగా ఇస్తానని ప్రకటించారు.ప్రతి మన ఇసుక వాహనానికి జి.పి.ఎస్. ట్రాకింగ్ సిస్టం పెట్టాలని, ఒక ట్రిప్ బుక్ చేసుకొని అంతకు మించి ఇసుక తరలించి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నట్లు తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. అలాంటి



వాహనాలను సైతం సీజ్ చేయాలన్నారు. పెబ్బేరు మండలం రామన్నపేట, వీపనగండ్ల మండలం తుమ్ముంట రీచ్ ల నుండి ఎక్కువగా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు.ప్రతి రీచ్ వద్ద సి.సి. కెమెరాలు, లైట్లు, ప్రచార ఫ్లెక్సీ లు, పెట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ అక్రమ ఇసుక వ్యాపారం పై ఉక్కుపాదం మోపేందుకు పోలీస్ ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు అందాయని, రెవెన్యూ అధికారులతో కలిసికట్టుగా పనిచేసి ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహించి అక్రణ ఇసుక రవాణాను అరికట్టేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. మండల పోలీస్ అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి అక్రమ ఇసుక రవాణాను అరికట్టి జిల్లా రెవెన్యూ పెంచేందుకు కృషి చేయాలని సూచించారు.అదనపు కలక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, డిఎస్పీ వేంకటేశ్వర రావు, ఆర్డీఓ సుబ్రమణ్యం, సి. ఐ లు, స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు, తహశీల్దార్లు, మైనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి

బాల్య వివాహం, చేసుకున్న ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు, బాల్య వివాహాలను ప్రోత్సహించడం, బాలలను పనిలో పెట్టుకుని కార్మికులుగా మార్చడం వంటి చర్యలకు పాల్పడేవారిపై తప్పనిసరిగా కేసు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు.మంగళవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా బాలల సంరక్షణ శాఖ, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ భరోసా అధికారులతో ఎస్పీ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ బాల్య వివాహాలకు సంబంధించిన సంఘటనలు చోటుచేసుకోవడానికి వీల్లేదని ఆదేశించారు. బాల్య వివాహాలకు బాధ్యులైన తల్లిదండ్రులు, బంధువులు, పూజారులు ప్రతి ఒక్కరిపై కేసు నమోదు చేయాలని ఎస్పీ సూచించారు. గత రెండేళ్లలో బాల్య వివాహాలకు సంబంధించిన జాబితా తీసి విచారించి బాధ్యులపై కేసులు నమోదు చేయాలని చెప్పారు. బాల్య వివాహాల నియంత్రణకు గ్రామ స్థాయిలో "గ్రామీణ స్థాయి బాలల సంరక్షణ కమిటీ(వీసీపీసీ), మండల బాలల పరిరక్షణ కమిటీ (ఎం సి పి సి)" ఏర్పాటు చేసి వాటిని బలోపేతం చేయాలన్నారు.



గ్రామాల్లో ప్రతి వారం ప్రత్యేకాధికారులు, కార్యదర్శులతో అంగన్వాడీలు వీసీపీసీ కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు. అన్ని మతాలకు సంబంధించి వివాహాలు జరిపించే పెద్దలను కూడా ఈ సమావేశాలకు ఆహ్వానించాలని చెప్పారు. బాల్య వివాహాలకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చర్యలు ఉంటాయని సమావేశాల్లో అవగాహణ కల్పించాలని ఎస్పీ తెలిపారు.

## ఫెర్టిలిటీ పశువైద్య క్యాంపును సరిశీలించిన ఎమ్మెల్యే జారె



తెలంగాణ పత్రిక దమ్మపేట ఫిబ్రవరి 11 ప్రజాపాలనగండుగులపల్లి పశువైద్యకేంద్రంలో ఫెర్టిలిటీ క్యాంపు ఏర్పాటు చేసి పశువులకు వ్యాపించే సీజనల్ వ్యాధులతో పాటు ఎదకురాని పశువులను గుర్తించి టీకాలు అందించి పాలదిగుబడి సాధించడం కోసం నిర్వహించిన పశువైద్యక్యాంపును స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పరిశీలించి వైద్యులకు పలుసూచనలు చేశారు ముఖ్యంగా ఇటీవల కోళ్లకు ప్రాణాంతక వ్యాధులు వచ్చి మృత్యువాత పడుతున్న తరుణంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ వ్యాధిని నిర్మూలించడానికి మందులు అందుబాటులో ఉంచుతూ తగు చర్యలు తీసుకోవాలని గ్రామాలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు తేజారాణి, శ్యాంబాబు, ప్రశాంత్ , గోపాలమిత్రసభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...అనంతరం వారి క్యాంపు కార్యాలయంలో ప్రజాపాలన నిర్వహించి నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారం దిశగా చర్యలు తీసుకున్నారు..

## ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం...



కోటగిరి (తెలంగాణ పత్రిక) పిబ్రవరి 11. కోటగిరి మండలంలోని యాద్గర్ పూర్ గ్రామంలో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ యొక్క శిబిరానికి మండల కిసాన్ అధ్యక్షుడు ఆనంద్ ప్రారంభించినారు. శిబిరానికి పశు ఘనాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ వారు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. శిబిరంలో గర్భకోశ వ్యాధుల పశువులకు 22 సాధారణ చికిత్స ఐదు నట్టల నివారిణి 20 మొత్తం 47 పశువులకు ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ శిబిరంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ సిహెచ్ సురేష్ 47 పశువులకు వివిధ రకాల పరీక్షలు చేసి వాటికి మందులు పంపిణి చేశారు. ఈ శిబిరంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి సునంద పశు వైద్య సహాయకులు సుధీర్ గౌడ్ గోపాలమిత్ర సూపర్వైజర్ తిరుపతి గోపాల మిత్రులు తుకారాం నాగేష్ రియాజ్ మైత్రి రాజేష్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగాన్ని ప్రతి గడపకు చేర్చాడమే బహుజన సేన ఆర్గనైజేషన్ ఎజెండా






తెలంగాణ పత్రిక.వేములవాడ ఫిబ్రవరి 11 వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి గడపకు రాజ్యాంగం అందించాలనే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ప్రతి ఇంటికి చేర్చాలనే లక్ష్యంగా వారి ఆర్గనైజేషన్ పనిచేస్తుందని, భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను ప్రజలు తెలుసుకోవడం కోసం మరియు రాజ్యాంగం కల్పించిన హక్కులు వినియోగించుకొని బాధ్యతలు నిర్వర్తించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వారి ఆవేదనను వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ కమిటీ మరియు డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు అహర్నిశలు శ్రమించి దేశ ప్రజలకు రక్షణ కవచంగా భారత రాజ్యాంగాన్ని అందించారనే విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేస్తూ నేటి విద్యార్థులే రేపటి దేశ రక్షకులని, దేశ అభివృద్ధిలో యువకుల పాత్ర కీలకమైందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, విద్యార్థులు రాజ్యాంగం పై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శేఖర్, అధ్యాపకులు అశోక్, అంజయ్య, శ్రీనివాసరావు, ప్రధాన ఉపాధ్యాయులు వికృతి లక్ష్మీనారాయణ, గుడిసె మనోజ్ కుమార్, కిశోర్ మూలే, లక్కే సాగర్, జింక శ్రీనివాస్, గుడిసె అరుణ్, జింక శ్రీకాంత్, ముద్రకోల గణేష్, బండి రంజిత్, బండి శ్రీకాంత్, నేదూరి రాజు, అలువాల రాము, నేదూరి శ్రీకాంత్, షోయబ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల క్షేత్ర పర్యటనలో భాగంగా ఎంపీ పీ ఎస్ కలికోట విద్యార్థులు లొంకారామేశ్వర దేవాలయాన్నిసందర్శన...



కథలాపూర్ ఫిబ్రవరి 11(తెలంగాణ ప్రతిక):కథాలాపూర్ మండల కలికోట గ్రామానికి చెందిన విద్యార్థుల క్షేత్ర పర్యటనలో లొంకరామేశ్వర దేవాలయాన్ని సందర్శించలో భాగంగా పిల్లలు ఆడుతూ పాడుతూ ఉత్సాహంగా గడిపారు తదానంతరం పిల్లలందరికీ ఉపాధ్యాయ బృందం బంతి భోజనం ఏర్పాటు చేశారు అంతే కాకుండా దేవాలయం దగ్గర ఆహ్లాదకరమైన వాతావరణం పక్షుల కిలకిల రాగాలతో పిల్లలందరూ ఆనందోత్సవాన్ని పొందారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీ పీ ఎస్ కలికోట ప్రధానోపాధ్యాయురాలు సరూప మేడం, చంద్రశేఖర్, బాలా త్రిపుర సుందరి దేవి, మాధవి పాల్గొన్నారు

## ఇంటర్నేషనల్ కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్స్ సాధించిన 47 మంది స్కూలు విద్యార్థులు



కొడిమ్యాల ఫిబ్రవరి 11.తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామము బరిగే లక్ష్మీరాజం కరాటే కోచ్ గా వివిధ మండలాల్లోని పాఠశాలలోని విద్యార్థులకు కరాటే శిక్షణ నిర్వహిస్తున్నారు. శిక్షణ పొందిన వివిధ మండలాల పాఠశాల విద్యార్థులు కరాటే పోటీల్లో పాల్గొన్నారు. ఫిబ్రవరి 9 ఆదివారం రోజున, హైదరాబాదులో సరూర్నగర్ ఎల్విఆర్ విండోస్ స్టేడియం మైదానంలో జరిగిన ఇంటర్నేషనల్ కరాటే పోటీల్లో,గోల్డ్ మెడల్స్ సాధించిన 47 మంది వివిధ పాఠశాల విద్యార్థులు .నాచుపల్లి గ్రామానికి,చెందిన. విద్యార్థులు. కొడిమ్యాల మోడల్ స్కూల్ విద్యార్థులు 8. మంది , డి సంజన, డి శ్రీజ, ఏ శ్రీ గౌతమి,ఎం శ్రీలేఖ,ఏ శ్రీ శృతిక,ఏ కార్తిక,ఏ అమూల్య, కె అశ్విని, చెప్యాల స్కూల్ విద్యార్థులు 12 మంది ,మల్యాల ఎస్ జి ఆర్.స్కూల్ విద్యార్థులు,17 మంది,తాటి పెల్లి వివేకానంద స్కూల్ విద్యార్థులు 9 మంది, గోల్డ్ మెడల్ హీరో భానుచందర్ చేతుల మీదుగా బహుమతులను అందుకున్నారు, కరాటే కోచ్ బరిగే లక్ష్మీ రాజమ్ తెలిపారు.

## వినియోగదారుల హక్కుల జిల్లా వైస్ ఛైర్మన్గా యాకుబ్ పాషా

ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి11 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:వినియోగదారుల హక్కులు సంస్థ వరంగల్ జిల్లా వైస్ చైర్మన్ గా మహ్మద్ యాఖూబ్ పాషా ని,జిల్లా ప్రధాన కార్యదర్శి గా పెయ్యల శ్రీకాంత్ ని నియమిస్తున్నట్లు సంస్థా రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ ఒక ప్రకటనలో తేలిపారు. హనుమకొండ లో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో ఇద్దరికీ నియమాక పత్రం అందజేసారు. తమ నియమకానికి సహకరించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి...

### - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి11 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తో కలిసి మండల విద్యాశాఖ అధికారులతో పదవ తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధత పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా పదవ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించుట కోసం మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారులు ప్రతిరోజు వారి పరిధిలోని రెండు పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో సంభాషించి చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహించాలని అన్నారు. ప్రతి పాఠశాల వారీగా చదువులో వెనుకబడిన విద్యార్థుల వివరాలు మండల విద్యాశాఖ అధికారుల దగ్గర ఉండాలని మరియు విద్యార్థుల తల్లిదండ్రులతో సమీక్షా సమావేశం నిర్వహించి విద్యార్థుల స్థాయిని తెలిపి మార్చిలో వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులను ఇంటి వద్ద కూడా చదివించుటకు ప్రోత్సహించాలని అన్నారు. ఇప్పటివరకు చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు ఏ చర్యలు తీసుకున్నారో ఎంఈఓ లు పరిశీలించి చదువులో వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకునేలా ప్రోత్సహించాలని అన్నారు.జిల్లా విద్యాశాఖ, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు నుండి అందజేయబడినటువంటి 40 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను ప్రతి ఒక్కరు విధిగా అమలు చేస్తూ ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకి చదువు యొక్క ఆవశ్యకతను తెలుపుతూనే ఒకవేళ ఫెయిల్ అయినంత మాత్రాన విద్యార్థులు ఎలాంటి తొందరపాటు తప్పు నిర్ణయాలు తీసుకోకుండా జీవితం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జీ పాణిని, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఈ సూర్యనారాయణ, ఏ సి జి ఈ అప్పని జయదేవ్, జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వతోముఖ యాగం దర్శించుకున్న టిజిఎస్సిసిడిసి మాజి చేర్మెన్ వైనరోత్తం



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(ఫిబ్రవరి 11)జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంఘం మండలం క్రిష్ణాపూర్ గ్రామంలోని శ్రీదత్త మార్తాండ మందిరం ముక్తాశ్రమంలో సర్వతోముఖ యాగం జరుగుతున్న సందర్భంగా ఈ రోజు టిజిఎస్సిసిడిసి మాజీ చేర్మెన్ వై.నరోత్తం గారు పాల్గొని దర్శనం చేసుకొని ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్ది%శీ%చారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు శంకర్ సూర్యప్రకాష్ జి నర్సింలు బస్వరాజ్ పాటిల్ ఆగమయ్యా సుధాకర్ చెంగల్ జైపాల్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు

## అర్చకులు సిఎస్ రంగరాజన్ పై దాడిని ఖండించిన పాస్టర్స్

### - సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11(తెలంగాణ పత్రిక ) :రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ పై మతం ముసుగులో కొందరు దుండగులు దాడి చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్, సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవరెండ్ డా.జలగం జేమ్స్ లు తెలిపారు.మంగళవారం జిల్లాలోని ఆత్మకూర్(ఎస్ ) మండల కేంద్రంలోని పాస్టర్ రెవరెండ్ తాడంకి కిరణ్ బాబు ఇమ్మానియెల్ ప్రార్థన మందిరంలో జరిగిన సమావేశంలో వారు సంయుక్తంగా మాట్లాడారు.ఇటీవల కాలంలో కొందరు అర్చకులు,ఫాస్టర్స్ పై అనేక మతోన్మాద దాడులు చేస్తున్నారని,ఇది మన దేశ సంస్కృతి కాదన్నారు.మత గురువులు అంతే ఆధ్యాత్మిక బోధనలు అందించే వారని,దేశ క్షేమం,ప్రజల సంక్షేమం కోరుకునే వారు ఆయా మత గురువులన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రకారం మతాలు అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిగత విషయం అయినప్పటికీ,సమాజంలో కొందరు మతోన్మాద ముసుగులో ఇతరులపై దాడి చేయడం అనేది సహించారాని నేరం అన్నారు.రంగరాజన్ పై సుమారు 20 మంది దాడి చేసినట్లు ఇప్పటికే పోలీసులు గుర్తించారని,వారిని త్వరగా పట్టుకొని చట్ట పరంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ.మత సామరస్యాన్ని కాపాడటంలో తెలంగాణ రాష్ట్రం ముందు ఉందని,దాన్ని భ్రష్టు పట్టించే ఎంతటి వారి పైనైనా ఉపేక్షించేది లేకుండా ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ సమావేశంలో ఫాస్టర్స్ పెలోషిప్ గౌరవ సలహాదారులు బొక్క ఏలియా రాజు,పెన్ పహాడ్ మండల అధ్యక్షులు రెవ.జాన్ ప్రకాష్,రెవ.పివి బోయాజ్, రెవ.బానోత్ సుధాకర్,పాస్టర్స్ బొప్పాని అన్వేష్,పుల్లూరు మహేందర్,మల్లేపల్లి ప్రకాష్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణపై జిల్లా అధికారుల సమావేశం...

### - ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 11యాసంగి(రబీ) 2024-25 కు సంబంధించి ధాన్యం సేకరణ గురించిన సన్నాహక సమావేశం రాయగిరిలోని లింగ బసవ గార్డెన్ లో జరిగింది. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధ్యక్షతన జరిగినటువంటి ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ..ఖరీఫ్ పంట కాలంలో ధాన్యం సేకరణ సజావుగా జరిగిందని,అదేవిధంగా రానున్న యాసంగి పంట కాలంలో అధిక దిగుబడి రానున్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఇప్పటినుంచి ధాన్యం సేకరణకు సంబంధించిన సన్నాహాలు చేయాలని సూచించారు.గత సీజన్ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్యలు తల ఎత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఏజెన్సీ అధికారులు మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని, గ్రామస్థాయిలో క్రమ పద్ధతిన దశలవారీగా కోతలు జరిగే టందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. దాని కొరకు హార్వెస్టర్ యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేయమని సూచించారు.జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ రానున్న రబీ సీజన్లో గత సీజన్ కంటే రెట్టింపు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్నందున దానికి తగ్గట్టుగా ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో మరియు మిల్ పాయింట్లలో సరిపడు హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.రానున్న వేసవి దృష్ట్యా కొనుగోలు కేంద్రాల్లో మంచినీటి వసతి మరియు టెంట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు.అదేవిధంగా ఈ సీజన్లో అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి కేంద్రం కు అనువైన ఎగువ ప్రాంతంలో ఉన్న స్థలాన్ని గుర్తించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ఒక్కొక్కరికి 30 చొప్పున టార్పాలిన్లు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ వారికి సూచించారు. జిల్లాలో సుమారు 395 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి వచ్చిన ధాన్యాన్ని క్రమ పద్ధతిలో తగు నాణ్యత పరిమాణాలతో తీసుకోవాలని,అదేవిధంగా కేంద్రం నిర్వహణలో ప్రముఖమైన బుక్ కీపింగ్ ట్యాబ్ ఎంట్రీ విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు.ధాన్యం చెల్లింపుల విషయంలో వెనువెంటనే ఓపిఎంఎస్ లో టాబ్ ఎంట్రీ చేసి రైతులకు 48 గంటల్లో వారి ఖాతాలకు డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచుల నిర్వహణ ముఖ్యమైనందువలన ఆ ప్రక్రియను సరిగా నిర్వహించాలని కోరారు.మిల్లర్ల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండడానికి గాను నాణ్యమైన తూర్పార పట్టిన ధాన్యాన్ని తగినంత తేమశాతంతో కొనుగోలు చేసి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ హరికృష్ణ ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,జిల్లా సహకార అధికారి శ్రీధర్,జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్,జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ, జిల్లా కోపరేటివ్ అధికారి రవీందర్, సహాయ పౌర సరఫరాల అధికారిని రోజా జిల్లాలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, ఇతర అధికారులు హాజరయ్యారు.

# సిసి రోడ్లు అంతా డొల్లే..!?




## నాణ్యత తిలోదాలను పట్టించుకోని బినామీ దారులు..?




**అశ్వారావుపేట ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక):** నియోజకవర్గంలోని గ్రామీణ అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలను విడుదల చేసిన సంగతి అంతర్గా తెలిసిన విషయమే ఇటువంటి రూపాయలను గ్రామాలలోని రోడ్ల నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ తరపు నుండి వినియోగించాలని వాటిని వినియోగించే సందర్భంలో పర్యవేక్షణ కూడా తప్పనిసరిగా తీసుకోవాలంటూ నిబంధనలను సవరి ంపజేసింది ఇటువంటి సందర్భంలో ఎలాంటి అవరోధాలను ఎదుర్కో వద్దని సిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యతను పాటించాలని మెటీరియల్ వినియోగించే సందర్భంలో తప్పనిసరిగా సమ పాళాలను ఉపయో గించాలంటే నిబంధనలు చేసినప్పటికీ కొందరు కాంట్రాక్టర్లు అత్యాశ కు పోయి ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక కొరత లేకపోవడంతో ఎక్కువగా ఇసుకను వాడటం చేయటంతో పోసిన రోజునే పగుళ్లతో దర్శనమిస్తున్న ఘటనలు అశ్వరావుపేట మండలంలోని దెబ్బతో గ్రామంలో చోటుచేసు కుంటున్నాయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని

### నిర్మించిన మరుసటి రోజే పగుళ్లతో దర్శనమిస్తున్న వైనం..?

మహాత్మా గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కోట్ల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసింది.

ఇటువంటి అవకాశాన్ని కొందరు కాంట్రాక్టర్ల అవతారమెత్తి అవగాహన లేకుండా పోయినప్పటికీ సుతారి పనులు పనిచేస్తున్న కూలీలు చేత నిర్మాణాలను చేపట్టడానికి శ్రీకారం చుట్టారు ఇటువంటి సందర్భంలో సిసి రోడ్డు నిర్మాణం జరిగిన మరుసటి రోజుని పగుళ్ళతో దర్శనమివ్వ డంతో మరల వాటిపై ఎక్కువ సిమెంటుతో కలిపిన రంగును పూయ టం మండలంలో చర్చనీయాంశంగా మారింది.

**అవగాహన లేని కొందరు కాంట్రాక్టర్లు అవతారం ఎత్తారంటూ హేతువా..!**

ప్రభుత్వ పనులు అంటే ఎవరికైనా చులకనే అధికారులతో చనువుగా నడుచుకుంటూ ఏజెన్సీ ప్రాంతాల్లో తమకు నచ్చిన రీతిలో ఎలాంటి పనులైనా సరే నిర్మాణాలు చేపడుతూ ఉంటారు కొందరు అవగాహన లేని అవతారమెత్తిన కాంట్రాక్టర్లు నిజానికి సిసి రోడ్లు నిర్మాణం చేపట్టే సందర్భంలో కానీ భవనాలు నిర్మాణం చేపట్టే సందర్భంలో కానీ ఎ టువంటి అవగాహన లేనప్పటికీ కొందరు అంతా తాముకే తెలుసు అన్నట్లుగా వ్యవహరిస్తూ కథ నడిపిస్తుంటారు నిజానికి వారికి ఏమీ తెలియదని అధికారులు కూడా తెలిసినప్పటికీ రాజకీయ బలంతో అధికార యంత్రాంగం మౌనం వహించడమే తప్ప వారిపై చర్యలు తీసుకునే పరిస్థితి కనుమరుగవుతుంది దీనికి కాంట్రాక్టర్ అవతారం ఎత్తిన వ్యక్తులు అవసరమైతే మంత్రి పదవిలో ఉన్న వ్యక్తుల ద్వారా అధికారులపై ఒత్తిడి తీసుకురావడమే ప్రదానాంశం.

**అవగాహన లేని కూలీల తో సిసి రోడ్ల నిర్మాణం..!**

భవన నిర్మాణాలు చేపట్టి కార్మికుల శాతం సిసి రోడ్ల నిర్మాణాలు చేప ట్టాలి కానీ నిర్మాణాలు దిశలో వర్కర్లు రెండు రకాలుగా విభజన చెం దుతూ ఉంటారు 1.మేస్త్రి 2.కూలీలు. మేస్త్రి రోజుకి 1000 రూపాయల




నుండి 1500రూపాయల వరకు చెల్లించాల్సి ఉంటుంది కానీ కూలీలకు మాత్రం 600 రూపాయల నుండి 700 రూపాయల వరకు రోజువారి కూలి ఉంటుంది దీంతో కాంట్రాక్టర్లు మేస్త్రి తో కాకుండా కేవలం కూలీలతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టటం ఓ చర్చనీయాంశంగా మారింది నిజానికి వీరు వల్ల నిర్మాణం చేసిన సిసి రోడ్లు నాణ్యత లోపించటం ఇసుక ఎక్కువగా వాడటం కంకరు తక్కువగా వాడటం నీరు ఎక్కువగా వాడటంతో పనిలో పూర్తిగా నాణ్యత లోపించటం వల్ల తక్కువ కాలంలోనే సిసి రోడ్లు కాలం చెల్లినట్లుగా ఉండటం జరుగుతుందని సాక్షాత్తు గ్రామస్తులే చెబుతున్న మాట !

**అధికారులు లేకుండానే సిసి రోడ్ల నిర్మాణం..**

సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టే సమయంలో కచ్చితంగా ప్రభుత్వ ఉద్యోగి పనిప్రదేశంలోతప్పనిసరిగా ఉండవలసింది కానీ కాంట్రాక్టర్లు ఉద్యోగస్తు లు ఉంటే వాళ్లకి అనుకూలంగా ఉండదని గ్రహించి ముందు గానే అధికారులతో అతి సన్నిహితంగా మెదులుతూ మీరు లేకపోయినా మేము పోసేస్తాములే ! అంటూ ధీమా వ్యక్తం చేయటం తో అధికారుల సైతం సిబ్బంది కొరత ఉండటంతో చేసేదేమీ లేక వెళ్ళలేకపోతున్నట్లు తెలుస్తుంది నిజానికి మండలంలోని పలుచోట్ల సిసి రోడ్లు నిర్మాణాలు చేపట్టటం అధికార యంత్రాంగం ఒకరు లేక ఇద్దరు ఉండటంతో అధికారులు సైతం పని ప్రదేశానికి చేరికోలేకపోతున్నారని తెలుస్తుంది.

**సీసీ రోడ్ల నిర్మాణం మూడు నాళ్ళ ముచ్చటేనా.. !**

కాంగ్రెస్ ప్రభుత్వంలో కొందరు వలసదారులు కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన నిధులను మింగేయటం కోసం కంకణం కట్టుకున్నట్లు తెలుస్తుంది పనుల్లో నాణ్యతను పాటించకుండా వారికి నచ్చిన తీరులో నిర్మాణాలు చేపట్టడంతో కేవలం మూడు నెలలు పూర్తయిననాటికి పగుళ్ళతో ద ర్శనమిస్తున్నాయి. సిసి రోడ్లు దీనికి ప్రధాన కారణం అవగాహన లేని కాంట్రాక్టర్లు పనిచేయని తాపీ కూలీలు అని చెప్పుకోవాలి నిజానికి ఏజెన్సీ ప్రాంతంలో ఈజీగా దొరికే ఇసుకను ఎక్కువగా మిక్సింగ్ చేయడంతో దృఢత్వం పూర్తిగా కోల్పోతుందని అందువలన కేవలం మూడు నాళ్ళ ముచ్చట కింద ఉంటుందని సాక్షాత్తు ఆయా గ్రామస్తులే తెలుపుతున్న మాటలు ఇప్పటికైనా పంచాయతీరాజ్ శాఖ అధికారులు స్పందించి అశ్వరావుపేట మండలంలోని దెబ్బతోగు గ్రామంలో నిర్మిస్తున్న సిసి రోడ్ల బిల్లులను నిలుపుదల చేయాలని (క్వాలిటీ కంట్రోల్) నాణ్యతను దృఢత్వాన్ని గుర్తించాలని కాంట్రాక్టర్ల ఇష్టా రాజ్యానికి స్వస్తి పలకాలని గ్రామస్తులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఇట్టి విషయంపై పంచాయతీ రాజ్ శాఖ డివిజనల్ అధికారి. పులిపాటి శ్రీధర్ బాబు చరవాణి ద్వారా వివరణ కోరగా పంచాయతీరాజ్ శాఖ లో సిబ్బంది కొరత ఉన్న మాట వాస్తవమేనని మండలంలో పలుచోట్ల పనులు జరగటం ఆఫీసులో కేవలం ఒకరు ఇద్దరు తప్ప ఎక్కువగా సిబ్బంది లేకపోవడంతో పని ప్రదేశాలలోకి మేము చేరుకోలా పోతున్నా మని దీనిని కాంట్రాక్టర్లు కొందరు అలుసుగా తీసుకొని పనులలో నాణ్యతలను పాటించకపోవడం మా దృష్టికి వచ్చిందని దీని నివారించే పనిలో ఉన్నామని క్వాలిటీ కంట్రోల్ లో నాణ్యత లోపించిందని తేలితే బిల్లులు సైతం ఆపుతామని తెలపడం జరిగింది...

### గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధికారులు తూ.చా తప్పకుండా

## జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 11:** గ్రామపంచాయతీ ఎన్నికలలో రిటర్నింగ్అధికారులు స్టేజి -1,2అధికారులది కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె ఆదిత్య భవన్లో గ్రామపంచాయతీ ఎన్నికల స్టేజి వన్, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు.ఎన్నికల నిర్వహణలో సొంత నిర్ణయాలను తీసుకోవద్దని, ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారమే విధులు నిర్వర్తిం చాలని ఆమె తెలిపారు. ఎన్నికలలో ఎలాంటి పక్షపాతానికి ,బంధుప్రీతికి తావు లేకుండా పనిచే యాలని, ఒకవేళ ఎన్నికల్లో ఎవరైనా పొరపాట్లు చేసినట్లయితే ఎవరిని ఉపేక్షించడం జరగదని, రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది నేరుగా ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో పనిచేస్తుంటారని, అందువల్ల పూర్తి అ ప్రమత్తంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలు ,నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండే ఉద్యోగులందరూ రాష్ట్ర ఎన్నికల సంఘం, ప్రభుత్వం జారీ చేసే ప్రవర్తనా నియమావళి పరిధిలో ఉంటారని, వీటన్నిటిని తూ.చా తప్పకుండా పాటించి జాగ్రత్తగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని చెప్పారు. నామినేష న్ల పరిశీలన, ఉపసంహరణ తోపాటు,అన్ని అంశాలపట్ల పూర్తి జాగ్ర త్తలు తీసుకోవాలని, ఎలాంటి తప్పులు చేయవద్దని, ఏవైనా సందేహాలు ఉంటేఎన్నికల అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలని ఆమె చెప్పా రు.అంతకుముందు జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల విషయమై 66 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని,రిటర్నింగ్ అధికారులు హ్యాండ్బ్యాక్ ను బాగా చదువుకో వాలని,రిటర్నింగ్ అధికారులు చేయాల్సిన విధులపైచెక్ లిస్టును జాగ్ర త్తగా పరిశీలించాలని ,ఎన్నికల సామాగ్రి మొదలుకొని అన్ని విషయాల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి నామినేషన్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా పంచాయతీఅధికారి వెంక య్య,గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, మాస్టర్ ట్రైనర్ బాలు, తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

## కెసిఆర్ కాలనీలో ప్రజలకు తప్పని తిప్పలు...!





**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక:** తంగళ్ళపల్లి మండలం మండపల్లి కేసీఆర్ కాలనీలో డబుల్ బెడ్ ఇళ్లలో గత సంవత్సర కాలంగా రోడ్ నెంబర్ 3లో మురికి కాలువ నిం డిపోయి దుర్గంధం వెదజల్లడంతో గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడంతో కాలనీవాసులలో నివసించే వారి పరిస్థితి అధ్వానంగా మారింది అలాగే రోడ్ నెంబర్ 11లో వీధిలైట్లు వెలగకపోవడంతో మరియు రోడ్డు నెంబర్ 2లో వీధిదీపాలు సరిగ్గా రావడం లేదు దీనికి తోడు మురికి కాలువ తీయకపోవడంతో దుర్వాసనతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని కాలనీలోని కాలువలు నిండి ఉండడంతో దుర్వాసనతో ప్రజల తీవ్ర ఇబ్బందులు గురవుతున్నరని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన వచ్చి చూ డడం తప్ప అధికారులు పట్టిం చుకున్న పాపాన పోలేదని ఇప్పటికై నా సంబం ధిత అధికారులు స్పంది ంచి మా యొ క్క సమస్యను పరిష్క రించాలని ఈ సంద ర్భంగా కోరుతూ అధికారులు మండపల్లి కేసీఆర్ కాలనీపై దృష్టి పెట్టి స మస్యలు పరిష్కారం చేయగలరని ఎప్ప టికప్పుడు లైట్లు మురు గునీరు నిలువ లేకుండా ఉంచాలని ప్రజల కు ఏ అనారోగ్యాలు కాకుండా ప్రభుత్వ అధికారులు అప్రమత్తమై గ్రామ పంచా యతీసిబ్బంది కాలనీపై పరిపాలన సాగించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

### అంతర్జాతీయ కరాటే పోటీల్లో

## సత్తా చాటిన వేణు



**తెలంగాణ పత్రిక ఖమ్మం ప్రతినిధి/ ఫిబ్రవరి 11:** హైదరాబాద్ లోని ఎల్బీ నగర్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన 4త్ ఇంటర్నేషనల్ ఓపెన్ టూ ఆల్ స్టైల్స్ కరాటే మరియు కుంగ్ ఫు ఛాంపియన్షిప్ 2025 అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్ న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్టియల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో జరిగింది. ఈ టో ర్నమెంట్ను 'న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్' వ్యవస్థాపకుడు మరియు అధ్యక్షుడు పీవీ శ్రీ రాములు నిర్వహించారు. నేపాల్ , భూటాన్ , శ్రీలంకతో పాటు తమిళనాడు, మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల నుండి 3000 మంది విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.ఈ టోర్నమెంట్లో ఖమ్మం జిల్లా సీనియర్ కరాటే మాస్టర్ కరాటే వేణు ఘన విజయం సాధించారు. మరియు తన కుమారుడు అభిషేక్ ఈ కరాటే టోర్నమెంట్ లో పాల్గొని బంగారు పతకం గెలుచుకున్నారు. మీ విజయాలు ఖమ్మం జిల్లాకి గర్వకారణం అని పలువురు కొనియాడారు . కరాటే మాస్టర్ కరాటే వేణు సీనియర్ బ్లాక్ బెల్ట్ కుమిటే విభాగంలో ప్రధమ బహుమతి గోల్డ్ సర్టిఫికెట్ , ఛాంపియన్షిప్ 2025 ను దక్కించుకుని సినీ నటు భానుచందర్ తదితరు చేదు మీదుగా అందుకున్నారు .



# మేనమామల.. మజాకా...

## కోడలి పెళ్లికి రూ.3 కోట్లకు పైగా కట్నం..



**(తెలంగాణ పత్రిక బ్యూరో) రాజస్థాన్ ఫిబ్రవరి11:** పెండ్లి వేడుకలలో మేనమామలు పెట్టే కానుకలను ప్రత్యేకంగా భావిస్తారు.కానీ కోట్ల రూపాయల కట్నాలు పెట్టే మేనమామలు ఉంటారా? వినడానికి ఆ శ్చర్యంగా ఉన్నా, రాజస్థాన్లో ఓయువతి పెళ్లి సందర్భంగా ఆమె మేనమామలు ఏకంగా 3 కోట్ల21 లక్షల రూపాయల విలువైన కాను కలు పెట్టారు. ఆ యువతి, యువతి తల్లిదండ్రులు, పెళ్లికొచ్చిన బం ధువులు ఇదంతా చూసి ఆశ్చర్యంతో నోరెళ్ల బెట్టారు. వివరాల్లోకి వెళితే, రాజస్థాన్లోని నాగౌర్ జిల్లా బుర్ది గ్రామానికి చెందిన ముగ్గురు అన్నదమ్ముళ్లు కలిసి తమ మేనకోడలు సోదరి కూతురి వివాహానికి రూ.3.21 కోట్ల కట్నం ఇచ్చారు.10 ఎకరాల భూమి,30 లక్షల విలువ చేసే స్థలం,41తులాల బంగారం,3 కేజీల వెండి,కొత్త ట్రాక్టర్,ట్రాలీ నిండా ధాన్యంతో పాటు ఒక స్కూటీ ని కూడా కట్నం కింద ఇచ్చారు. వీటితో పాటు రూ. 80 లక్షల నగదు కూడా అప్పజెప్పారు.అంతే కా దు,మేనకోడలి గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఒక వెండి నాణెం ఇచ్చి తమ గొప్ప మనసును చాటుకున్నారు. అయితే, ఇలా చేయడం వారి ఆచారంగా చెబుతున్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## ట్రస్మా అధ్యక్షునిగా పాలకుర్ల వెంకటేశం ఎన్నిక. సన్మానించిన భువనగిరి ఎమ్మెల్యే...



తెలంగాణ పత్రిక వలిగొండ మండలంఫిబ్రవరి 11.మొన్న జరిగిన ట్రస్మా ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన పాలకుర్ల వెంకటేశం ను భువనగిరి ఎమ్మెల్యే కుంభము అనీల్ కుమార్ రెడ్డి గారు అభినందించారు మునుముందు ఉన్నత పదవుల పొందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నూతి రమేష్ రాజు మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సత్తిరెడ్డి, గరిషే రవి, కాసుల వెంకన్న గౌడ్, కనకాల కిష్టయ్య, బాల్ నరసింహ సంజీవరెడ్డి కొండూరు సాయి తదితరులు పాల్గొన్నారు

## ఇక నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

### గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జీడి. సూర్యప్రకాష్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు సర్కిల్ పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి అనుమతులు లేకుండా, ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే పోలీసులు చట్ట ప్రకారం, పిడిపిపి, మైనింగ్ ఆక్ట్ లాంటి కఠిన మయిన సెక్షన్స్ కింద కేసులు పెట్టడం, వాహనాలను కోర్టుకు జప్తు చేస్తామని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా, నిరోధించేందుకు 100 కు డయల్ చేసి పోలీసు వారికీ సమాచారం అందించి, ఇసుక అక్రమ రవాణా నిరోధానికి పోలీసులకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పోలీసు వారి సూచనలకు విరుద్ధంగా ఎవరైనా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని, గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జీడి. సూర్య ప్రకాష్ హెచ్చరించారు.

## మండల వ్యాప్తంగా 5 ఎంపిటిసి స్థానాలలో 13,504 మంది ఓటర్లు



నార్సింగి ఫిబ్రవరి 11 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని ఐదు ఎంపిటిసి స్థానాలలో 6467 మంది పురుషులు ,7037 మంది మహిళల ఓటర్లు ఉన్నారని ఎంపీడీవో ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం ఓటర్లు నార్సింగి 1వ 2883 మంది,నార్సింగి 2వ 2909, శేరిపల్లి 1744, నర్సంపల్లి 2543 జప్తు శివనూరు 3425 ఓటర్లు ఉన్నారని మండల వ్యాప్తంగా ఐదు స్థానాలలో కలిసి 13,504 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. 13న రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై వారి సలహాలు,అభ్యంతరాలు తెలుసుకొని తుది జాబితాను కలెక్టర్, జిల్లా ఎన్నికల విభాగాల అనుమతి కోసం పంపిస్తామని తెలిపారు.

## వైభవోపేతంగా వెంకటేశ్వర కళ్యాణం

నంగునూరు, ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక):ప్రఖ్యాత సెంటిమెంట్ వెంకటేశ్వర ఆలయం లో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లిలోని ప్రఖ్యాత సెంటిమెంట్ వెంకటేశ్వర ఆలయం వార్షికోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ఈ వార్షికోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలతో ఈ కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. మంగళ హారతులతో కుంకుమార్చనలు నిర్వహించారు.



# క్రైమ్ మిర్రర్ డిజిటల్ పేపర్ ముసుగులో అక్రమ వసూళ్ల



## - ప్రధాన నిందితుడు ఆనంద్ కుమార్ అరెస్టు-వివరాలు వెల్లడించిన మిర్యాలగూడ డిఎస్పి కే.రాజశేఖర్ రాజు

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 11:ప్రభుత్వ అధికారులను బెదిరించి అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న క్రై మిర్రర్ రిపోర్టర్ ప్రధాన నిందితున్ని అరెస్ట్ చేసిన నల్గొండ పోలీసులు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మంగళవారం నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు వివరాలు వెల్లడించారు.ప్రభుత్వ అధికారుల పైన తప్పుడు, అబద్ధపు వార్తలు ప్రచురిస్తూ, అనంతరం వారిని బెదిరింపులకు గురి చేస్తూ, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న "క్రైమ్ మిర్రర్ ఈ-న్యూస్ పేపర్" స్టేట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో అయిన నాగుల ఆనంద్ కుమార్ ఆనంద్ ను అరెస్టు చేసిన నల్లగొండ పోలీసులు. మిగతా ఇద్దరు సహ-నేరస్తులయిన, తుప్పరి రఘు మరియు పెరబోయిన ఆంజనేయులు అంజి లను ఇదివరకే మిర్యాలగూడ పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే.క్రైమ్ మిర్రర్ డిజిటల్ పేపర్ కు స్టేట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో అయిన నాగుల ఆనంద్ కుమార్ ఆనంద్, తనకు పరిచయస్తులైన రిపోర్టర్ లు తుప్పరి రఘు, పేరబోయిన ఆంజనేయులు అంజి ల సహకారంతో, ఒక ముఠాగా ఏర్పడి, నల్లగొండ జిల్లాలోను, వికారాబాద్, రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాల్లోనూ, కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులను, వ్యాపారస్తులను లక్ష్యంగా చేసుకొని, అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో, తప్పుడు కల్పిత సమాచారంతో క్రైమ్ మిర్రర్ డిజిటల్ పత్రికలో ప్రచురణలు చేసి, అసత్య ప్రచారం చేసి, వారిని బెదిరించి డబ్బులు సంపాదించినారు. నల్లగొండ జిల్లా హెడ్ క్వార్టర్ లో గల డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసు లో అసిస్టెంట్ స్టాటిస్తికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహించిన ఎస్.సి. (మాదిగ) కులానికి చెందిన కొంపల్లి మత్స్యగిరి, పారా మెడికల్ యూనియన్ లో వారి డిపార్ట్మెంట్ సమస్యల పరిష్కారాలకు చురుకుగా పని చేస్తున్నాడని, అతనిని తమ లక్ష్యంగా ఎంచుకొని,2024 జూలై 27వ తేదీన డీఎంహెచ్వో ఆఫీసు సిబ్బంది పైన, పరోక్షంగా మత్స్యగిరి పైనా అక్రమాలకు పాల్పడుతున్నట్లు అర్థం వచ్చే విధంగా "ప్రభుత్వ ఉద్యోగాల పేరిట నిరుద్యోగులకు కుచ్చు టోపీ" అనే శీర్షికతో తమ క్రైమ్ మిర్రర్ పేపర్ లో ప్రచురించి, సోషల్ మీడియా లో కూడా వైరల్ చేసినారు. అనంతరం సదరు మత్స్యగిరి ని వాట్సాప్ కాల్స్ ద్వారా అతనిని సంప్రదించి, నాలుగు లక్షల రూపాయలు ఇవ్వాలని, లేదంటే అతని పేరు బహిర్గతం చేస్తూ ఇదే విధంగా క్రైమ్ మిర్రర్ డిజిటల్ పేపర్ లో అబద్ధపు స్టోరీలు రాస్తామని, లేదంటే నీ అంతు చూస్తాం అని బెదిరించినారు. బాధితుడు భయపడి, నేను ఎలాంటి తప్పుడు పని చేయలేదు, నన్ను వదిలిపెట్టండి అని వేడుకొన్నప్పటికి, వినకుండా పదేపదే ఫోన్లు చేస్తూ డబ్బులు ఇవ్వాలని వేధించగా. వారి వేధింపుల నుండి తప్పించుకోవడానికి బాధితుడు మత్స్యగిరి 2024 ఆగస్టు ఒకటవ తేదీన యాభై వేల రూపాయలు గూగుల్ పే ద్వారా పంపించడం జరిగింది. అయినప్పటికీ, ఆ డబ్బులు సరిపోవనీ, మళ్ళీ ఫోన్లు చేసి బెదిరించగా, మరొక నలభై వేలు ఇవ్వడం జరిగింది.ఇటీవలే, సదరు నేరస్తులపైన, వారి ఆగడాల గురించి వచ్చిన సమాచారం సోషల్ మీడియాలో చూసి,2025 ఫిబ్రవరి 2 తేదీ నాడు, నల్లగొండ వన్ టౌన్ పోలీసు స్టేషన్ లో తనకు జరిగిన అన్యాయం గురించి సదరు నేరస్తులపైనా ఫిర్యాదు చేయగా వివిధ క్రైమ్ నంబర్ ప్రకారం కేసు నమోదు కాగా నల్లగొండ డి.ఎస్.పి. కె శివరాం రెడ్డి, పరిశోధన చేసి, సాక్ష్యాధారాలు సేకరించి,ప్రధాన నిందితుడు అయిన నాగుల ఆనంద్ కుమార్ ను పట్టుబడి చేసి, అతని వద్ద నుండి, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండు కు పంపినారు.సదరు నేరస్థుడి విచారణలో, మరికొన్ని దురాగతలు వెలుగులోకి వచ్చినాయి. మిగతా ఇద్దరు నేరస్తులను, వీరబాబు, సి.ఐ. మిర్యాలగూడ రూరల్ ను కూడా ఇదే విధంగా వేధించి, భయపెట్టి రెండు లక్షలు డిమాండ్ చేసిన, కేసుకు సంబంధించి, మిర్యాలగూడ టూ టౌన్ లో నమోదు అయిన కేసులో ఇటీవలే అరెస్టు చేసి రిమాండుకు పంపడం జరిగింది.ఈ ముఠా నల్లగొండ జిల్లాలో ఇంకా కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులను వేధించి, భయపెట్టి అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం వున్నది. కొన్ని చోట్ల కేసులు కూడా నమోదు అయి విచారణలో వున్నాయి.నిందితుడు ఆనంద్ కుమార్ ఇదే విధంగా వికారాబాద్, రంగారెడ్డి, కరీంనగర్, ఇంకా పలు జిల్లాల్లో ప్రభుత్వ ఉద్యోగులను బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడ్డాడని తెలుస్తుంది. మొదటి ఇద్దరు నిందితుల అరెస్టు తర్వాత,మిగతా బాధితులు కూడా ఇప్పుడు ఒక్కొక్కరుగా పోలీసు వారిని సంప్రదించి ఫిర్యాదులు చేస్తున్నారు. తదుపరి విచారణలో ఇంకొన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం వున్నది.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు అభినందించారు.

## రంగారాజన్ పై దాడిని ఖండిస్తూ నిరసన దీక్ష

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11(తెలంగాణ పత్రిక ): చిలుకూరు బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీ ఎం వి రంగరాజన్ పై జరిగిన దాడిని ఖండిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు తెలంగాణ అర్చక సమాఖ్య మరియు దేవాలయాల ధార్మిక సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు మాట్లాడుతూ,హిందూ ధర్మపరిరక్షకులైన అర్చకులపైన, సనాతన ధర్మం పైన జరుగుతున్న దాడిని యావత్ హిందూ సమాజం తీవ్రంగా ఖండిస్తున్నదని, సమాజమంతా బాగుండాలని కోరుకొని నిత్యము దైవ ఆరాధనలో ఉండే అర్చకుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన వీర రాఘవరెడ్డిని కఠినంగా శిక్షించాలని కోరారు.మరోమారు ఏ అర్చకుడిపై కానీ ఆలయాలపై గాని దాడి జరగకుండా చూడాలని హెచ్చరిస్తూ తదనుగుణంగా ప్రభుత్వాలు అర్చకులకు ఆలయాలకు భద్రత కల్పించాలని హిందూ ఐక్యవేదిక నాయకులు కోరారు.ఈ నిరసన కార్యక్రమంలోఉమ్మడి నల్గొండ జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షులు వలివేటి వీర భద్ర శర్మ వైష్ణవ సంఘం జిల్లా నాయకులు దరూరి రామానూజా చార్యులు, బ్రాహ్మణ సమాజం అధ్యక్షులు చకిలం రాజేశ్వర్ రావు, హిందూ ఐక్య వేదిక కన్వీనర్లు పర్వతం శ్రీధర్, నాగవెల్లి ప్రభాకర్, గట్ల సోమయ్య, అర్చక స్వాములు, రెంటాల సతీష్, భట్టారం వంశీ కృష్ణ, శ్రీధరా చార్యులు, సంకర్షణాచార్యులు శ్రీహరి ఆచార్యులు, సాగర శర్మ, మరింగంటి శ్రీనివాసా చార్యులు వికాస తరంగిణి, ఆండాళ్ గోష్టి మహిళా భక్తులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల అభివృద్ధి నా ధ్యేయం -స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు





కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక) :ఎమ్మెల్సీ ఎలక్షన్స్ ప్రచారంలో భాగంగా మంగళవారం కరీంనగర్ జిల్లాలో కొత్తపల్లి, గంగాధర మండలా లలో పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు అనంతరం జగిత్యాల జిల్లా కేంద్రంలోని కోర్టు బార్ అసోసియేషన్ లో ప్రచారం నిర్వహించారు. తమ సొంత గ్రామమైన జన్నారం మండలం కలమడుగులో శ్రీశ్రీశ్రీ నర నారాయణ స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయ అర్చకులు నరేంద్ర శర్మ లోకేష్ శర్మ గారి తీర్థప్రసాదాలు స్వీకరించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. కలమడుగులో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంటును ప్రారంభించారు. జన్నారం, మంచిర్యాలలో పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు.

## కుష్టి వ్యాధిపై అవగాహన సదస్సు





తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 11 తంగళ్ళపల్లి మండలం తెలంగాణ ట్రైబల్పి వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ లో కుష్టి వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా డి ఎం హెచ్ ఓ డాక్టర్ రజిత ఆదేశానుసారం డాక్టర్ హాఫీజా మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ ట్రైబల్ వెల్పర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ తంగళ్ళపల్లి లో కుష్టి వ్యాధిపై అవగాహన కల్పించారు స్పర్శ లెప్రసీ అవేర్నెస్ క్యాంపెఈన్ ప్రోగ్రాం కండక్ట్ చేసి విద్యార్థుల చేత టీచర్స్ ల చేత కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు.ఇట్టి కార్యక్రమంలో ప్రోగ్రాంను ఉద్దేశించి డిపిఎమ్ఓ ఈ.దేవ్ సింగ్ మాట్లాడుతూ కుష్టి వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి పూర్తి చికిత్స అందిస్తే పూర్తిగా నయం అవుతుందని అశ్రద్ధచేస్తే అంగవైకల్యం వచ్చే అవకాశం ఉంది కావున చర్మం పై రాగి రంగు మచ్చలు స్పర్శ జ్ఞానం లేని ఎరుపు మచ్చలు ఉంటే మొదటి దశలోనే హాస్పిటల్లో చూపించుకోవాలని అన్నారు దీనికి చికిత్స ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా లభిస్తుందని అన్నారు.ఇట్టి ప్రోగ్రాం లో డాక్టర్ దీప్తి ఆయుష్ మెడికల్ ఆఫీసర్ వైస్ ప్రిన్సిపల్ రెహానా ఇఫ్ఫాత్ హెల్త్ అసిస్టెంట్ సతీష్ కుమార్ ఎన్ ఎం ఆశ వర్కర్లు పాల్గొన్నారు పిహెచ్సి తంగళ్ళపల్లి నందు తంగళ్ళపల్లి ప్రాథమిక ఆసుపత్రి పరిధిలో ఉన్న గ్రామాల నుండి లెప్రసీ సస్పెక్టెడ్ కేసుల నుంచి స్క్రీనింగ్ చేసి మందులు పంపిణీ చేయడం జరిగిందని ప్రజలు ఇటువంటిపై ఏమైనా అనుమానాలు ఉంటే వెంటనే సంబంధిత ఆసుపత్రిలో చూపించుకోవాలని వాటికి సంబంధించి పరీక్షలు చేసి వాటికి సంబంధించిన మందులుఉచితంగా ఇవ్వడానికి ప్రభుత్వ వైద్యశాలలో అందుబాటులో ఉంటాయని ప్రజలందరూ గమనించి తగిన జాగ్రత్తలు పాటించాలి ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఇల్లు కాలిపోయిన కుటుంబానికి సహాయం



మంగపేట,జనవరి 11(తెలంగాణ పత్రిక)మండలంలో తిమ్మంపేట గ్రామంలో నేతకాని కాలనీలో గాందేర్ల సమ్మక్క ఇల్లు సోమవారం అగ్ని ప్రమాదానికి గురై ఇల్లు పూర్తిగా కాలిపోవడం జరిగింది.విషయం తెలుసుకున్న శ్రీ లక్ష్మి నరసింహ దత్త సేవ ట్రస్ట్ చైర్మన్ ఏడు నూతుల ఈశ్వర్ చంద్ శర్మ నాలుగు వెల రుపాయలు సహాయం చేశారు అలాగే నేతకాని కుల సంఘం నాయకులు మంగళవారం గ్రామ కమిటీ అధ్యక్షులు దుర్గం బిక్షపతి ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి అన్ని రకాలుగా అండగా ఉంటామని, వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగింది. సమ్మక్క కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకొని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని నేతకాని కుల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డిగొండ కాంతారావు,జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి రాంబాబు,జిల్లా ఉపాధ్యక్షులు పూసల నరసింహారావు, యువజన విభాగం మండల అధ్యక్షులు రామటంకి సందీప్,జిల్లా సోషల్ మీడియా విభాగం బసారికరి నాగార్జున,మండల నాయకులు దుర్గం శివప్రసాద్,దుర్గం సతీష్,గోమాసు లక్ష్మీనారాయణ, గాంధార్ల సంతోష్ పాల్గొన్నారు.

## బికుమాండ్ల శ్యాంసుందర్ మనవనీ జన్మదిన వేడుక పాల్గొన్న... ఆమనగల్లు మాజీ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాసరెడ్డి

ఆమనగలు ఫిబ్రవరి 11 తెలంగాణ పత్రిక రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్ సి ఏ సి కన్వెన్షన్ హాల్లోని ఆమనగల్ కి చెందిన బికుమాండ్ల సిద్ధార్థ్ కుమారుని మొదటి జన్మ వేడుకల్లో పాల్గొని చిన్నారునికి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన లిఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మంగళపల్లి మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, రిటైర్డ్ టీచర్ చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# అప్పుడే భగభగమంటున్న భానుడు..!

## - ఫిబ్రవరిలోనే భగ్గుమంటున్న ఎండలు..!-శివరాత్రితో చలి శివ శివ అనుకుంటూ చలి వెళ్లిపోతుందని చెబుతారు..!- చలికాలం పూర్తికాకుండానే ఎండలు మండుతున్నాయి..!-ఎప్పుడూ ఇంత తొందరగా ఎండలు ముదరలేదంటున్న పెద్దలు..!

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 11, (తెలంగాణ పత్రిక): శీతాకాలం ముగియనేలేదు.. అప్పుడే భానుడు భగభగమని మండుతున్నాడు.. ఫిబ్రవరిలోనే భగ్గుమంటున్న ఎండలకు ప్రజలు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. శివరాత్రి పండగతో చలి శివ శివ అనుకుంటూ వెళ్ళిపోతుందని పెద్దలు చెబుతారు. కానీ చలికాలం పూర్తి కాకుండానే ఎండలు మండిపోతున్నాయి. మునుపెన్నడూ ఇంత తొందరగా ఎండలు ముదరలేదని పెద్దలు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఫిబ్రవరిలో ఇప్పటికే అత్యధిక ఉష్ణోగ్రతలు మూడు నాలుగు డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలియజేస్తున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి వేసవిలో ఎండలు కొంచెం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని చెబుతున్నారు. తూర్పు ఆగ్నేయ గాలులతో ఎండలు పెరుగుతున్నాయని వారు చెప్తున్నారు. మరో వైపు కర్బన ఉద్గారాలు, పట్టణీకరణ, అడవులు తగ్గడం వంటివి దీనికి ప్రధాన కారణం అని పేర్కొంటున్నారు. ఫిబ్రవరి సగం నెల కూడా పూర్తి కాలేదు, అప్పుడే భానుడు తన ప్రతాపం ప్రజలకు చూపిస్తున్నాడు. చలికాలం పూర్తవకుండానే ఎండలు మండిపోతున్నాయి. గత నాలుగు రోజుల నుంచి ఒక్కసారిగా పెరిగిన ఉష్ణోగ్రతలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలలో 33 నుంచి 37 డిగ్రీల వరకు నమోదవుతున్న టెంపరేచర్ లు ప్రజల్ని టెన్షన్ పెడుతున్నాయి. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే ఇక ముందు ముందు ఎండల తీవ్రత ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే రాత్రి ఉక్కపోత పగలు ఎండతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. కాగా ఫిబ్రవరి



చివరి నుంచి ఎండలు మరింత పెరుగుతాయని వాతావరణ శాఖ నివేదికలల్లో వెల్లడిస్తున్నారు. ప్రతి సంవత్సరం మార్చి ఏప్రిల్ నెలల్లో ఎండలు పెరుగుతాయి ఈ విషయం అందరికీ తెలిసిందే. ప్రస్తుతం ఫిబ్రవరిలో తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే అత్యధిక ఉష్ణోగ్రతలు మూడు నాలుగు డిగ్రీలు అధికంగా నమోదు అవుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు స్పష్టం చేస్తున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం వేసవిలో ఎండలు కొంచెం అధికంగా ఉండే అవకాశం ఉందని వారు పేర్కొంటూనే, తూర్పు ఆగ్నేయదారులతో ఎండలు పెరుగుతున్నాయని చెప్తున్నారు. ఏదేమైనా ప్రజలు ఎండకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసర పనులు ఉంటేనే బయటకు తగిన జాగ్రత్తలు తీసుకొని వెళ్లడం మంచిదని ఆరోగ్య నిపునులు చెబుతున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పకడ్బందీగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 11:– మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ కార్యాలయంలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విధులు, నిబంధనలు తదితర అంశాలపై ఎన్నికల అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. మాస్టర్ ట్రైనర్లు ఎన్. రవి, లింబాద్రి ఎన్నికల ముందు, ఎన్నికల పోలింగ్, ఎన్నికల తర్వాత నిర్వహించవలసిన విధులపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలో ఏర్పాటు చేసిన 31 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రూట్, జోనల్ అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాలలో ర్యాంప్, మరుగుదొడ్లు, విద్యుత్, తదితర వసతులను పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల రోజు ముందు, ఉదయం పది గంటలకు ఎన్నికల విధులు నిర్వహించు అధికారులు నిర్ణీత ప్రదేశానికి చేరుకొని తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రిని సరి చేసుకోవాలి అన్నారు. పేపర్ సామాగ్రిలో ముద్రణ లోపం, చిరిగిపోయిట్లు



ఉన్న వాటిని తిరిగి వెనక్కి ఇచ్చి, వేరే సామాగ్రిని తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాల పోస్టర్లు, ఓటర్లకు అవగాహన కల్పించేలా పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 14 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదానిని ఓటర్లు ఓటు వేయడానికి తమ వెంట తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించగానే ఓటరు వివరాలను సరిపోల్చి, ఎడమచేతి చూపుడు వేలుకు సిరాను పూయాలన్నారు. దివ్యాంగ ఓటర్లకు సంబంధించి, 18 సంవత్సరాల నిండిన వారిని సహాయకులుగా ఓటు వేయడానికి అనుమతించాలన్నారు. వీరికి సాధారణానికి భిన్నంగా కుడి చేతి చూపుడు వేలుకి సిరాను రాయలన్నారు. వీరి నుంచి సంబంధిత ధృవీకరణను తీసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రారంభం కాగానే ప్రతి రెండు గంటలకు ఒకసారి నమోదైన ఓటింగ్ వివరాలను పైఅధికారులకు అందజేయాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే సామాగ్రిని జాగ్రత్తగా నిర్దేశిత ప్రదేశాలకు చేర్చాలన్నారు. అధికారులు ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించి, ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం అధికారుల సందేహాలను మాస్టర్ ట్రైనర్ లు నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), కిషోర్ కుమార్, నిర్మల్, భైంసాల ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డిలు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బోనాల జాతర కు ముహూర్తం ఫిక్స్

## 23న,చిన్ననాగారం ముత్యాలమ్మ తల్లికి బోనాలు



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 11: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారం మహిమాన్విత శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల జాతరకు ప్రముఖ వాస్తు సిద్ధాంతులు,వేద బ్రాహ్మణులు పోలోజు సోదరుల ద్వయం బ్రహ్మశ్రీ పూర్ణాచారి బ్రహ్మశ్రీ వెంకటేశ్వర చారి మంగళవారం ముహూర్తం ఫిక్స్ చేశారు. గ్రామస్తుల అభిప్రాయాలు పంచాంగ గ్రంథాలతో మేళవించి బోనాల జాతర ఈనెల 23న,ఆదివారం ఖరారు చేశారు.ఏటా అష్టమి,నవమి తిథిల అనంతరం మహాశివరాత్రి ముందువచ్చే ఆది,బుధ వారాలలో ఒకటిని ఎంచుకొని బోనాలు చేసే ఆనవాయితీ అనాదిగా వస్తోంది.ఈ క్రమంలో ఆదివారం రోజు ఎంపిక చేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాయపు జయపాల్ రెడ్డి,వివిధ పార్టీల నాయకులు బైరు వెంకటయ్య గౌడ్,పటేల్ కొమరయ్య గౌడ్,బైరు అశోక్ గౌడ్, కొయ్యడి యాకాంతం గౌడ్,బైరు శ్రీనివాస్ గౌడ్ మునిగంటి కుమార్,సతీష్ చారి, బైరు వేణు గౌడ్,గుండ్ల నర్సయ్య,బొమ్మెర రమేష్ గౌడ్,గండు రమేష్ గౌడ్,చెడుపాక శేఖర్,కమటం రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

# శేరి లింగంపల్లి జోన్ లో బల్దియా కమిషనర్ ఇలంబర్తి పర్యటన..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 11, (తెలంగాణ పత్రిక)శేరిలింగంపల్లి జోన్ పరిధిలో బల్దియా కమీషనర్ ఇలంబర్తి, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ట్రాఫిక్ సి పి జోయస్ డేవిడ్, ప్రాజెక్ట్స్ సిఇ భాస్కర్ రెడ్డి, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, సహా ప్రాజెక్టు విభాగంతో పాటు ఇతర విభాగాల అధికారులతో కలిసి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలోని ఐఐటి జంక్షన్ ,గచ్చిబౌలి జంక్షన్ ,రాడిసన్ జంక్షన్ ల వద్ద చేపట్టనున్న కూడళ్ల అభివృద్ధి సుందరీ కరణ పనులను కమిషనర్ పరిశీలించారు .ఐఐటి జంక్షన్ వద్ద హెచ్ సి టి పథకంలో కొత్తగా నిర్మించబోయే ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను ప్రాజెక్టు విభాగం అధికారులతో సమీక్షించారు. జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కూడళ్ళ అభివృద్ధికి చేపడుతున్న చర్యలను కమిషనర్ కు వివరించారు .ఈ సందర్భంగా బల్దియా కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ కూడళ్ళ సుందరీ కరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు .పెరుగుతున్న ట్రాఫిక్కు అనుగుణంగా కూడళ్లను అభివృద్ధిపరిచి వాహనాలు సులువుగా ముందుకు సాగేలా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలగని రీతిలో పనులను త్వరితగతిన పూర్తి



చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు .ఐఐటి జంక్షన్లో చేపట్టనున్న ఫ్లైఓవర్ ,అండర్ పాస్ నిర్మాణములకై ఆస్తుల సేకరణ ట్రాఫిక్ ఇతర అంశాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు .ఐటి పరిశ్రమలు అధికంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్లో రహదారుల విస్తరణ, కూడళ్ల సుందరీకరణ మరింత సౌకర్యాన్ని కలిగించేలా చూడాలని అధికారులను కమిషనర్ ఇలంబర్తి ఆదేశించారు .ఈ కార్యక్రమంలో పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు..

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

## జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ (ఐపీఎస్) - జిల్లా వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణా జరగకుండా చెక్ పోస్టు ఏర్పాట్లు

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 11:జిల్లాలో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణా చేసిన అక్రమ డంపింగ్ చేసిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అన్నారు.శాలిగౌరారం పోలీస్ స్టేషన్ మండల పరిధిలోని ఇసుక రీచ్ లను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా చేస్తే ఎంతటి వారినైనా రూపేక్షించేది లేదని, అక్రమ రవాణా అక్రమ డంపింగ్ చేసే వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో చెక్ పోస్టు ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఇసుక రవాణా చేయరాదని,ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్లు తెలిస్తే డయల్ 100 గాని సంబంధిత పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించవలసిందిగా పేర్కొన్నారు.



# ఎన్నికల నియమావళీ ప్రకారం విధులు నిర్వహించలి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:–11అధికారులకు దిశా బి “నిర్దేశం” చేసిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు పూర్తిగా ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జరగాలని, అధికారులు స్వంత నిర్ణయాలు తీసుకోరాదని అధికారులకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు దిశా బి “నిర్దేశం” చేసరు.ఆర్మూర్ శివారులోని చేపూ ర్ లోని ఓ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం పంచాయతీ ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు.ఎన్నికల విధులు చట్టబద్ధంగా, జాగ్రత్త తో నామినేషన్ల స్వీకరణ, స్క్రూటి, ఉపసంహరణ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా జరగాలని సూచించారు అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరవాలి.నామినేషన్ల ఉపసంహరణకు ప్రతిపాదకులు వస్తే పూర్తిగా పరిశీలించి బ్యాలెట్ పేపర్లో అభ్యర్థుల పేర్లు అక్షర క్రమంలో ఉండాలనీ వివరించారు.నామినేషన్ల సమాచారాన్ని వెబ్సైట్లో అప్లోడ్ చేసి బ్యాలెట్ పత్రంలో “నోటా” చిహ్నాన్ని తప్పనిసరిగా చేర్చాలని ఎన్నికలు పారదర్శకంగా జరగాలని, జిల్లాకు మంచి పేరు రావాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, డీఎల్పీఓ ఏ.శివకృష్ణ, ఆర్.ఓలు, ఏ.ఆర్.ఓలు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న మద్యం దుకాణాలపై ఫిర్యాదు



సిద్దిపేట, ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక)?: సిద్దిపేట పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న మద్యం దుకాణాల పై మంగళవారం ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) ,ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యూ) ఆధ్వర్యంలో ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పీవైఎల్, పీ.డీ.ఎస్.యూ సంఘాల జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు అనిల్ ,గణేష్ మాట్లాడుతూ సిద్దిపేట పరిధిలో పొన్నాల దాబాల వద్ద టోల్ గేట్ హొటల్ పక్కన రాజీవ్ రహదారికి ఆనుకొనే మద్యం దుకాణం నిర్వహిస్తున్నారని తెలిపారు. దీనివల్ల ఇక్కడ జరిగిన ఎన్నో ప్రమాదాలలో ఎంతోమంది గాయాలపాలయ్యారని అన్నారు. అదే విధంగా సిద్దిపేట ప్రభుత్వ బాలుర పాఠశాల, కళాశాల ఎదుట ఇంకో మద్యం దుకాణం నిర్వహిస్తున్నారని గతంలో దీని పైన ఫిర్యాదు చేసిన లాభం లేదన్నారు. నిబంధనల ప్రకారం విద్యాసంస్థలు,ప్రార్థన మందిరాలు,ప్రభుత్వ కార్యాలయాల పరిసర ప్రాంతాలలో మద్యం దుకాణాలు నిర్వహించకూడదని గుర్తు చేశారు. ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా ఇలాంటి ప్రాంతాలలో మద్యం దుకాణాలకు ఏ విధంగా అనుమతులు ఇస్తారో సమాధానం చెప్పాలన్నారు. తక్షణమే ఈ రెండు ప్రాంతాల్లో ఉన్న మద్యం దుకాణాల అనుమతులను రద్దు చేయాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

# కలెక్టర్ సమక్షంలో జీ.పీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్.

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:–11గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం పోలింగ్ సిబ్బంది మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సమక్షంలో నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీ.సీ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ రెవెన్యూ డివిజన్లలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని 545 గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని 6064 ప్రిసైడింగ్ అధికారులు, 8160 మంది ఓ.పీ.ఓ ల ర్యాండమైజేషన్



జరిపారు. మాస్టర్ ట్రైనర్స్ చే వీరికి పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు.ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ అంకిత్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీపీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గొర్రెల కాపరి తొట్టె మల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

## గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 11యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామం తొట్టె మల్లయ్య గొర్రెల మందపై సోవారం రాత్రివీధికుక్కలు దాడి చేయగా 9 గొర్రెలు చనిపోయినవి.మరికొన్ని గొర్రెలకు తీవ్ర గాయలైనవి.లక్ష రూపాయల ఆర్థిక నష్టం జరిగింది.చనిపోయిన గొర్రెలకు పదివేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇచ్చి గొర్రెల కాపరి తొట్టె మల్లయ్య కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ వీధికుక్కలు గొర్రెల మందలపై దాడి చేసి 9 గొర్రెలను చంపివేశాయని కొన్ని గొర్రెలను గాయపరిచాయని తెలిపారు.చనిపోయిన జీవాలను గ్రామ పంచాయతీ,పశుసంవర్ధకశాఖ అధికారులు రికార్డుల్లో నమోదు చేయాలని,గాయపడిన జీవాలకు పశు సంవర్ధక శాఖ అధికారులు వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ తనకున్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించి చనిపోయిన ఒక్కొక్క గొర్రెకు పదివేల రూపాయల నష్టపరిహారం ఇచ్చి గొర్రెల కాపరులను ఆదుకోవాలని,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గొర్రెల షెడ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.స్థానిక సంస్థల పాలకవర్గం,అధికారులు వీధి కుక్కల నుండి జీవాలు,పశువులను కాపాడుటకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో ప్రవేశపెట్టిన గొర్రెల బీమా పథకం అమలు కావడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర గొర్రెల బీమా పథకాన్ని అమలు చేసేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.రెండవ విడత గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని,50 సంవత్సరాలున్న గొర్లకాపరులు అందరికీ ఆసరా పింఛన్లు ఇవ్వాలని,ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపరులకు పది లక్షల రూపాయల చొప్పున ఎక్స్ యగ్రేషియా ఇవ్వాలని అన్నారు.











## నంబాల గ్రామంలో వైద్య శిబిరం

### అధిక సంఖ్యలో డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ పేషెంట్లు



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 11 దండేపల్లి దండేపల్లి మండలంలోని నంబాల గ్రామంలో మండల వైద్య అధికారులు ఇంటింటా తిరుగుతూ సర్వే చేస్తూ జ్వరం మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. మండల వైద్య అధికారి సతీష్ మాట్లాడుతూ ఇండ్లలో సర్వే చేస్తూ దోమల నివారణ మరియు శానిటైజర్ కొట్టుకోవాలని ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు 90 మంది పేషెంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రమేష్ మడిపలి పోచయ్య కార్యదర్శి గ్రామ సిబ్బంది పాల్గొన్నారు,

## చిన్న కిష్టాపూర్ లో ఉచితంగా రక్త పరీక్షలు



కుకునూరుపల్లి, ఫిబ్రవరి 11,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండలంలోని చిన్న కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించారు. గజ్వేల్ జ్ఞాన సరస్వతి ఒకేషనల్ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెన్న శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ నీల రమేష్, అధ్యాపకులు రమేష్, దశరథ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి హరీష్ రావు



సిద్దిపేట/చిన్నకోడూరు, ఫిబ్రవరి 11, (తెలంగాణ పత్రిక):చిన్నకోడూరు మండలం ఆలీపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కాముని శ్రీనువాస్ సోదరి వివాహం ఇటీవల జరగగా మంగళవారం నూతన వధూవరులను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆశీర్వదించారు. ఆయన వెంట పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## లారీ ప్రమాదం ఒకరు మృతి



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక)మందమర్రి పులిమడుగు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో లారీని ఢీ కొట్టిన లారీ నేషనల్ హైవే వాళ్లు లారీ ట్యాంకర్ తో నేషనల్ హైవే మధ్యలో ఉన్న చెట్లకు నీరు పోస్తున్న క్రమంలో ఎనకాల నుంచి లారీ వచ్చి ఢీకొనడంతో నీళ్లు పోస్తున్న లారీ పక్క రహదారి వైపు ఎగిరి పడింది ఢీ కొట్టిన వాహనదారుడు క్యాబిన్లో కొన ప్రాణం తో చనిపోయాడు నీళ్లు పోస్తున్న వాహనదారుడు గాయాలు పాలయ్యాడు మాదాస్ తిరుపతి ఢీ కొట్టిన వ్యక్తి మృతుడు కనకయ్య వయసు 40 ఊరు కన్నాల' బసంత్ నగర్ నివాసులు గా గుర్తింపు

# విద్యార్థులు పోటీ పరీక్షల్లో తమ ప్రతిభను చాటాలి

## విద్యార్థులు పరీక్షల ద్వారా మానసిక ధైర్యాన్ని పెంపొందించుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు దుర్గరాశి వెంకన్న, వాసిరెడ్డి మురళి, ముస్లిం మైనారిటీ నాయకులు,ఎం డి, రజాక



కొత్తగూడెం కురిమెళ్ళ శంకర్ 11 ఫిబ్రవరి( తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం : విద్యార్థులు పోటీ పరీక్షల్లో తమ ప్రతిభని చాటాలని వారిలో ఉన్న సృజనాత్మకత ను వెలికితీసేందుకు, ప్రతిభా పరీక్షలు ఉపయోగపడతాయని, విద్యార్థులు ప్రతిభా పరీక్షలు ద్వారా మానసిక ధైర్యాన్ని పెంచుకుని ఒత్తిడిని తగ్గించుకోవాలని దుర్గరాసి వెంకన్న వాసిరెడ్డి మురళి మైనారిటీ నాయకులు రజాక్ పిలుపునిచ్చారు. భద్రాది కొత్తగూడెం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి టాలెంట్ టెస్ట్ పేపర్ ఆవిష్కరణ , దుర్గరాసి వెంకన్న, వాసిరెడ్డి మురళి, రజాక్, ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శెట్టి రాహుల్, దస్రు, గోవింద్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఖయ్యూం, లతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా,అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దుర్గరాసి వెంకన్న, వాసిరెడ్డి మురళి, రజాక్, మాట్లాడుతూ దేశం లో మొట్ట మొదటి విద్యార్థి సంఘం, స్వాతంత్ర పోరాటంలో భరతమాత విముక్తి కోసం బ్రిటిష్ వారిపై అలుపెరు గని పోరాటం చేసి భారత దేశ స్వతంత్రంలో ప్రముఖ పాత్ర పోషించి, ఎందరినో అత్యున్నత మేధావులుగా తీర్చిదిద్దిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారమైద్వే యంగా ఏఐఎస్ఎఫ్ పనిచేస్తుందని అన్నారు.విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఏఐఎస్ఎఫ్ చేస్తున్న కృషిని అందరు అభినందించాలని,జిల్లా వ్యాప్తంగా ఉన్న పదవ తరగతి విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ టేలెంట్ టెస్టులో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాహుల్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఖయ్యూం మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనియమన్నారు. ఉద్యమాలతో పాటు విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ లు పెట్టడంతో వారిలో ఉన్న సృజనాత్మకతను పరీక్షల పైన వారికున్న భయాన్ని పోగొట్టేందుకే జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ ను విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫహీమ్ దాదా మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ పదో తరగతి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ను విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పేపర్ను రూపొందించామని ఆయన తెలిపారు. వారి సిలబస్ నుండే 100 మార్కులకు ఆల్ఫాబెట్ రూపంలో అన్ని సబ్జెక్టులు ఈ ప్రశ్న పత్రంలో ఉంటాయని విద్యార్థులకు చాలా ముఖ్యమైన టువంటి ప్రశ్నలను మాత్రమే ఈ పరీక్ష పత్రాల్లో ఇస్తామని విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అయన కోరారు..ఈ కార్యక్రమంలో, శ్రీను, అజిత్, రసూల్, వినయ్, నాగరాజు, షాహిద్,రణధీర్, శివ, హేమంత్,తదితరులు పాల్గొన్నారు...

## జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

### శ్రీ రామాలయం కమిటీ చైర్మెన్- సాతునురి వెంకటేశ్వర్లు





తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 11:మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామం శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా రామాలయం కమిటీ చైర్మెన్ సాతునురి వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లోఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభించగా ముఖ్య అతిథిగా మిర్యాలగూడ రూరల్ ఎస్సై వెంకటేశ్వర్లు ప్రారంభించిన తదుపరి క్రీడాకారులతో కబడ్డీ.. కబడ్డీ అంటూ కబడ్డీ అడారు..క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.చిల్లాపురం గ్రామ కబడ్డీ క్రీడాకారులకు కీర్తిశేషులు మోదాల శ్రీనివాస్ జ్ఞాపకార్థం తల్లిదండ్రులు మోదాల చిన మల్లయ్య పద్మ దంపతులు కబడ్డీ యూనిఫాం అందజేయడం అందజేశారు. కబడ్డీ పోటీల నిర్వహణకు మంత్రాల ప్రతాప్ రెడ్డి రూ 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయగా మొదటి బహుమతి కంచర్ల కోటిరెడ్డి జ్ఞాపకార్థం 20116,రెండో బహుమతి, కప్పల మల్లయ్య జ్ఞాపకార్థం 18116, మూడవ బహుమతి ఏఎస్ఆర్ ద్రోణ స్కూల్ మిర్యాలగూడ 15116, నాలుగవ బహుమతి సూపర్ నా హాస్పిటల్ యాజమాన్యం మిర్యాలగూడ12116, ఐదవ బహుమతి గందె రాము సంతోషి దంపతులు మిర్యాలగూడ 10116, ఆరో బహుమతి జానపాటి నాగలక్ష్మి జ్ఞాపకార్థం 8116 బహుమతుల రూపంలో అందజేయనున్నారు.ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ ఉపాధ్యక్షులు కోట్ల శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి, జానపద శ్రీను, కోశాధికారి మల్లికంటి రేణుబాబు,కబడ్డీ నిర్వాహకులు కంచనపల్లి శ్రీనివాస్, బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ, మోత్కూరు సైదాచారి, కమిటీ సభ్యులు మల్లి కంటి వెంకటేశ్వర్లు, మోదాల బాలయ్య ,నక్కల పెద రామలింగయ్య, రాయారపు రాంబాబ, బూరవత్తుల సైదులు, చిలిపి రెడ్డి లింగారెడ్డి, అనుమల సతీష్, గ్రామస్తులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై సంపూర్ణ అవగాహన ఉండాలి

### -జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు శృతి





పినపాక నియోజకవర్గ ప్రతినిధి,,, పిబ్రవరి 11,,తెలంగాణ పత్రిక మనిషిని బలహీనపరిచి మరణానికి దగ్గర చేసే క్షయ వ్యాధి(టీబీ)పై సంపూర్ణ అవగాహన ఉంటేనే దాని నుండి రక్షణ పొందవచ్చని జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు శృతి తెలియజేశారు.

మంగళవారం మండల పరిధిలోని జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జానంపేట గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు ఈ సందర్భంగా డాక్టర్స్ శృతి మాట్లాడుతూ ఈ వ్యాధి బారినపడితే ఊపిరితిత్తులు చెడిపోయి ఆయాసం, దగ్గు, తరచూ జ్వరం రావటంతో పాటు బరువు తగ్గిపోయి రోగనిరోధకశక్తి క్షీణిస్తుందన్నారు.

వ్యాధి ముదరక ముందే తగిన చికిత్స తీసుకుంటే దీని నుంచి ఉపశమనం పొందవచ్చునని అవగాహన కల్పించారు. క్షయ వ్యాధిని కట్టడి చేయకపోవటానికి ప్రధాన కారణం వ్యాధిగ్రస్థుల నిర్లక్ష్యము, అవగాహన లేమి కనిపిస్తుందన్నారు.

టీబీ లక్షణాలు గుర్తించిన వెంటనే పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తే ఆదిలోనే నివారించటానికి వీలుంటుందని అయితే చాలామంది అలసత్వం వహించటం వల్ల వ్యాధి తీవ్రత పెరిగి ప్రాణాంతకంగా మారుతోందని వివరించారు. వ్యాధి తీవ్రంగా మారితే తప్ప తమ విభాగానికి రావడం లేదని, మరికొందరు చికిత్స మొదలుపెట్టి మధ్యలోనే ఆపేయటంతో వ్యాధి పూర్తిగా నయం కావటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నక్క రమాదేవి నియామకం



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి ఫిబ్రవరి 11 సూర్యాపేట జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నేరేడుచర్ల మండల కేంద్రానికి చెందిన నక్క రమాదేవి నీ నియమిస్తూ సూర్యాపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ మంగళవారం సూర్యాపేటలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నక్క రమాదేవి విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వ ప్రవేశపెట్టే పథకాలు పేద మహిళలకు అందేలా కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మాత్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కి కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతికి నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి పట్టణ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి మార్కెట్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చల కూరి ప్రకాష్ మాజీ వైస్ చైర్మన్ అలకసరిత కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## ఎక్సైజ్ స్టేషన్ లో వాహనాల వేలం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గురువారం తేదీ:13.02.2025 రోజున ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరు నందు, వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలకు మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ సమక్షంలో, బహిరంగ వేలం వేయబడుతుంది. ఈ వాహనాలు వివిధ కేసులలో అనగా నల్ల బెల్లం, నాటు సారాయి రవాణా కేసులలో పట్టుబడినటువంటి ద్విచక్ర వాహనాలు కలవు. వేలంలో పాల్గొనదలచిన వారు స్వతహాగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరు నందు ఉంచబడినటువంటి వాహనాలను చూసి, బహిరంగ వేలంలో పాల్గొనగలరు. ద్విచక్ర వాహనాలకు వేలంలో పాల్గొనే వారు 20 వేలు ఈఎండి గా, ఒక్కొక్క వాహనానికి విడివిడిగా, గురువారం ఉదయం 10 గంటల లోపు చెల్లించి వేలంలో పాల్గొనాల్సిందిగా, గూడూరు ఎక్సైజ్ ప్రొహిబిషన్ స్టేషన్ సిఐ. బిక్షపతి తెలిపారు.

## కళ్లలో కారం కొట్టి చోరీకి యత్నించిన మహిళ



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-11 బోధన్ మండలంలోని ఓ మహిళ కళ్లలో కారం కొట్టి గొలుసు చోరీకి యత్నించిన మరో మహిళను స్థానికులు చితకబాదారు. బోధన్ పట్టణంలోని శక్కర్నగర్ కాలనీలో మంగళవారం ఈ ఘటన చోటు చేసుకుంది. కాలనీకి చెందిన స్వప్న ఇంట్లోనే చీరల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తోంది. శోభఅనే మహిళ చీరలు కొనే నెపంతో ఇంట్లోకి వెళ్లింది. కొద్దిసేపు చీరలు కొంటున్నట్లు నమ్మించి వెంట తెచ్చుకున్న కారంపొడిని స్వప్నపై చల్లింది. అనంతరం ఆమె మెడలోని చైన్ లాగేందుకు యత్నించింది. దీంతో స్వప్న కేకలు వేయగా అక్కడే ఉన్న రూ.40వేల నగదుతో పారిపోతుండగా స్థానికులు వెంబడించి పట్టుకున్నారు. దేహశుద్ధి చేసిన అనంతరం పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు.

## వేసవిలో విద్యుత్ సమస్య లేకుండా ముందస్తుగా చర్యలు


### - డీఈ జీవన్ కుమార్, ఏఈ వేణుగోపాల్



పినపాక నియోజకవర్గ ప్రతినిధి,, పిబ్రవరి 11,,తెలంగాణ పత్రిక రానున్న వేసవి దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లుగా విద్యుత్ శాఖ డీఈ జీవన్ కుమార్, ఏఈ వేణుగోపాల్ తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా మంగళవారం పినపాక మండలం లో నూతన ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాటు చేస్తున్నట్లు డీఈ తెలిపారు. దుగినేపల్లి, జానంపేట ఏరియా లో పనులు ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఏడీఏ ఉమారావు, సబ్ ఇంజనీర్ వీరారెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి కి రోడ్డు పనులు వేగవంతం చేయాలని వినతి...

### -నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక ప్రతినిధి లక్ష్మణ్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మల్లంపేట ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నుండి బాచుపల్లి వరకు వెళ్లే రోడ్డు ను హెచ్ఎండిఏ వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ సమన్వయం లోపంతో నిధులు లేక రోడ్డు ను పూర్తిచేయందున స్థానిక ప్రజలు ఇబ్బందులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా ఈరోజు రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు రోడ్డు సమస్య ఉందని మంత్రికి విన్నవించగా వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి వెంకట్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు

# ఆర్టీసీ బాదుడు 14 కిలోమీటర్ దూరానికి 40 రూపాయల టికెట్

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు ఆగ్రహం



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- ఫిబ్రవరి 11 రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నేరేడుచర్ల మిర్యాలగూడ మధ్యన కేవలం 14 కిలోమీటర్ల దూరం ప్రయాణానికి పల్లె వెలుగు బస్సు టికెట్ 40 రూపాయలు వసూలు చేయడం అన్యాయమని నేరేడుచర్ల బీ ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు. నేరేడుచర్ల నుండి 40 కిలోమీటర్ల దూరం ఉన్న కోదాడకు 40 రూపాయల టికెట్ వసూలు చేస్తున్న అదే ఆర్టీసీ నేరేడుచర్ల నుండి మిర్యాలగూడ కు కేవలం 14 కిలోమీటర్ల దూరం ఉన్నప్పటికీ అనాలోచిత నిర్ణయంతో 40 రూపాయలు టికెట్ వసూలు చేస్తూ సాధారణ మధ్యతరగతి ప్రజలను దోచుకుంటుందని అన్నారు. గతంలో మూసి పై వంతెన నిర్మించిన సమయాన టోల్గేట్ ఏర్పాటు చేసి పది రూపాయలు అదనంగా వసూలు చేశారని దాని కాలపరిమితి అయిపోయినదని నేడు రోడ్డు విస్తరణలో అదే ప్లేస్ లోమరో టోల్గేట్ ఏర్పాటు చేశారని అప్పటి నుండి అదనంగా వసూలు చేస్తున్న ఆ పది రూపాయలే ఇప్పుడు వీరు తీసుకుంటే సరిపోయేది అని మరో 10 రూపాయలు వడ్డించడంతో ప్రజలకు మోయలేని భారం ఏర్పడిందని పాలకులు అధికారులు పరిశీలించి పది రూపాయలు ధర తగ్గించాలని కోరారు. లేకపోతే ప్రజా ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. గతంలో మాదిరిగా టోల్ గేట్ కు 20 కిలోమీటర్ల పరిధిలో నివసిస్తున్న ప్రజల వాహనాలకు ఎటువంటి టోల్ ఫీస్ వసూలు చేయకూడదని అన్నారు.

# రేషన్ డీలర్లు అందరూ ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి-సివిల్ సప్లై







నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 11:- మంగళవారం జిల్లాలోని పలు రేషన్ దుకాణాలలో పౌర సరఫరాల అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. లక్షణచందా, ఖానాపూర్, సోన్, నిర్మల్ గ్రామీణ మండలలాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. నిర్ణిత సమయాల్లో రేషన్ దుకాణాలను తప్పనిసరిగా తెరిచి ఉంచాలన్నారు. పేదలకు సమయానికి రేషన్ బియ్యాన్ని అందించాలన్నారు. అన్ని రకాల బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని రేషన్ డీలర్లపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు. అన్ని రేషన్ దుకాణాల పరిసరాల్లో పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. ఈ తనిఖీలలో టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ శ్రీధర్ రెడ్డి, అధికారులు శేఖర్ రెడ్డి, లక్ష్మయ్య, శ్రీనివాస రావు, సుదర్శన్ రెడ్డి, ఎన్ఫోర్స్ మెంట్ డిటీలు కార్తీక్ రెడ్డి, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తను పలకరించే వ్యక్తి మన ఎమ్మెల్యే



( తుంగతుర్తి నియోజకవర్గ ప్రతినిధి : షేక్ జానీ.తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 11.)లి దళిత ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేయడం అగ్రకుల నాయకులకుతుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి నేటి వరకు ప్రతి గ్రామ గ్రామీణ గడపగడపకు తిరిగి నాయకులను కార్యకర్తలను పలకరించి వారి అభివృద్ధిలో భాగస్వామ్యం వ్యక్తి మన ఎమ్మెల్యే మందుల సామేల్ అని%ఎ% తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ.తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఉన్నప్పటికీ ఆయన సంప్రదించకుండానే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ అగ్రకుల నాయకుల ఆదరాభిమానుల కోసం నియోజకవర్గ కోసం అహర్నిశలు కష్టపడుతూ పనిచేస్తున్న ఎమ్మెల్యే పై ఉన్నది లేనట్టుగా చెప్పి వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న పెద్ద నాయకులకు ఎమ్మెల్యే పై తప్పుడు సమాచారం ఇచ్చుకుంటూ దొంగచాటుగా పదవులు తెచ్చుకోవడమే కాకుండా ఎమ్మెల్యే పే అనుచిత వ్యాఖ్యలు చేయడం అర్ధరహితమన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసే వ్యక్తులకు పార్టీ పదవులను స్థానిక ఎమ్మెల్యే అందించడం జరుగుతుందని, అది తెలియకుండానే నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెత్తానం చెల్లదని ఆయన సంతకం చెల్లదని పిచ్చిపిచ్చి వ్యాఖ్యలు చేస్తూ దళిత ఎమ్మెల్యే పై విషం చిమ్ముతున్నారని అన్నారు. అలాంటిది పార్టీ గీత దాటి ఎమ్మెల్యే పై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్న వ్యక్తులకు క్రమశిక్షణ చర్యలు వర్తించావ అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ నాయకులు సౌమ్యుడు అయినా సామెల్ కు కాంగ్రెస్ అధిష్టానం టికెట్ ఇచ్చి గౌరవించగా ఎన్నికల రణరంగంలో తుంగతుర్తి నియోజకవర్గంలో 52,000 భారీ మెజార్టీతో ఈ ప్రాంత ప్రజలు పట్టం కట్టారని గుర్తు చేశారు. అక్రమ సంపాదనలకు అలవాటు పడి కొద్ది మంది ఎమ్మెల్యే పై చేస్తున్న ఆరోపణలు ఇకనైనా మానుకోకుంటే యావత్ దళిత జాతి తరపున తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మారగాని వెంకటయ్య, జిల్లా నాయకులు దాసరి శ్రీను,సీనియర్ నాయకులు కలకోట్ల మల్లేష్, గుగులోతు రవి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన గిరిజనులకు పథకాలు



భద్రాచలం, : అర్హులైన ప్రతీ గిరిజన కుటుంబానికి ఐటీడీఏ ద్వారా ప్రభుత్వ పథకాలు అందిస్తామని, వాటిని సద్వినియోగం చేసుకొని గిరిజనులు ఆర్థికాభివృద్ధి సాధించాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఆదివాసీ గిరిజనుల నుంచి పీవో అర్జీలు స్వీకరించారు. తన పరిధిలోని వాటిని పరిష్కరించి, మిగిలిన వాటిని పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు పంపించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ గిరిజన కుటుంబాలకు జీవనోపాధి పెంపొందించేందుకు యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పోడు భూములు, వ్యక్తిగత సమస్యలు, స్వయం ఉపాధి పథకాలకు రుణాలు, పట్టా భూములకు రైతుబంధు, జీవనోపాధి పెంపొందించేందుకు ఆర్థిక సాయం వంటి అంశాలపై అర్జీలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, ఏవో సున్నం రాంబాబు, డీడీ మణెమ్మ, ఈఈ చంద్రశేఖర్, ఎస్‌డీసీ రవీంద్రనాథ్, ఎస్‌వో ఉదయ్‌భాస్కర్, ఏపీవో పవర్ వేణు, ఆర్‌వోఎఫ్‌ఆర్ డీటీ లక్ష్మీనారాయణ, ఉద్యాన అధికారి ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఐటీడీఏలోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో ఉమ్మడి జిల్లా పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు బుధవారం జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు పీవో రాహుల్ తెలిపారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ గిరిజన కుటుంబాలకు జీవనోపాధి పెంపొందించేందుకు యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పోడు భూములు, వ్యక్తిగత సమస్యలు, స్వయం ఉపాధి పథకాలకు రుణాలు, పట్టా భూములకు రైతుబంధు, జీవనోపాధి పెంపొందించేందుకు ఆర్థిక సాయం వంటి అంశాలపై అర్జీలు వచ్చినట్లు తెలిపారు. 12న ఉదయం 9 గంటలకు అభ్యర్థులు తమ విద్యార్హత పత్రాలతోపాటు ఆధార్, కుల ధ్రువీకరణ జిరాక్స్‌లతో హాజరుకావాలని సూచించారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ, డిప్లొమో ఇన్ ఫార్మసీ, డిప్లొమో, పీజీ, బీటెక్ తదితర విద్యార్హతలు కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 8179925586, 6302608095 నంబర్లలో సంప్రదించాలని పీవో కోరారు.

# మాదిగ అమరుల కుటుంబాలను, ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- డాక్టర్ పిడమర్తి రవి- 9% రిజర్వేషన్ మాదిగల కేటాయించడానికి పూర్తిగా స్వాగతిస్తున్నాం.- భవిష్యత్తులో 12% రిజర్వేషన్ కోసం కార్యచరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకోవాలని విజ్ఞప్తి.- జిల్లా నాయకులు గుంటి ప్రవీణ్ కుమార్ ఆద్వర్యంలో పత్రిక సమావేశం-జిల్లా నాయకులతో కలిసి సంబురాలు నిర్వహించిన మాజీ కార్పోరేషన్ చైర్మెన్ పిడమర్తి రవి**




రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 11, తెలంగాణ పత్రిక..తెలంగాణ రాష్ట్రంలో సుదీర్ఘంగా సాగిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల కుటుంబాలను, మాదిగ ఉద్యమకారులను ఆదుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాదిగ నాయకులు గుంటి ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పిడమర్తి రవి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మాదిగ అమరవీరుల కుటుంబాలకు భారీగా ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఇద్దరమ్మాయిలు 250 గజాల ఇంటి స్థలం ఇతర సంక్షేమ పథకాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. మాదిగ అమరవీరుల గురించి ఉద్యమకారుల గురించి వారి సంక్షేమం గురించి కృష్ణ మాదిగ కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అడిగే దమ్ము లేదని అన్నారు.మూడు దశాబ్దాలకు పైన జరిగిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముగింపు పలికిందని మాదిగలు అంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన వెంట ఉంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చరిత్ర ఆత్మకమైన ఎస్సీ వర్గీకరణ అమలు రాష్ట్రంలో మాదిగలకు వారి వాటా దక్కే విధంగా ఉన్నదని అన్నారు 9% రిజర్వేషన్ మాదిగల కేటాయించడానికి పూర్తిగా స్వాగతిస్తున్నామని భవిష్యత్తులో 12% రిజర్వేషన్ కోసం కార్యచరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద గండు శ్రీధర్ జన్మదిన వేడుకలు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ రవి, గుంటి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు మహమ్మద్ నజీరుద్దీన్, శ్రీనివాస్ యాదవ్, పెద్ద గండు శ్రీధర్, భాస్కర్, రమేష్, సురేష్, భీమ్ రావు యాదవ్, మన్నే మధు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ నిర్మాణ ప్రక్రియ మహిళా విద్యార్థులదే బాధ్యత.. త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి వెల్లడి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-11 వికసిత్ భారత్ నిర్మాణ ప్రక్రియ దేశ యువతది, ముఖ్యంగా మహిళా విద్యార్థుల పైనే ఉందని త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. మంగళవారం నగరంలో పర్యటించిన ఆయన కంటేశ్వర్ లోని ఉమెన్స్ మహిళా కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ సి సి మహిళా విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని ప్రధాని మోడీ వికసిత్ భారత్ వైపు అడుగులు వేస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్క యువత బాధ్యతగా ఉండి ఈ కార్యక్రమంలో కీలకంగా పని చేయాలన్నారు. సమాజంలో తల్లిదండ్రులకు తమ వారసులు ఐఏఎస్ లు, ఐపీఎస్ లు, ఇతర ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడాలని కోరుకుంటారని వారి కోరిక వాస్తవానికి నిజమే అయినప్పటికీ తమ పిల్లలకు ఏ రంగంలో ఆసక్తి ఉందో ఏ విద్య చదువుతారో ఆ విద్యను చదివిస్తే భవిష్యత్తులో మంచి ప్రయోజకులుగా తయారవుతారని అన్నారు. అటు కేంద్ర ప్రభుత్వం కూడా మహిళల విద్యపై ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని విద్యార్థులే ఓ మినీ సబ్జెక్టును తయారు చేసేలా మారగలుగుతారని అన్నారు. ఉమెన్స్ కళాశాల అనేది మహిళల విద్యార్థుల ఉన్నతి కోసమే నిర్మించిన కళాశాల అని ఎంతో చారిత్రాత్మక పురాతనమైన కళాశాల ఈ కళాశాల అని అన్నారు. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు ఎంతో ఉన్నతమైన స్థాయిలో ఎదిగారని కొనియాడారు. మహిళా విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. అనంతరం ఉమెన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు గవర్నర్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి ఉమెన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, సెక్రెటరీ కృపాకర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ పద్మనాభరెడ్డి, ప్రిన్సిపల్ భారతి తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- ఫిబ్రవరి 11:అన్నం బోట్ల ఫణి కుమార్ శర్మ ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. ప్రతినిత్యం దైవ సేవలో పాల్గొంటూ సర్వేజనా సుఖినోభవంతు అని ఆశీర్వదించే అర్చకుల మీద హింస పూరితంగా దాడి చేయటం హేయమైన చర్యగా యావత్ అర్చక లోకం ఖండిస్తున్నట్లు ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నం బోట్ల ఫణి కుమార్ శర్మ తెలిపారు నిత్యం చిలుకూరు బాలాజీ దేవాలయంలో ప్రధాన అర్చకులుగా విశేష సేవలు అందిస్తూ దైవ సేవతో పాటు అర్చకుల సంక్షేమం కొరకు హిందూ ధర్మం కొరకు మన సంస్కృతి సాంప్రదాయాలు ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు కృషి చేస్తున్న రంగరాజన్ పైన దాడి చేయడం దురదృష్టకరమని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిందితులను కఠినంగా శిక్షించాలని ఫణి కుమార్ శర్మ డిమాండ్ చేశారు.

# కాలువల్లో పరుగులు... కాళేశ్వర జలాలు

**- కాల్వల వద్ద ఆనందంతో పరవశించిన మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు..- కాలువ వెంట నడుచుకుంటూ- రైతులతో సెల్ఫీలు, ముచ్చట్లు..!- రైతులకు మద్దతు ధర ప్రభుత్వం కల్పించాలని డిమాండ్**



సిద్దిపేట/చిన్నకోడూరు, ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలో రంగనాయక సాగర్ కాలువను మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పర్యటించారు. మంగళవారం కాలువలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను చూసి సంతోషించారు. మండలంలోని సలేంద్రి గ్రామంలో రైతులకు సాగునీరు అందడంపై హర్షం వ్యక్తం చేస్తూ, కాలువ పక్కన ఆగి సెల్ఫీ దిగారు. అనంతరం స్థానిక రైతులతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెట్టుపల్లి గ్రామంలోని పొద్దుతిరుగుడు తోటలను సందర్శించి, అక్కడి రైతులతో ముఖాముఖి చర్చించారు. రైతులు మార్కెటింగ్ సమస్యలను, పంటకు సరైన ధర లేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించగా, తక్షణమే ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. సన్‌ఫ్లవర్ పంటకు తగిన మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని హరీష్ రావు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్నారు. రైతుల అవగాహన కోసం పంట వివరాలను ఆన్లైన్‌లో పొందుపరిచి, మార్కెట్ పరిస్థితుల గురించి ముందస్తు సమాచారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సాగునీరు అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించడం వల్లే ఇప్పుడు పంట పొలాలకు గోదావరి జలాలు అందుతున్నాయని చెప్పారు. నిత్యం నీటి కొరతతో తిప్పలు పడగా ఈ ప్రాంతాలు సాగునీటి సౌకర్యంతో పచ్చగా మారాయని, ఇది కెసిఆర్ దూరదృష్టితోనే సాధ్యమైందని హరీష్ రావు గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హరీష్ రావు విమర్శించారు. రైతుల కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తామని, రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు.



## ఊరుకొండ మండలం ఎస్సై ని సత్కరించిన బీజేపీ యువ నాయకులు



ఊరుకొండ ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక)నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండలంలోని పోలీస్ స్టేషన్ లో బదలీ పై బాధ్యతలు చెప్పటిన ఎస్సై కృష్ణదేవకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన బొల్గం దివాకర్ గౌడ్.అలాగే ఊరుకొండ మండల నూతన ఎస్సై కృష్ణదేవతో మండలంలోని శాంతి భద్రతల గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఊరుకొండ మండల బీజేవైఎమ్ సీనియర్ నాయకులు టి అరవింద్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్,అశోక్ తదితరులు ఉన్నారు.

## మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలిగా.. పులి సత్యమ్మ...



( తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 11)తుంగతుర్తి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మండల పరిధిలో గానుబండ గ్రామానికి చెందిన పులి సత్యమ్మ ఎన్నికయ్యారు. ఈమెరకు ఆమెకు సూర్యాపేటలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు వేములకొండ పద్మ. జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావుకు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని మండలంలో అభివృద్ధి చేసేందుకు తను కృషి చేయడంతో పాటు స్థానిక ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానన్నారు గత 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ లో చురుకైన పాత్ర పోషిస్తూ గ్రామంలో నాయకులకు కార్యకర్తలకు అండదండలతో ఐకమత్యంతో పార్టీ బలోపేతం చేస్తామన్నారు రాబోయే గ్రామస్థాయి మండల స్థాయి ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల మహిళా మోర్చా కాంగ్రెస్ ప్రతినిధులు పాల్గొన్నారు. .

## తాళం వేసిన ఇంట్లో చోరీ



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-11 తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ రోడ్డులో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. బైపాస్ రోడ్డులో నివసించే శేఖర్ ఇంటికి తాళం వేసి కుటుంబంతో కలిసి సోమవారం కుంభమేళాకు వెళ్లాడు. దొంగలు ఇంట్లోకి చొరబడి రెండు తులాల బంగారం, రూ. 40 వేల నగదు ఎత్తుకెళ్లారు.

## వివోఎపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం:డిఆర్డివో జయదేవ్ ఆర్య

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 11,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండలం చిన్న కిష్టాపూర్ గ్రామం వివోఎపై వచ్చిన ఫిర్యాదుపై విచారణ జరిపి చర్యలు తీస్కుంటామని డిఆర్డివో జయదేవ్ ఆర్య తెలిపారు. మంగళవారం తెలంగాణ పత్రిక ప్రతినిధితో ఫోన్లో మాట్లాడిన జయదేవ్ ఆర్య డ్వాక్రా సంఘాలలో కమిషన్లు తీసుకున్నట్టు నిరూపితం అయితే ఉపేక్షించబోమని తెలిపారు. మరోవైపు వివోఎపై చర్యలు తీసుకోవాలని చిన్న కిష్టాపూర్ గ్రామ డ్వాక్రా సంఘాల మహిళల నుండి బలమైన వాదన వినిపించడం గమనార్హం. చూడాలి మరి వివోఎపై అధికారులు ఎలాంటి చర్యలు తీస్కుంటారో.

## యువత క్రీడల్లో రాణించాలి -ఎస్ఐ రాజ్ కుమార్

పినపాక, పిబ్రవరి 11(,తెలంగాణ పత్రిక )యువత క్రీడల్లో రాణించాలని ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ సూచించారు. మంగళవారం పినపాక మండల పరిధిలోని తిర్లాపురం గ్రామాన్ని ఆయన పరిశీలించారు. అక్కడ యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. మారుమూల గ్రామాల్లో యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. పోలీస్ శాఖ సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. యువత అసాంఘిక చర్యలకు దూరంగా ఉండాలని, అసాంఘిక శక్తులకు సహకరించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉయ్యాలలో బిడ్డ.. ట్రైనింగ్‌లో తల్లి

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 11 : బిడ్డపై తల్లి ప్రేమ.. కన్న పేగు బంధం ఎంత ఉంటుందో ఇది చూస్తే తెలుస్తుంది.. బిడ్డను లాలించడానికి తల్లి ఏకంగా కలెక్టరేట్‌లో ఉయ్యాల కట్టి ట్రైనింగ్‌కు వెళ్లింది. కొత్తగూడెం కలెక్టరేట్‌లో ఈ అరుదైన దృశ్యం కనిపించింది. ఈ ఫొటో అందరినీ ఆలోచింప చేసింది.కొత్తగూడెం కలెక్టరేట్‌లో మంగళవారం ఏఎన్ఎంలకు శిక్షణ ఏర్పాటు చేశారు. కరకగూడెం ఏఎన్ఎంగా విధులు నిర్వర్తిస్తున్న రేఖ .. ఐదు నెలల బిడ్డను ట్రైనింగ్‌కు తీసుకువచ్చి.. బిడ్డ నిద్రకు రాగానే చీరతో ఊయల కట్టి హెల్త్ ట్రైనింగ్ సెషన్‌కు వెళ్లింది. ఈ దృశ్యం చూసిన వారంతా ఇది కదా తల్లి ప్రేమ అంటే.. అని అంటున్నారు.

# పోలింగ్ విధుల పట్ల అవగాహన ఉండాలి

## అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక): కొత్తగూడెం : ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న జరుగనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఎన్నికల సిబ్బందికి సూచించారు.జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు ఎన్నికల నియమావళిని అనుసరించి, జిల్లా పరిధిలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలకు మొత్తం 74 మందికి ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం మొదటి విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా పీవోలు, ఏపీవోలను ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ భిన్నంగా ఉంటుందన్నారు. ఈ నెల 27న ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నంబర్లు అందించి వారితో ఓటింగ్ జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీవోలు తమ పర్యవేక్షణలోనే ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి వెంకటేశ్వర చారి, ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్,డి ఎల్ ఎం టి పూసపాటి సాయి కృష్ణ, కిరణ్ కుమార్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడిపై

# దాడిని ఖండించిన టీఎస్ఎస్ఓ

### పరామర్శించిన టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్



తెలంగాణ పత్రిక ఎ రంగారెడ్డి జిల్లా బ్యూరోఇటీవల చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సీఎస్. రంగరాజన్ పై జరిగిన దాడిని తెలంగాణ రాష్ట్ర సంస్కృతిక సంఘం (టీఎస్ఎస్ఓ) తీవ్రంగా ఖండించింది. టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్, బాధిత అర్చకుడిని ఆయన నివాసంలో కలుసుకుని పరామర్శించారు. ఆయనతో పాటు రఘు ముదిరాజ్, సుధాకర్, సంపత్ తదితరులు ఉన్నారు.శాంతిభద్రతల క్షీణతపై ఆగ్రహం,ఈ సందర్భంగా లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ,రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి అనే దానికి ఈ దాడి ఒక ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు.దాడి చేసిన వారు ఏ ముసుగులో ఉన్నా, ఏ ఎజెండాతో దారుణానికి ఒడిగట్టినా, వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.అర్చకుల కుటుంబ సభ్యులపై కూడా ఇలాంటి దాడులు జరిగితే, సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి? అని ప్రశ్నించారు. రంగరాజన్ కుటుంబానికి భద్రత - ప్రభుత్వానికి డిమాండ్, చిలుకూరు బాలాజీ ఆలయానికి ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు ఉన్నారు.ఈ దాడిని దేవుడిని అవమానించినట్టే భావించాలన్నారు.టీఎస్ఎస్ఓ ముఖ్య డిమాండ్లు:రంగరాజన్ కుటుంబానికి పూర్తి భద్రత కల్పించాలి. దాడికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి.ప్రభుత్వం తక్షణమే స్పందించి, సముచిత చర్యలు తీసుకోవాలి. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులను ఏమాత్రం ఉపేక్షించకూడదని టీఎస్ఎస్ఓ హెచ్చరించింది.

# ఉర్సులతో పరమత సహనం పెరుగుతుంది



## కాంగ్రెస్ నాయకులు గొంకటి శుక్లవర్ధన్ రెడ్డి




జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(ఫిబ్రవరి 11):జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ పిర్ గైబ్ సాహెబ్ ఆశీస్సులతో లోక కల్యాణం జరిగి ప్రతి ఒక్కరూ సుఖ సంతోషలతో ఉండాలని రైతులందరు పడి పంటలతో కళకళలాడలని వికాస్ సొసైటీ డైరెక్టర్ కాంగ్రెస్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి అన్నారు మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లా శాసనసభ పరిది న్యాల్కల్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ ప్రసిద్ధిగాంచిన హాజ్రత్ పిర్ గైబ్ సాహెబ్ ఉర్సు ఉత్సవాల్లో న్యాల్కల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి హాజరై దర్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొని జియారత్ చేశారు ఈ సందర్భంగా శుక్లవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉర్సులు పరమత సహనానికి ప్రతీక అని ఇలాంటి ఉత్సవాలతో భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపంగా నిలుస్తాయని ప్రజల సుఖ సంతోషాలు కోసం పిర్ గైబ్ సాహెబ్ ఓ వేదిక అవ్వాలని ఆకాంక్షించారు జియారత్ అనంతరం వారికి దర్గా కమిటీ ముతవల్లి యూనిస్‌ఖాన్ అధ్యక్షుడు మొహమ్మద్ మాక్సుద్ అలీ శాలువకప్పి, పుల మలతో ఘనంగా సన్మానించారు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాజీ జడ్పిటిసి భాస్కర్ రెడ్డి పట్టణ నాయకులు గొంకటి శుక్లవర్ధన్ రెడ్డి మాజి వైస్ ఎంపిపి మొహమ్మద్ గౌసోద్దీన్ సీనియర్ నాయకులు మొహమ్మద్ రఫియోద్దీన్ నాయకులు భక్తులు పాల్గొన్నారు


# పోరాటం ఊపిరిగా.. చేయూతే శ్వాసగా-కష్టకాలంలో ఉన్నవారికి ఆపద్బాంధవుడు

### - పలుమార్లు స్థానిక ఎన్నికల్లో ఓటమి.- ప్రజా సమస్యలపై రాజిపడని మనస్తత్వం - కొనఊపిరి వరకు ప్రజలకే తన జీవితం అంకితం అంటున్న కర్నె రవి.



పినపాక, పిబ్రవరి 11(తెలంగాణ పత్రిక )ఆటంకాలు ఎదురైనా వెనుకడుగు వేయలేదు. ఓటమి వెంటాడిన మనోధైర్యం కోల్పోలేదు. నిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ముందుకు సాగుతున్నారు మణుగూరుకు చెందిన అడ్వకేట్ సామాజిక కార్యకర్త కర్నె రవి. పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా గత పది సంవత్సరాల నుండి ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించి, పలువురు నిరుపేదలకు అండగా నిలిచారు. మణుగూరు మండలం లో ఏ ప్రజాప్రతినిధి చేయలేని పనిని మణుగూరు మండలం లోని ప్రయివేటు పాఠశాలల్లో ఏ అధికారం లేకుండానే 86 మంది తల్లిదండ్రులు చనిపోయిన, పిల్లలకు, ఎయిడ్స్ వ్యాది తో బాధపడుతున్న వారి పిల్లలకు, క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారి పిల్లలకు తండ్రి చనిపోయిన నిరుపేద పిల్లలకు స్కూల్ బ్యాగ్, షూస్, ఇచ్చి ఉచితంగా విద్యా అందించే విధంగా కృషి చేశాడు . గొదావరి వరదలు వల్లా ఇళ్లు కూలిపోయాయిన బాధితులకు, కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్లా ఇల్లు కాలిపోయిన బాధితులకు సహాయం అందించడంలో ముందు ఉండి వారిలో మనోధైర్యం నింపాడు అంతే కాకుండా కరోనాలాంటి కష్టకాలంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా, కరోనా బాదితులకు తన వంతుగా సహాయం అందించి





వారిలో మనోధైర్యాన్ని నింపి మానవత్వం చాటుకున్నారు. మణుగూరు మున్సిపాలిటీని గ్రామపంచాయతీ చేసి అన్నారం, రాజుపేట, శివలింగాపురం ఇలా తదితర గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పథకం కల్పించాలని హైకోర్టు ద్వారా న్యాయ పోరాటం చేస్తున్నారు. మున్సిపాలిటీలో పేరుకుపోయిన ఎన్నో సమస్యలపై ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు పలుమార్లు పాదయాత్ర చేసి, అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ గా, వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవిచూసారు. అయినప్పటికీ ఏ మాత్రం రాజీపడకుండా ప్రజాక్షేత్రంలోనే ఉంటూ పోరాటమే తన ఊపిరిగా సాగుతున్నారు కర్నె రవి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసి మరోసారి తన అదృష్టం పరీక్షించుకొనున్నారు. నోటుకు ఓటు తీసుకోకుండా, ప్రజల కోసం పోరాటం చేసే తనను మణుగూరు జడ్పీటీసీ గా గెలిపించాలని రవి విజ్ఞప్తి చేశారు. తాను జడ్పీటీసీ గా గెలిస్తే మణుగూరు మున్సిపాలిటీని పూర్తి గ్రామ పంచాయతీగా మార్చేందుకు కృషి చేసి, వేలమంది ప్రజలకు ఉపాధి హామీ పథకం కల్పించేందుకు కృషి చేస్తానని రవి తెలిపారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమేనని, తన కొనఊపిరి ఉన్నంతవరకు ప్రజల కోసమే తన జీవితం అంకితం చేస్తానని కర్నె రవి అన్నారు.

## శ్రీ.శ్రీ. కంఠమహేశ్వర స్వామి సురమాంభ దేవి విగ్రప్రతిష్ఠిన కళ్యాణ మహోత్సవానికి ఆహ్వాన పత్రిక



( తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 11)యాదాద్రి భువనగిరి జిల్లా:అడ్డగూడూర్ మండల పరిధిలోని ధర్మారం గ్రామం లో తుంగతుర్తి శాసన సభ్యులుమందుల సామెల్ అన్నను మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంభ దేవి విగ్రప్రతిష్ఠిన కళ్యాణ మహోత్సవానికి ఆహ్వాన పత్రిక. హాజరు కావాలి కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో గౌడ సంఘంమాజీ మున్సిపల్ చైర్ చైర్ పర్సన్ తిరుమలగిరిశాగంటి అనసూయ రాములు, మాద వెంకన్న,కొంపెల్లి రాములు, కారుపోతుల రాములు,కొంపెల్లి మహేష్, నర్సయ్య, చిత్తలూరి సత్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-11ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. మంగళవారం ఆయన బాల్కొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ను తనిఖీ చేశారు. ఆస్పత్రిలో సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలు చేయాలని సూచించారు. అంతకుముందు కలెక్టర్ బాల్కొండలోని బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను పరిశీలించారు. బియ్యం నిల్వలు, సరుకులను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. పాఠశాలలో కొత్తగా టాయిలెట్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్, స్థానిక అధికారులు ఉన్నారు.

## అర్చకులు రంగరాజన్ ను పరామర్శించిన గజ్వేల్ బ్రాహ్మణ సంఘం



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 11, (తెలంగాణ పత్రిక):చిలుకూరి బాలాజీ ఆలయ అర్చకులు రంగరాజన్ పై ఇటీవల జరిగిన దాడిని తెలుసుకుని మంగళవారం చిలుకూరులో గజ్వేల్ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు రంగరాజన్ ను పరామర్శించారు. అనంతరం బ్రాహ్మణ సంఘం నాయకులు మాట్లాడుతూ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు పునావృత్తం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దేశపతి శంకరశర్మ, కార్యదర్శి రవీందర్ రావు, కోశాధికారి విటాల కృష్ణమూర్తి శర్మ, చాడ నంద బాల శర్మ, యువ వాహిని అధ్యక్షులు సాయి కృష్ణ శర్మ ,కార్యదర్శి నందగిరి శ్యాం ప్రసాద్ శర్మ, కోశాధికారి రఘు మురళీమోహన్ శర్మ విశ్వేశ్వరరావు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బాదుడు 14 కిలోమీటర్ దూరానికి 40 రూపాయల టికెట్

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు ఆగ్రహం



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- ఫిబ్రవరి 11 రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నేరేడుచర్ల మిర్యాలగూడ మధ్యన కేవలం 14 కిలోమీటర్ల దూరం ప్రయాణానికి పల్లె వెలుగు బస్సు టికెట్ 40 రూపాయలు వసూలు చేయడం అన్యాయమని నేరేడుచర్ల బీ ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు. నేరేడుచర్ల నుండి 40 కిలోమీటర్ల దూరం ఉన్న కోదాడకు 40 రూపాయల టికెట్ వసూలు చేస్తున్న అదే ఆర్టీసీ నేరేడుచర్ల నుండి మిర్యాలగూడ కు కేవలం 14 కిలోమీటర్ల దూరం ఉన్నప్పటికీ అనాలోచిత నిర్ణయంతో 40 రూపాయలు టికెట్ వసూలు చేస్తూ సాధారణ మధ్యతరగతి ప్రజలను దోచుకుంటుందని అన్నారు. గతంలో మూసి పై వంతెన నిర్మించిన సమయాన టోల్గేట్ ఏర్పాటు చేసి పది రూపాయలు అదనంగా వసూలు చేశారని దాని కాలపరిమితి అయిపోయినదని నేడు రోడ్డు విస్తరణలో అదే ప్లేస్ లోమరో టోల్గేట్ ఏర్పాటు చేశారని అప్పటి నుండి అదనంగా వసూలు చేస్తున్న ఆ పది రూపాయలే ఇప్పుడు వీరు తీసుకుంటే సరిపోయేది అని మరో 10 రూపాయలు వడ్డించడంతో ప్రజలకు మోయలేని భారం ఏర్పడిందని పాలకులు అధికారులు పరిశీలించి పది రూపాయలు ధర తగ్గించాలని కోరారు. లేకపోతే ప్రజా ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. గతంలో మాదిరిగా టోల్ గేట్ కు 20 కిలోమీటర్ల పరిధిలో నివసిస్తున్న ప్రజల వాహనాలకు ఎటువంటి టోల్ ఫీస్ వసూలు చేయకూడదని అన్నారు.

# మాదిగ అమరుల కుటుంబాలను, ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- డాక్టర్ పిడమర్తి రవి- 9% రిజర్వేషన్ మాదిగల కేటాయించడానికి పూర్తిగా స్వాగతిస్తున్నాం.- భవిష్యత్తులో 12% రిజర్వేషన్ కోసం కార్యచరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకోవాలని విజ్ఞప్తి.- జిల్లా నాయకులు గుంటి ప్రవీణ్ కుమార్ ఆద్వర్యంలో పత్రిక సమావేశం-జిల్లా నాయకులతో కలిసి సంబురాలు నిర్వహించిన మాజీ కార్పోరేషన్ చైర్మెన్ పిడమర్తి రవి



రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 11, తెలంగాణ పత్రిక..తెలంగాణ రాష్ట్రంలో సుదీర్ఘంగా సాగిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల కుటుంబాలను, మాదిగ ఉద్యమకారులను ఆదుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాదిగ నాయకులు గుంటి ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పిడమర్తి రవి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మాదిగ అమరవీరుల కుటుంబాలకు భారీగా ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఇద్దరమ్మాయిలు 250 గజాల ఇంటి స్థలం ఇతర సంక్షేమ పథకాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. మాదిగ అమరవీరుల గురించి ఉద్యమకారుల గురించి వారి సంక్షేమం గురించి కృష్ణ మాదిగ కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అడిగే దమ్ము లేదని అన్నారు.మూడు దశాబ్దాలకు పైన జరిగిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముగింపు పలికిందని మాదిగలు అంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన వెంట ఉంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చరిత్ర ఆత్మకమైన ఎస్సీ వర్గీకరణ అమలు రాష్ట్రంలో మాదిగలకు వారి వాటా దక్కే విధంగా ఉన్నదని అన్నారు 9% రిజర్వేషన్ మాదిగల కేటాయించడానికి పూర్తిగా స్వాగతిస్తున్నామని భవిష్యత్తులో 12% రిజర్వేషన్ కోసం కార్యచరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద గండు శ్రీధర్ జన్మదిన వేడుకలు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ రవి, గుంటి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు మహమ్మద్ నజీరుద్దీన్, శ్రీనివాస్ యాదవ్, పెద్ద గండు శ్రీధర్, భాస్కర్, రమేష్, సురేష్, భీమ్ రావు యాదవ్, మన్నె మధు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు అందరూ ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి-సివిల్ సప్లై



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 11:- మంగళవారం జిల్లాలోని పలు రేషన్ దుకాణాలలో పౌర సరఫరాల అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. లక్షణచందా, ఖానాపూర్, సోన్, నిర్మల్ గ్రామీణ మండలలాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. నిర్ణిత సమయాల్లో రేషన్ దుకాణాలను తప్పనిసరిగా తెరిచి ఉంచాలన్నారు. పేదలకు సమయానికి రేషన్ బియ్యాన్ని అందించాలన్నారు. అన్ని రకాల బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని రేషన్ డీలర్లపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు. అన్ని రేషన్ దుకాణాల పరిసరాల్లో పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. ఈ తనిఖీలలో టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ శ్రీధర్ రెడ్డి, అధికారులు శేఖర్ రెడ్డి, లక్ష్మయ్య, శ్రీనివాస రావు, సుదర్శన్ రెడ్డి, ఎన్ఫోర్స్ మెంట్ డిటీలు కార్తీక్ రెడ్డి, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ నిర్మాణ ప్రక్రియ మహిళా విద్యార్థులదే బాధ్యత.. త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి వెల్లడి




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-11 వికసిత్ భారత్ నిర్మాణ ప్రక్రియ దేశ యువతది, ముఖ్యంగా మహిళా విద్యార్థుల పైనే ఉందని త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. మంగళవారం నగరంలో పర్యటించిన ఆయన కంటేశ్వర్ లోని ఉమెన్స్ మహిళా కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ సి సి మహిళా విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని ప్రధాని మోడీ వికసిత్ భారత్ వైపు అడుగులు వేస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్క యువత బాధ్యతగా ఉండి ఈ కార్యక్రమంలో కీలకంగా పని చేయాలన్నారు. సమాజంలో తల్లిదండ్రులకు తమ వారసులు ఐఏఎస్ లు, ఐపీఎస్ లు, ఇతర ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడాలని కోరుకుంటారని వారి కోరిక వాస్తవానికి నిజమే అయినప్పటికీ తమ పిల్లలకు ఏ రంగంలో ఆసక్తి ఉందో ఏ విద్య చదువుతారో ఆ విద్యను చదివిస్తే భవిష్యత్తులో మంచి ప్రయోజకులుగా తయారవుతారని అన్నారు. అటు కేంద్ర ప్రభుత్వం కూడా మహిళల విద్యపై ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని విద్యార్థులే ఓ మినీ సబ్జెక్టును తయారు చేసేలా మారగలుగుతారని అన్నారు. ఉమెన్స్ కళాశాల అనేది మహిళల విద్యార్థుల ఉన్నతి కోసమే నిర్మించిన కళాశాల అని ఎంతో చారిత్రాత్మక పురాతనమైన కళాశాల ఈ కళాశాల అని అన్నారు. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు ఎంతో ఉన్నతమైన స్థాయిలో ఎదిగారని కొనియాడారు. మహిళా విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. అనంతరం ఉమెన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు గవర్నర్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి ఉమెన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, సెక్రెటరీ కృపాకర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ పద్మనాభరెడ్డి, ప్రిన్సిపల్ భారతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తను పలకరించే వ్యక్తి మన ఎమ్మెల్యే



( తుంగతుర్తి నియోజకవర్గ ప్రతినిధి : షేక్ జానీ.తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 11.)లి దళిత ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేయడం అగ్రకుల నాయకులకుతుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి నేటి వరకు ప్రతి గ్రామ గ్రామీణ గడపగడపకు తిరిగి నాయకులను కార్యకర్తలను పలకరించి వారి అభివృద్ధిలో భాగస్వామ్యం వ్యక్తి మన ఎమ్మెల్యే మందుల సామేల్ అని%ఎ% తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ.తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఉన్నప్పటికీ ఆయన సంప్రదించకుండానే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ అగ్రకుల నాయకుల ఆదరాభిమానుల కోసం నియోజకవర్గ కోసం అహర్నిశలు కష్టపడుతూ పనిచేస్తున్న ఎమ్మెల్యే పై ఉన్నది లేనట్టుగా చెప్పి వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న పెద్ద నాయకులకు ఎమ్మెల్యే పై తప్పుడు సమాచారం ఇచ్చుకుంటూ దొంగచాటుగా పదవులు తెచ్చుకోవడమే కాకుండా ఎమ్మెల్యే పే అనుచిత వ్యాఖ్యలు చేయడం అర్థరహితమన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసే వ్యక్తులకు పార్టీ పదవులను స్థానిక ఎమ్మెల్యే అందించడం జరుగుతుందని, అది తెలియకుండానే నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెత్తానం చెల్లదని ఆయన సంతకం చెల్లదని పిచ్చిపిచ్చి వ్యాఖ్యలు చేస్తూ దళిత ఎమ్మెల్యే పై విషం చిమ్ముతున్నారని అన్నారు. అలాంటిది పార్టీ గీత దాటి ఎమ్మెల్యే పై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్న వ్యక్తులకు క్రమశిక్షణ చర్యలు వర్తించావ అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ నాయకులు సౌమ్యుడు అయినా సామెల్ కు కాంగ్రెస్ అధిష్టానం టికెట్ ఇచ్చి గౌరవించగా ఎన్నికల రణరంగంలో తుంగతుర్తి నియోజకవర్గంలో 52,000 భారీ మెజార్టీతో ఈ ప్రాంత ప్రజలు పట్టం కట్టారని గుర్తు చేశారు. అక్రమ సంపాదనలకు అలవాటు పడి కొద్ది మంది ఎమ్మెల్యే పై చేస్తున్న ఆరోపణలు ఇకనైనా మానుకోకుంటే యావత్ దళిత జాతి తరఫున తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మారగాని వెంకటయ్య, జిల్లా నాయకులు దాసరి శ్రీను,సీనియర్ నాయకులు కలకోట్ల మల్లేష్, గుగులోతు రవి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- ఫిబ్రవరి 11:అన్నం బోట్ల ఫణి కుమార్ శర్మ ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. ప్రతినిత్యం దైవ సేవలో పాల్గొంటూ సర్వేజనా సుఖినోభవంతు అని ఆశీర్వదించే అర్చకుల మీద హింస పూరితంగా దాడి చేయటం హేయమైన చర్యగా యావత్ అర్చక లోకం ఖండిస్తున్నట్లు ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నం బోట్ల ఫణి కుమార్ శర్మ తెలిపారు నిత్యం చిలుకూరు బాలాజీ దేవాలయంలో ప్రధాన అర్చకులుగా విశేష సేవలు అందిస్తూ దైవ సేవతో పాటు అర్చకుల సంక్షేమం కొరకు హిందూ ధర్మం కొరకు మన సంస్కృతి సాంప్రదాయాలు ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు కృషి చేస్తున్న రంగరాజన్ పైన దాడి చేయడం దురదృష్టకరమని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిందితులను కఠినంగా శిక్షించాలని ఫణి కుమార్ శర్మ డిమాండ్ చేశారు.

# అర్హులైన గిరిజనులకు పథకాలు



భద్రాచలం, : అర్హులైన ప్రతీ గిరిజన కుటుంబానికి ఐటీడీఏ ద్వారా ప్రభుత్వ పథకాలు అందిస్తామని, వాటిని సద్వినియోగం చేసుకొని గిరిజనులు ఆర్థికాభివృద్ధి సాధించాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఆదివాసీ గిరిజనుల నుంచి పీవో అర్జీలు స్వీకరించారు. తన పరిధిలోని వాటిని పరిష్కరించి, మిగిలిన వాటిని పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు పంపించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ గిరిజన కుటుంబాలకు జీవనోపాధి పెంపొందించేందుకు యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పోడు భూములు, వ్యక్తిగత సమస్యలు, స్వయం ఉపాధి పథకాలకు రుణాలు, పట్టా భూములకు రైతుబంధు, జీవనోపాధి పెంపొందించేందుకు ఆర్థిక సాయం వంటి అంశాలపై అర్జీలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, ఏవో సున్నం రాంబాబు, డీడీ మణెమ్మ, ఈఈ చంద్రశేఖర్, ఎస్‌డీసీ రవీంద్రనాథ్, ఎస్‌వో ఉదయ్‌భాస్కర్, ఏపీవో పవర్ వేణు, ఆర్‌వోఎఫ్ఆర్ డీటీ లక్ష్మీనారాయణ, ఉద్యాన అధికారి ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఐటీడీఏలోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో ఉ మ్మడి జిల్లా పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు బుధవారం జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు పీవో రాహుల్ తెలిపారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ గిరిజన కుటుంబాలకు జీవనోపాధి పెంపొందించేందుకు యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పోడు భూములు, వ్యక్తిగత సమస్యలు, స్వయం ఉపాధి పథకాలకు రుణాలు, పట్టా భూములకు రైతుబంధు, జీవనోపాధి పెంపొందించేందుకు ఆర్థిక సాయం వంటి అంశాలపై అర్జీలు వచ్చినట్లు తెలిపారు. 12న ఉదయం 9 గంటలకు అభ్యర్థులు తమ విద్యార్హత పత్రాలతోపాటు ఆధార్, కుల ధ్రువీకరణ జిరాక్స్‌లతో హాజరుకావాలని సూచించారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ, డిప్లొమో ఇన్ ఫార్మసీ, డిప్లొమో, పీజీ, బీటెక్ తదితర విద్యార్హతలు కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 8179925586, 6302608095 నంబర్లలో సంప్రదించాలని పీవో కోరారు.

# కాలువల్లో పరుగులు... కాళేశ్వర జలాలు

- కాల్వల వద్ద ఆనందంతో పరవశించిన మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు..- కాలువ వెంట నడుచుకుంటూ- రైతులతో సెల్ఫీలు, ముచ్చట్లు..!- రైతులకు మద్దతు ధర ప్రభుత్వం కల్పించాలని డిమాండ్



సిద్దిపేట/చిన్నకోడూరు, ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలో రంగనాయక సాగర్ కాలువను మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పర్యటించారు. మంగళవారం కాలువలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను చూసి సంతోషించారు. మండలంలోని సలేంద్రి గ్రామంలో రైతులకు సాగునీరు అందడంపై హర్షం వ్యక్తం చేస్తూ, కాలువ పక్కన ఆగి సెల్ఫీ దిగారు. అనంతరం స్థానిక రైతులతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెట్టుపల్లి గ్రామంలోని పొద్దుతిరుగుడు తోటలను సందర్శించి, అక్కడి రైతులతో ముఖాముఖి చర్చించారు. రైతులు మార్కెటింగ్ సమస్యలను, పంటకు సరైన ధర లేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించగా, తక్షణమే ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. సన్‌ఫ్లవర్ పంటకు తగిన మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని హరీష్ రావు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్నారు. రైతుల అవగాహన కోసం పంట వివరాలను ఆన్లైన్‌లో పొందుపరిచి, మార్కెట్ పరిస్థితుల గురించి ముందస్తు సమాచారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సాగునీరు అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించడం వల్లే ఇప్పుడు పంట పొలాలకు గోదావరి జలాలు అందుతున్నాయని చెప్పారు. నిత్యం నీటి కొరతతో తిప్పలు పడగా ఈ ప్రాంతాలు సాగునీటి సౌకర్యంతో పచ్చగా మారాయని, ఇది కెసిఆర్ దూరదృష్టితోనే సాధ్యమైందని హరీష్ రావు గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హరీష్ రావు విమర్శించారు. రైతుల కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తామని, రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు.



## ఊరుకొండ మండలం ఎస్సై ని సత్కరించిన బీజేపీ యువ నాయకులు



ఊరుకొండ ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక)నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండలంలోని పోలీస్ స్టేషన్ లో బదలీ పై బాధ్యతలు చెప్పటిన ఎస్సై కృష్ణదేవకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన బొల్గం దివాకర్ గౌడ్.అలాగే ఊరుకొండ మండల నూతన ఎస్సై కృష్ణదేవతో మండలంలోని శాంతి భద్రతల గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఊరుకొండ మండల బీజేవైఎమ్ సీనియర్ నాయకులు టి అరవింద్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్,అశోక్ తదితరులు ఉన్నారు.

## మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలిగా.. పులి సత్యమ్మ...



( తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 11)తుంగతుర్తి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మండల పరిధిలో గానుబండ గ్రామానికి చెందిన పులి సత్యమ్మ ఎన్నికయ్యారు. ఈమెరకు ఆమెకు సూర్యాపేటలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు వేములకొండ పద్మ. జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావుకు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని మండలంలో అభివృద్ధి చేసేందుకు తను కృషి చేయడంతో పాటు స్థానిక ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానన్నారు గత 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ లో చురుకైన పాత్ర పోషిస్తూ గ్రామంలో నాయకులకు కార్యకర్తలకు అండదండలతో ఐకమత్యంతో పార్టీ బలోపేతం చేస్తామన్నారు రాబోయే గ్రామస్థాయి మండల స్థాయి ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల మహిళా మోర్చా కాంగ్రెస్ ప్రతినిధులు పాల్గొన్నారు. .

## తాళం వేసిన ఇంట్లో చోరీ



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-11 తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ రోడ్డులో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. బైపాస్ రోడ్డులో నివసించే శేఖర్ ఇంటికి తాళం వేసి కుటుంబంతో కలిసి సోమవారం కుంభమేళాకు వెళ్లాడు. దొంగలు ఇంట్లోకి చొరబడి రెండు తులాల బంగారం, రూ. 40 వేల నగదు ఎత్తుకెళ్లారు.

## వివోఎపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం:డిఆర్డివో జయదేవ్ ఆర్య

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 11,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండలం చిన్న కిష్టాపూర్ గ్రామం వివోఎపై వచ్చిన ఫిర్యాదుపై విచారణ జరిపి చర్యలు తీస్కుంటామని డిఆర్డివో జయదేవ్ ఆర్య తెలిపారు. మంగళవారం తెలంగాణ పత్రిక ప్రతినిధితో ఫోన్లో మాట్లాడిన జయదేవ్ ఆర్య డ్వాక్రా సంఘాలలో కమిషన్లు తీసుకున్నట్టు నిరూపితం అయితే ఉపేక్షించబోమని తెలిపారు. మరోవైపు వివోఎపై చర్యలు తీసుకోవాలని చిన్న కిష్టాపూర్ గ్రామ డ్వాక్రా సంఘాల మహిళల నుండి బలమైన వాదన వినిపించడం గమనార్హం. చూడాలి మరి వివోఎపై అధికారులు ఎలాంటి చర్యలు తీస్కుంటారో.

## యువత క్రీడల్లో రాణించాలి -ఎస్ఐ రాజ్ కుమార్

పినపాక, పిబ్రవరి 11(,తెలంగాణ పత్రిక )యువత క్రీడల్లో రాణించాలని ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ సూచించారు. మంగళవారం పినపాక మండల పరిధిలోని తిర్లాపురం గ్రామాన్ని ఆయన పరిశీలించారు. అక్కడ యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. మారుమూల గ్రామాల్లో యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. పోలీస్ శాఖ సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. యువత అసాంఘిక చర్యలకు దూరంగా ఉండాలని, అసాంఘిక శక్తులకు సహకరించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉయ్యాలలో బిడ్డ.. ట్రైనింగ్‌లో తల్లి

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 11 : బిడ్డపై తల్లి ప్రేమ.. కన్న పేగు బంధం ఎంత ఉంటుందో ఇది చూస్తే తెలుస్తుంది.. బిడ్డను లాలించడానికి తల్లి ఏకంగా కలెక్టరేట్‌లో ఉయ్యాల కట్టి ట్రైనింగ్‌కు వెళ్లింది. కొత్తగూడెం కలెక్టరేట్‌లో ఈ అరుదైన దృశ్యం కనిపించింది. ఈ ఫొటో అందరినీ ఆలోచింప చేసింది.కొత్తగూడెం కలెక్టరేట్‌లో మంగళవారం ఏఎన్ఎంలకు శిక్షణ ఏర్పాటు చేశారు. కరకగూడెం ఏఎన్ఎంగా విధులు నిర్వర్తిస్తున్న రేఖ .. ఐదు నెలల బిడ్డను ట్రైనింగ్‌కు తీసుకువచ్చి.. బిడ్డ నిద్రకు రాగానే చీరతో ఊయల కట్టి హెల్త్ ట్రైనింగ్ సెషన్‌కు వెళ్లింది. ఈ దృశ్యం చూసిన వారంతా ఇది కదా తల్లి ప్రేమ అంటే.. అని అంటున్నారు.

# పోలింగ్ విధుల పట్ల అవగాహన ఉండాలి

## అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక): కొత్తగూడెం : ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న జరుగనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఎన్నికల సిబ్బందికి సూచించారు.జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు ఎన్నికల నియమావళిని అనుసరించి, జిల్లా పరిధిలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలకు మొత్తం 74 మందికి ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం మొదటి విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా పీవోలు, ఏపీవోలను ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ భిన్నంగా ఉంటుందన్నారు. ఈ నెల 27న ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నంబర్లు అందించి వారితో ఓటింగ్ జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీవోలు తమ పర్యవేక్షణలోనే ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి వెంకటేశ్వర చారి, ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్,డి ఎల్ ఎం టి పూసపాటి సాయి కృష్ణ, కిరణ్ కుమార్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడిపై

# దాడిని ఖండించిన టీఎస్ఎస్ఓ

### పరామర్శించిన టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్



తెలంగాణ పత్రిక ఎ రంగారెడ్డి జిల్లా బ్యూరోఇటీవల చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సీఎస్. రంగరాజన్ పై జరిగిన దాడిని తెలంగాణ రాష్ట్ర సంస్కృతిక సంఘం (టీఎస్ఎస్ఓ) తీవ్రంగా ఖండించింది. టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్, బాధిత అర్చకుడిని ఆయన నివాసంలో కలుసుకుని పరామర్శించారు. ఆయనతో పాటు రఘు ముదిరాజ్, సుధాకర్, సంపత్ తదితరులు ఉన్నారు.శాంతిభద్రతల క్షీణతపై ఆగ్రహం,ఈ సందర్భంగా లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ,రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి అనే దానికి ఈ దాడి ఒక ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు.దాడి చేసిన వారు ఏ ముసుగులో ఉన్నా, ఏ ఎజెండాతో దారుణానికి ఒడిగట్టినా, వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.అర్చకుల కుటుంబ సభ్యులపై కూడా ఇలాంటి దాడులు జరిగితే, సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి? అని ప్రశ్నించారు. రంగరాజన్ కుటుంబానికి భద్రత - ప్రభుత్వానికి డిమాండ్, చిలుకూరు బాలాజీ ఆలయానికి ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు ఉన్నారు.ఈ దాడిని దేవుడిని అవమానించినట్టే భావించాలన్నారు.టీఎస్ఎస్ఓ ముఖ్య డిమాండ్లు:రంగరాజన్ కుటుంబానికి పూర్తి భద్రత కల్పించాలి. దాడికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి.ప్రభుత్వం తక్షణమే స్పందించి, సముచిత చర్యలు తీసుకోవాలి. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులను ఏమాత్రం ఉపేక్షించకూడదని టీఎస్ఎస్ఓ హెచ్చరించింది.

# ఉర్సులతో పరమత సహనం పెరుగుతుంది



## కాంగ్రెస్ నాయకులు గొంకటి శుక్లవర్ధన్ రెడ్డి



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(ఫిబ్రవరి 11):జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ పిర్ గైబ్ సాహెబ్ ఆశీస్సులతో లోక కల్యాణం జరిగి ప్రతి ఒక్కరూ సుఖ సంతోషలతో ఉండాలని రైతులందరు పడి పంటలతో కళకళలాడలని వికాస్ సొసైటీ డైరెక్టర్ కాంగ్రెస్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి అన్నారు మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లా శాసనసభ పరిధి న్యాల్కల్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ ప్రసిద్ధిగాంచిన హజ్రత్ పిర్ గైబ్ సాహెబ్ ఉర్సు ఉత్సవాల్లో న్యాల్కల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి హాజరై దర్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొని జియారత్ చేశారు ఈ సందర్భంగా శుక్లవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉర్సులు పరమత సహనానికి ప్రతీక అని ఇలాంటి ఉత్సవాలతో భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపంగా నిలుస్తాయని ప్రజల సుఖ సంతోషాలు కోసం పిర్ గైబ్ సాహెబ్ ఓ వేదిక అవ్వాలని ఆకాంక్షించారు జియారత్ అనంతరం వారికి దర్గా కమిటీ ముతవల్లి యూనిస్‌ఖాన్ అధ్యక్షుడు మొహమ్మద్ మాక్సుద్ అలీ శాలువకప్పి, పుల మలతో ఘనంగా సన్మానించారు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాజీ జడ్పిటిసి భాస్కర్ రెడ్డి పట్టణ నాయకులు గొంకటి శుక్లవర్ధన్ రెడ్డి మాజి వైస్ ఎంపిపి మొహమ్మద్ గౌసోద్దీన్ సీనియర్ నాయకులు మొహమ్మద్ రఫియోద్దీన్ నాయకులు భక్తులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంభ దేవి విగ్రప్రతిష్టిన కళ్యాణ మహోత్సవానికి ఆహ్వాన పత్రిక



( తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 11)యాదాద్రి భువనగిరి జిల్లా:అడ్డగూడూర్ మండల పరిధిలోని ధర్మారం గ్రామం లో తుంగతుర్తి శాసన సభ్యులుమందుల సామెల్ అన్నను మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంభ దేవి విగ్రప్రతిష్ఠిన కళ్యాణ మహోత్సవానికి ఆహ్వాన పత్రిక. హాజరు కావాలి కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో గౌడ సంఘంమాజీ మున్సిపల్ చైర్ చైర్ పర్సన్ తిరుమలగిరిశాగంటి అనసూయ రాములు, మాద వెంకన్న,కొంపెల్లి రాములు, కారుపోతుల రాములు,కొంపెల్లి మహేష్, నర్సయ్య, చిత్తలూరి సత్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-11ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. మంగళవారం ఆయన బాల్కొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ను తనిఖీ చేశారు. ఆస్పత్రిలో సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలు చేయాలని సూచించారు. అంతకుముందు కలెక్టర్ బాల్కొండలోని బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను పరిశీలించారు. బియ్యం నిల్వలు, సరుకులను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. పాఠశాలలో కొత్తగా టాయిలెట్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్, స్థానిక అధికారులు ఉన్నారు.

## అర్చకులు రంగరాజన్ ను పరామర్శించిన గజ్వేల్ బ్రాహ్మణ సంఘం



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 11, (తెలంగాణ పత్రిక):చిలుకూరి బాలాజీ ఆలయ అర్చకులు రంగరాజన్ పై ఇటీవల జరిగిన దాడిని తెలుసుకుని మంగళవారం చిలుకూరులో గజ్వేల్ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు రంగరాజన్ ను పరామర్శించారు. అనంతరం బ్రాహ్మణ సంఘం నాయకులు మాట్లాడుతూ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు పునావృత్తం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దేశపతి శంకరశర్మ, కార్యదర్శి రవీందర్ రావు, కోశాధికారి విటాల కృష్ణమూర్తి శర్మ, చాడ నంద బాల శర్మ, యువ వాహిని అధ్యక్షులు సాయి కృష్ణ శర్మ ,కార్యదర్శి నందగిరి శ్యాం ప్రసాద్ శర్మ, కోశాధికారి రఘు మురళీమోహన్ శర్మ విశ్వేశ్వరరావు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటం ఊపిరిగా.. చేయూతే శ్వాసగా-కష్టకాలంలో ఉన్నవారికి ఆపద్బాంధవుడు

### - పలుమార్లు స్థానిక ఎన్నికల్లో ఓటమి.- ప్రజా సమస్యలపై రాజిపడని మనస్తత్వం - కొనఊపిరి వరకు ప్రజలకే తన జీవితం అంకితం అంటున్న కర్నె రవి.







పినపాక, పిబ్రవరి 11(తెలంగాణ పత్రిక )ఆటంకాలు ఎదురైనా వెనుకడుగు వేయలేదు. ఓటమి వెంటాడిన మనోధైర్యం కోల్పోలేదు. నిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ముందుకు సాగుతున్నారు మణుగూరుకు చెందిన అడ్వకేట్ సామాజిక కార్యకర్త కర్నె రవి. పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా గత పది సంవత్సరాల నుండి ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించి, పలువురు నిరుపేదలకు అండగా నిలిచారు. మణుగూరు మండలం లో ఏ ప్రజాప్రతినిధి చేయలేని పనిని మణుగూరు మండలం లోని ప్రయివేటు పాఠశాలల్లో ఏ అధికారం లేకుండానే 86 మంది తల్లిదండ్రులు చనిపోయిన, పిల్లలకు, ఎయిడ్స్ వ్యాది తో బాధపడుతున్న వారి పిల్లలకు, క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారి పిల్లలకు తండ్రి చనిపోయిన నిరుపేద పిల్లలకు స్కూల్ బ్యాగ్, షూస్, ఇచ్చి ఉచితంగా విద్యా అందించే విధంగా కృషి చేశాడు . గొదావరి వరదలు వల్లా ఇళ్లు కూలిపోయాయిన బాధితులకు, కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్లా ఇల్లు కాలిపోయిన బాధితులకు సహాయం అందించడంలో ముందు ఉండి వారిలో మనోధైర్యం నింపాడు అంతే కాకుండా కరోనాలాంటి కష్టకాలంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా, కరోనా బాదితులకు తన వంతుగా సహాయం అందించి వారిలో మనోధైర్యాన్ని నింపి మానవత్వం చాటుకున్నారు. మణుగూరు మున్సిపాలిటీని గ్రామపంచాయతీ చేసి అన్నారం, రాజుపేట, శివలింగా పురం ఇలా తదితర గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పథకం కల్పించాలని హైకోర్టు ద్వారా న్యాయ పోరాటం చేస్తున్నారు. మున్సిపాలిటీలో పేరుకుపోయిన ఎన్నో సమస్యలపై ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు పలుమార్లు పాదయాత్ర చేసి, అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ గా, వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవిచూసారు. అయినప్పటికీ ఏ మాత్రం రాజీపడకుండా ప్రజాక్షేత్రంలోనే ఉంటూ పోరాటమే తన ఊపిరిగా సాగుతున్నారు కర్నె రవి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసి మరోసారి తన అదృష్టం పరీక్షించుకొనున్నారు. నోటుకు ఓటు తీసుకోకుండా, ప్రజల కోసం పోరాటం చేసే తనను మణుగూరు జడ్పీటీసీ గా గెలిపించాలని రవి విజ్ఞప్తి చేశారు. తాను జడ్పీటీసీ గా గెలిస్తే మణుగూరు మున్సిపాలిటీని పూర్తి గ్రామ పంచాయతీగా మార్చేందుకు కృషి చేసి, వేలమంది ప్రజలకు ఉపాధి హామీ పథకం కల్పించేందుకు కృషి చేస్తానని రవి తెలిపారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమేనని, తన కొనఊపిరి ఉన్నంతవరకు ప్రజల కోసమే తన జీవితం అంకితం చేస్తానని కర్నె రవి అన్నారు.

# ప్రజా సమస్యల మీద నిరంతర పోరాటం చేస్తున్న ఎల్లారెడ్డిపేట మండల ప్రెస్ క్లబ్ విలేకరులకు మాజీ జెడ్పిటిసి ఘనమైన సన్మానం

**ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 11**గత కొంతకాలంగా ఎల్లారెడ్డిపేట మండలంలోని విలేకరులు పాత్రికేయులు ప్రజా సమస్యల మీద అలుపెరుగని నిరంతర పోరాటం చేయడం గమనించిన ఎల్లారెడ్డిపేట మాజీ జెడ్పిటిసి చీటీ మండలంలక్ష్మణ్ రావు ఎల్లారెడ్డిపేట మండల విలేకరుల సేవలను గుర్తించి ప్రజా సమస్యల మీద ఏ విధంగా అయితే ఇంతకుముందు పోరాటం చేసినారు అదే విధమైన పోరాటం ఇప్పుడు మరియు తదనంతరం ఎల్లప్పుడూ కొనసాగించాలని కోరుకుంటూ వారి ఇష్టపూర్తిగా ఎల్లారెడ్డిపేట మండల ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ఘనమైన సత్కారము సన్మానము శ్రీ లక్ష్మణరావు మాజీ జెడ్పిటిసి ఎల్లారెడ్డిపేట టిఆర్ఎస్ భవన్ లో ఎల్లారెడ్డిపేట మండలం ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ఘనమైన సత్కారం చేయడం జరిగింది రిపోర్టర్లకు జీతభత్యాలు లేకుండా సేవ దృక్పథంతో వారి సొంత ఖర్చులతో ఎంత ఆర్థిక ఇబ్బందులు వృత్తి ధర్మాన్ని నమ్ముకొని ఎల్లారీపేట మండల ప్రెస్ క్లబ్ సభ్యులు చేస్తున్న సామాజిక సేవలను గుర్తించిన జడ్పిటిసి చీటీ లక్ష్మణరావు ఎల్లారెడ్డిపేట మండలం ప్రెస్ క్లబ్ ఇప్పుడుసభ్యులందరికీ ఒక్కొక్కరికి తన వంతు సహాయ సహకారాలు 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజలతో పాటు ప్రెస్ క్లబ్ మిత్రులందరికీ తోడుపాటగా ఉంటానని పాత్రికేయులకు ఘనమైన సత్కారం చేసి ఇదే విధమైన రాజీలేని పోరాటం చేయాలని సూచించారు. ఎల్లారెడ్డిపేట పాత్రికేయుల పోరాటం ఒక పార్టీకి సంబంధించి గాని మరి ఇతర విషయాలను పరిగణలోకి తీసుకోకుండా సమాజంలో జరుగుతున్న అన్యాయము అక్రమము మోసము ద్రోహము ప్రభుత్వ పథకాలు కిందిస్థాయికి సరిగ్గా చేరకపోవడం ప్రభుత్వ పథకాలలో అవినీతి మీద ఆ రోజు నుంచి ఈరోజు వరకు ఒకే కోణంలో ఎల్లారెడ్డిపేట పాత్రికేయులు చేస్తున్న పోరాటాన్ని మాజీ జెడ్పిటిసి లక్ష్మణరావు గారు గుర్తించి ఘనంగా సన్మానించి పాత్రికేయులకు తన వంతు 24 గంటలు తాను అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల శ్రేయస్సు ప్రజల యొక్క సమస్యల పరిష్కారము వాటిని ప్రభుత్వము ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకువెళ్లడంలో అవిశ్రాంత కృషి చేస్తున్న పాత్రికేయులకు నిలబడి వారికి కావలసిన మౌలిక సదుపాయాలు సమకూరుస్తూ వారికి రావాల్సిన మండల వారి ప్రెస్ క్లబ్ లో పాత్రికేయులకు ఇండ్లు పాత్రికేయులకు ఆరోగ్య భీమా పాత్రికేయులకు అక్రిడేషన్ పాత్రికేయులకు అన్ని రకాలుగా వారి శ్రేయస్సు కోసం తాను నిరంతరం పోరాటం ఎల్లారెడ్డిపేట పాత్రికేయుల కోసం నిరంతర పోరాటం చేస్తానని ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ



హామీ ఇస్తూ ఘనంగా సన్మానం చేసి ఉన్నారు

## కేకేసి సంస్థ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీని కలవనున్న సోషల్ మీడియా ఇంచార్జి జాగిరి వెంకటేష్



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి,11)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి జాగిరి వెంకటేష్, కేకేసి ఆధ్వర్యంలో మార్చి లాస్ట్ వారం లో రాహుల్ గాంధీని కావడం జరుగుతుందని అన్నారు. ముఖ్య ఉద్దేశం 2029 సంవత్సరం నాటికి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి ని చేయడమే కాంగ్రెస్ పార్టీ ఉద్దేశం అందుకే రాహుల్ గాంధీని కలుస్తున్నాం అన్నారు.

# నేతలు మారిన మా రాతలుమారేది ఎప్పుడో....




**గుండాల, తెలంగాణ పత్రిక:**తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పాటు తర్వాత జిల్లాల పునర్విభజనలో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో భాగమైన మారుమూల ప్రాంతం అభివృద్ధికి ఆమెడ దూరం గుండాల మండలం. పోరాటాలకు పురుడు పోసిన నేల... గుండాల అంటే గుండెకాయ అంటూ రాజకీయ నాయకులు, బడా నేతలంతా నాటి నుండి నేటి వరకు సభలు సమావేశాలు ఏ సందర్భం వచ్చిన ఈ మాట కచ్చితంగా చెప్తారు. అయినా ఉమ్మడి జిల్లాలో అభివృద్ధికి దూరంలో ఉన్న ఏకైక మండలం నేతలంతా ఆయా పదవుల్లో ప్రాతినిధ్యం వహిస్తుండగా అభివృద్ధి అంతంత మాత్రమే... ఇదిలా ఉండలా 2019 జిల్లాల ఏర్పాటులో ఉమ్మడి నల్గొండ జిల్లా ఉమ్మడి మండలం ఆత్మకూరు గుండాల మండలం లోని గ్రామాలు ఆత్మకూరు(ఎం ), మోటకొండూర్, మండలాల్లో కలవగా నూతనంగా ఏర్పడిన గ్రామాలు గుండాల మండలం లో ఉండగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మండలాల విభజనలో గుండాల మండలం జనగామ జిల్లాలో కలిపారు. జనగామ జిల్లా వద్దు యాదాద్రి జిల్లా ముద్దు అంటూ మండల ప్రజలంతా పెద్ద ఎత్తున నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించి పోరాడారు . జనగామ జిల్లా నుండి యాదాద్రి భువనగిరి జిల్లాలో గుండాల మండలం కలుపుతూ గత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయినా సంక్షేమ పథకాలు పొందాలంటే రేషన్ కార్డ్ తప్పనిసరి ఈ మధ్యకాలంలో నూతనంగా వివాహమైన వారు , కొత్త రేషన్ కార్డు విభజించుకునేవారు మీసేవ,




ఆన్లైన్ సెంటర్లలో దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం జారీ చేసిన ప్రకటనలు చూసి మండల కేంద్రంలో మీసేవ ఆన్లైన్ సెంటర్లలో బార్లు తీరుతున్నారు . తీరా దరఖాస్తు చేసుకునే సమయానికి కంప్యూటర్లో జనగామ జిల్లా అని చూపించడంతో అదేమీ లేక నిరాశతో వెను తిరుగుతున్నారు మండల ప్రజలంతా.. నేతలు మారిన ఇకనైనా మా రాతలు మారవా అంటూ పూర్తిస్థాయిలో జనగామ జిల్లా నుండి యాదాద్రి జిల్లా లో కలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే చొరవ తీసుకోవాలంటూ మండల ప్రజలు కోరుతున్నారు.




# తెలంగాణ సాంస్కృతిక కళా సంస్థ ఆధ్వర్యంలో కలిసిన కళాకారుల కుటుంబం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 11:-** తెలంగాణ సాంస్కృతిక కళాకారుల సంస్థ ఆధ్వర్యంలో 12వ వార్షికోత్సవం సందర్భంగా నిర్మల్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో చేపట్టిన కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిందు యక్షగానం జానపద నృత్యాలు గీతాలతో కవులు గాయకులు నృత్య కళాకారులు అందర్నీ మైమరిచిపోయేలా ఆటపాటలతో అలరించారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారుల సంస్థ 12వ వార్షికోత్సవం సందర్భంగా కళాకారులకు పలు విభాగాల్లో అవార్డుల ప్రధానోత్సవం చేశారు ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుమునుపు కళాకారులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మరియు కరీంనగర్ నిజామాబాద్ జిల్లాల నుండి పెద్ద ఎత్తున తరలి రావడంతో సందడి వాతావరణం నెలకొంది. ఒక్కసారిగా ఏ కళాకారులు ఏ పొజిషన్లో ఉన్నప్పటికీ ఎవరు ఏ హోదాలో ఉన్నప్పటికీ కళాకారుల కుటుంబం ఒక చెంత చేరితే ఎంతటి బాధలనైనా మరిచిపోయి ఒకరినొకరు నవ్వుకుంటూ పలకరించుకునే విధానం అక్కడ ఉన్న ప్రతి ఒక్కరి మదిని తాకింది. కళాకారులు వివిధ ప్రాంతాల నుండి వస్తున్న నేపథ్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారుల సంస్థ రాష్ట్ర అధ్యక్షులు పాట రాజశ్రీ కార్యవర్గ సభ్యులు దిగంబర్ మమత ల ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది ప్రతి ఒక్క కళాకారులు తమలో ఉన్న కలను ప్రదర్శించుకునేందుకు చక్కని వేదికగా 12వ వార్షికోత్సవం జరిగిందని మాట్లాడుకున్నారు. ముఖ్యంగా ఎన్ని సంవత్సరాల పాటు కళా రంగ ప్రస్థానంలో ఉన్నప్పటికీ ఉద్యోగాలు లేక కళాకారులకి సరైన గుర్తింపు దక్కకపోవడంతో వచ్చిన తెలంగాణ తల్లి కొంగుచాటు బిడ్డ లాగే ఇంకా బ్రతకాల్సి వస్తుందని కొంతమంది కళాకారులు తమ ఆవేదనను పాటల రూపంలో తెలియజేశారు. అలా చాలామంది కళాకారులు



గాయని గాయకులు పాల్గొని కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమం వల్ల వివిధ ప్రాంతాలలో ఉన్న కళాకారులు అంతా ఒకచోట చేరడంతో కళాకారుల కుటుంబం అంటే ఇలా ఉంటుందా..!! అనే ఆహ్లాదకరమైనటువంటి ఆటపాటలు నడుమ కార్యక్రమాన్ని కొనసాగించేలా చేసింది.

# కళాకారుల సమస్యలను అసెంబ్లీలో తప్పకుండా ప్రస్తావించి న్యాయం జరిగేలా చూస్తా

## కళాకారుల సమ్మేళనంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 11:-** తెలంగాణ సాంస్కృతిక కళా సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ కళలు సాహితీ సంస్కృతి కవులు కళాకారుల సమ్మేళనంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు. కళాకారులకు కళా ఉత్సవ అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కళాకారులకు ఉద్యోగ ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన గత ప్రభుత్వం, ఆ ప్రభుత్వం తోవ లోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ ప్రభుత్వం కళాకారులను ఆదుకోకున్న భాజపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కళాకారులను తప్పక ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. రాబోవు అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ కళాకారుల డిమాండ్లను ప్రస్తావించి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు హరినాయక్, వొడిసెల అర్జున్, జమాల్, చంద్ర కాంత్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, మండల అధ్యక్షులు మార గంగా రెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు సాగర్ రెడ్డి, పతాని నర్సయ్య, విజయ్, గిల్లి విజయ్ తో పాటు ఉమ్మడి అదిలాబాద్ నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల కళాకారులు, రాష్ట్ర అధ్యక్షులు పాట రాజశ్రీ, కార్యవర్గ సభ్యులు




దిగంబర్, మమత, గోపి, ధనరాజ్, నాగరాజు, సిద్దు, కావ్య, పల్లవి, మురళి, అనిల్ లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అభివృద్ధి పనుల పరిశీలన

**పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక):**వేసవి ముందస్తు ప్రణాళిక లో



భాగంగా తొర్రూరు మండలంలో జరుగుతున్న వివిధ విద్యుత్ అభివృద్ధి పనులను (ఎన్ పీ డీ సీ ఎల్) చీఫ్ ఇంజనీర్ శ్రీ రాజు చౌహాన్ మంగళవారం నాడు పరిశీలించారు. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో సుమారు 95 లక్షల వ్యయంతో 5 విద్యుత్ నియంత్రికల సామర్థ్యం పెంపు మరియు 6 అదనపు విద్యుత్ నియంత్రికల ఎర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీటితో పాటు తొర్రూరు మండలంలోని ఇతర గ్రామాల్లో సుమారు 15 లక్షల వ్యయంతో అమ్మాపురం గ్రామంలో మూడు, గుర్తూరు గ్రామంలో రెండు, సోమారం గ్రామంలో రెండు అదనపు విద్యుత్ నియంత్రికలు ఎర్పాటు చేయనున్నారు. అలాగే వ్యవసాయ 11 కే.వి. లైన్లలో లో ఓల్టేజ్ సమస్య తలెత్తకుండా మూడు లైన్ కెపాసిటర్ బ్యాంకులు ఎర్పాటు చేశారు. అంతే కాక ఈ వేసవి ముందస్తు ప్రణాళిక అమలు లో భాగంగా తొర్రూరు డివిజన్ పరిధిలో నాలుగు 33 కేవీ ఇంటర్ లింకింగ్ లైన్ల ఎర్పాటు అలాగే ఏదైనా కారణంతో 33 కేవి లైనులో సమస్య తలెత్తి విద్యుత్ అంతరాయం కలిగినప్పుడు ఆ సమయాన్ని తగ్గించడానికి వేరొక సబ్ స్టేషన్ కు చెందిన 11 కేవీ లైన్ నుంచి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పనులన్నీ వివిధ దశల్లో ఉన్నాయని వీటిని త్వరిత గతిన పూర్తి చేసి రాబోయే వేసవిలో వినియోగదారులందరికీ అంతరాయాలు లేని నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించడమే



లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డివిజనల్ ఇంజనీరు శ్రీ %+%. మధు సూదన్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శ్రీ చలపతి రావు, సబ్ ఇంజనీర్ సుధాకర్ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు ఆర్ ఓ ఎ ఆర్ ఓ లకు శిక్షణ కార్యక్రమం

**ధర్మసాగర్ ఫిబ్రవరి 12 ( తెలంగాణ పత్రిక):** 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా ధర్మసాగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఆర్ ఓ ఎ ఆర్ ఓ లకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం 1రోజు శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఇట్టి శిక్షణ కార్యక్రమములో కె తిరుపతి రెడ్డి ఆర్వో ఏ ఆర్ ఓ లకు గ్రామ పంచాయతీ ఎన్నికల గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అదితిగా ఆర్డీవో రమేష్ విచ్చేసి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పనిచేయాలని మండలానికి సంబంధించి వాట్స్ ఆప్ గ్రూప్ క్రియేట్ చేయడం జరుగుతుందని ఆర్ ఓ లకు గాని ఎ ఆర్ ఒ లకు గాని ఎలాంటి సందేహాలు ఉన్న వాట్సాప్ గ్రూప్ ద్వార తెలియపరచాలని అట్టి సందేహాలను అధికారులు నివృత్తి చేస్తారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్ ఎం పి ఓ అఫ్జల్ మండలమునకు కేటాయించిన ఆర్ ఒ లుఎ ఆర్ ఒ లు పాల్గొన్నారు.



# విజ్ఞాన, విహారయాత్రకు బయలుదేరిన విద్యార్థులు

**తుర్కపల్లి, ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక)**తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మంగళవారం విజ్ఞాన విహారయాత్రలకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠాలతో పాటు విజ్ఞాన, విహార యాత్రలతో విజ్ఞానం పెరుగుతుందని అందుకోసం ములకలపల్లి నుండి నాగార్జునసాగర్ కు విహారయాత్రకు వెళ్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, ఉపాధ్యాయులు శ్రీశైలం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన ఇద్దరి వ్యక్తులకు జైలు శిక్షా మరియు 24 మందికి జరిమానా

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-11** మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 26మందికి ట్రాఫిక్ ఏ.సి.పి టి. నారాయణ ఆదేశానుసారం ట్రాఫిక్ ఎస్సై చంద్రమోహన్ మంగళవారం నాడు కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జాన్ ముందర హాజరుపరచగా 24 గురికి 36000/- జరిమానా విధించి 1. ఆదినారాయణ తండ్రి గుండమ్మయ్య నివాసం కర్నూల్. 2. ఈర్నాల సాయిలు తండ్రి రాములు నివాసము భీంగల్ అను వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది.



# ఇకనైనా సుదర్శన్ రెడ్డి లెటర్ ప్యాడ్ కు మోక్షం దక్కేనా,?

**ఎమ్మెల్యేగా గెలిచి 14 నెలలు దాటిన ప్రింటింగ్ కానీ లెటర్ ప్యాడ్లు. మంత్రి పదవి వస్తుందన్న ధీమాతోనే**

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-11** నిజామాబాద్ జిల్లా బోధన్ శాసనసభ్యునిగా గెలిచిన పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఇప్పటివరకు లెటర్ ప్యాడ్ ప్రింట్ చేయించకపోవడం. చర్చనీయాంశంగా మారింది. ఎవ్వరైనా ఎమ్మెల్యే గా గెలిచిన వెంటనే తన పేరిట లెటర్ ప్యాడ్ ప్రింట్ చేయించుకోవడం ఆనవాయితీగా వస్తున్న సంస్కృతి. ఈ లెటర్ ప్యాడ్ తోనే సిఫారసు లేఖలను అందిస్తుంటారు. కానీ నిజామాబాద్ జిల్లాలోని సీనియర్ నేతగా, మాజీ మంత్రిగా సుదీర్ఘ రాజకీయ అనుభవమున్న సుదర్శన్ రెడ్డి లెటర్ ప్యాడ్లు ప్రింట్ చేయించుకోకపోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అయితే దీని వెనుక బలమైన కారణం ఉందని ఆయన అనుచరులు చర్చించుకుంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున ఇద్దరు ఎమ్మెల్యేలు గెలుపొందారు. వారిలో బోధన్ శాసనసభనుండి ఒకరు సుదర్శన్ రెడ్డి కాగా, మరొకరు నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు భూపతిరెడ్డి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మొదటి విడత లోనే సీనియర్ నేతగా తనకు మంత్రివర్గంలో అవకాశం ఉంటుందని సుదర్శన్ రెడ్డి పూర్తి ధీమా తో ఉన్నారు. అయితే మంత్రివర్గంలో నిజామాబాద్ జిల్లాకు నిరాశే మిగిలింది. రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు మంత్రి పదవి వరించలేదు. మలి విడత మంత్రివర్గ విస్తరణలో నిజామాబాద్ జిల్లాకు మంత్రి పదవి ఖాయమనే ప్రచారం జరిగింది. ఈ మంత్రివర్గ విస్తరణలో నిజామాబాద్ నుండి మాజీ మంత్రి, బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి కి మంత్రి పదవి ఖాయమని ప్రచారం జోరుగా సాగింది. అయితే



పార్టీ పెద్దల ఢిల్లీ పర్యటన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మంత్రివర్గ విస్తరణ పై చిట్ చాట్ చేయడంతో ఇప్పట్లో మంత్రిపదవి లేదన్నది తేట తెల్లమైపోయింది. మంత్రివర్గ విస్తరణకు మరి కొంతకాలం వేచి చూసే ధోరణి ఏర్పడడంతో ఇకనైనా ఎమ్మెల్యేగా లెటర్ ప్యాడ్ ప్రింట్ చేయించుకుంటాడా లేదా అన్నది సుదర్శన్ రెడ్డి మాత్రమే స్పష్టత ఇవ్వగలరు. ఎమ్మెల్యేగా సుదర్శన్ రెడ్డికి సంబంధించిన లెటర్ ప్యాడ్ లేకపోవడంతో ఆయన నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యే సిపార్స్ లేఖలు తప్పనిసరి.దన్నది తేట తెల్లమైపోయింది. మంత్రివర్గ విస్తరణకు తకాలం వేచి చూసే ధోరణి ఏర్పడడంతో ఇకనైనా ఎమ్మెల్యేగా లెటర్ ప్యాడ్ ప్రింట్ చేయించుకుంటాడా లేదాఅన్నది సుదర్శన్ రెడ్డి మాత్రమే స్పష్టత ఇవ్వగలరు. ఎమ్మెల్యేగా సుదర్శన్ రెడ్డికి సంబంధించిన లెటర్ ప్యాడ్ లేకపోవడంతో ఆయన నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యే సిపార్స్ లేఖలు తప్పనిసరి.

# ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపులో బీజేవైఎం పాత్ర కీలకం

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-11** బీజేవైఎం ఆధ్వర్యంలో (ఎమ్మెల్సీ) ఎన్నికల సన్నాహక సమావేశం ఈ రోజు నిజామాబాద్ లో జిల్లా పార్టీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించబడింది. బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పానుగంటి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి బీజేపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్ , ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ నాయకులకు, కార్యకర్తల కు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వ హయాంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, ముఖ్యంగా విద్య, ఉపాధి, యువతాభివృద్ధి రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టులు, మరియు హిందుత్వ సిద్ధాంతాలపై నేతలు ప్రసంగిస్తూ, (ఎమ్మెల్సీ) అభ్యర్థులు మల్కా కొమురయ్య, అంజిరెడ్డి బలమైన నాయకత్వం కలిగిన అభ్యర్థులుగా ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. శాసనమండలి లో ప్రశ్నించే గొంతుకలు ఉండాలనే ఆలోచన తో పార్టీ నాయకత్వం బలమైన అభ్యర్థుల ను నిలబెట్టింది అన్నారు పట్టుభద్రులు, టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ని బీజేవైఎం కార్యకర్తలు ప్రతి ఓటర్ దగ్గరికి వెళ్లి మన అభ్యర్థుల గురించి వారికి ఓటు వేసే విదంగా బీజేవైఎం కార్యకర్తలు పనిచేయాలని అన్నారు సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ విభాగాల



నాయకులు పాల్గొన్నారు. ( ఎమ్మెల్సీ) ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, మోదీ గారి హస్తాన్ని బలపర్చాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ నాయకుడు, రాష్ట్ర కార్యదర్శి మంత్రి సుదీర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాదల నరేష్, పల్నాటి కార్తీక్, ఇందిరా ప్రియాంక, కుమల్లీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆమంద్ విజయ్ కృష్ణ,పార్లమెంట్ కన్వీనర్ ఆశిష్,జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శ్రీకాంత్, శ్రీధర్ గౌడ్, అసంబ్లీ కన్వీనర్ చిరంజీవి,మండల అధ్యక్షులు సురేష్, సాయికుమార్, అశోక్, ఐటీ కన్వీనర్ విపుల్ రావు, వినోద్ రెడ్డి తదితరులు మండలాధ్యక్షులు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి విభాగం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ లను బలోపేతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక): జిల్లాలో పైలట్ ప్రాజెక్టు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ లను బలోపేతం చేసి మిగతా ఎఫ్ పి ఓ లకు మార్గదర్శకంగా నిలిచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి ఆదేశించారు. మంగళవారం ఐటి టవర్ లో జిల్లాలోని పైలట్ ప్రాజెక్టు కింద తిసుకున్న ప్రసిద్ధ, ప్రహర్ష ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ డెవలప్ చేయడానికి ఒప్పందం కుదుర్చున్న క్రిషి కల్ప అధికారులతో మరియు ఎఫ్ పి ఓల సీఈఓ, డైరెక్టర్ లతో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా క్రిషి కల్ప సీఈఓ సీఎం పాటిల్ ఎఫ్ పి ఓ లు బలోపేతం చేయడానికి చేస్తున్న పనుల మరియు ప్రణాళికలా గూర్చి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్లుప్తంగా వివరించారు. ఎఫ్ పి ఓ ల సీఈఓ, డైరెక్టర్ లకు వారి అనుభవాలను కలెక్టర్ కి తెలిపారు. ఈ సమావేశ%శీ% లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పైలట్ ప్రాజెక్టు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ లను బలోపేతం చేసి మిగతా ఎఫ్ పి లకు ఒక మార్గదర్శకంగా నిలిచేలా చర్యలు తీసుకోవాలని పక్కా ప్రణాళికతో రైతులకి అవగాహనా నిర్వహించి వారిని పెద్ద ఎత్తున ప్రోత్సహం అందించాలని నిర్దేశించిన కాలం లోపు ఎఫ్ పి ఓ లకి మార్కెటింగ్ విషయాలు పూర్తిగా తెలిపి వారిని బలోపేతం చెయ్యాలని ఆదేశించారు. అలాగే జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్, అగ్రికల్చర్ విద్యార్థులకు మార్కెటింగ్ స్కిల్స్ నేర్పించి వాటిపైన అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని క్రిషి కల్ప అధికారులకు తెలిపారు. ఈ సమావేశం లో డి ఏ ఓ రాధిక, డి ఎచ్ ఓ సువర్ణ, డిగ్రీ కళాశాల అధ్యాపకులు అయోధ్య రెడ్డి, సెక్రటోరల్ అధికారి రామస్వామి తదితరులు పాలొగొన్నారు



# వాలీబాల్ క్లబ్ అధ్యక్షులు ధరావత్ కృష్ణ

**తెలంగాణ పత్రిక ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 11** మండల కేంద్రంలో వాలీబాల్ క్లబ్ నూతన అధ్యక్షుని ఎన్నిక మంగళవారం స్థానిక గుంటుపల్లి శ్యాం ప్రసాద్ మామిడి తోటలో ఘనంగా జరిగింది ఈ ఎన్నిక ప్రక్రియ రాష్ట్ర వాలీబాల్ ప్లేయర్ నరాల గోపాల్ రెడ్డి మరియు తల్లాడ మండల వాలీబాల్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు జివిఆర్ నేతృత్వంలో జరిగిందిఅనంతరం గోపాల్ రెడ్డి,జివిఆర్ మాట్లాడుతూ ఆటలు అనేవి మానసిక ఉల్లాసానికి,దేహ దారుఢ్యతను సమతుల్యం చేస్తాయని.కాబట్టి ప్రతి ఒక్కరు ప్లే గ్రౌండ్ లో సామరస్యతతో,సమతా భావంతో మెలగాలని ఒకరికొకరు స్నేహ సంబంధాలను మరింత పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు అధ్యక్షుడుగా ఎంపికైన ధరావత్ కృష్ణను,వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ ను, క్లబ్ గవర్నర్ జివిఆర్,గోపాల్ రెడ్డి మరియు క్లబ్ మిత్ర బృందం శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ మమ్మల్ని గుర్తించి మాకు ఇచ్చిన ఈ గౌరవాన్ని గురుతర బాధ్యతగా తీసుకొని,ఈ అవకాశాన్ని ఎక్కడా కూడా క్లబ్ ఉనికిని,శ్రేయస్సును గౌరవపరచకుండా తల్లాడ వాలీబాల్



క్లబ్ నైతికతను మరింత కాపాడుతామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ యూసుఫ్, ఈలప్రోలు చిన్న కోటయ్య,కానిస్టేబుల్స్ రవి,బాలాజీ,గుడిపల్లి రాంబాబు,ప్లేయర్స్ రోబో, సంపత్,వినోద్, రామారావు,అరుణ్,కృష్ణ, నాగ,మనోజ్, సత్యనారాయణ,చక్రి, అరుణ్,పుల్లారావు, యాసీన్ భాష,( దాదా) ఇజర్లపూడి చింటూ శ్రీకాంత్ రెడ్డి. భార్గవ్. శీను. రాంబాబు. ఉపేందర్. శేఖర్.రాజు.తదితరులు పాల్గొన్నారు

# అనాధ శరణాలయంను సజావుగ నడపండి

**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి**

**కొత్తగూడెం ప్రతినిధి కురిమెల్ల శంకర్ ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక)** బూడిదగడ్డ కొత్తగూడెంలో ఉన్న శ్రీ స్నేహలత సంధ్యలత పిల్లల ఆశ్రమాన్ని మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సందర్శించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి పిల్లలకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వాహకుడు కొమరయ్య ను అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాల వలన తల్లిదండ్రులను కోల్పోయి మరియు పిల్లల సంరక్షణ కష్టంగ ఉండడం వలన వచ్చిన పిల్లలకు సంరక్షణ, విద్య, ఆహారం తదితర అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగ తెలిపారు. న్యాయమూర్తి అనాధ శరణాలయం ఆవరణ, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్ ను



పరిశీలించారు. అనాధ శరణాలయంను సజావుగా నిర్వహించాలని అన్నారు. అనంతరం రైటర్ బస్తిలో శ్రీ సత్య సాయి అనాధ వృద్ధాశ్రమమున సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, న్యాయవాది మెందు రాజమల్లు పాల్గొన్నారు.

# షాపూర్ గ్రామం నుండి శ్రీశైలం దివ్యదర్శనానికి పాదయాత్ర

**తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 11** రాయికోడ్ మండల పరిధిలోని షాపూర్ గ్రామం నుండి శ్రీశైలం దివ్యదర్శనానికి పాదయాత్రగా బయలుదేరిన షాపూర్ గ్రామం శివ స్వాములు కృష్ణ స్వామి అంజి ప్రశాంత్ శ్రీనివాస్ బాబన్న బాగయ్య కృష్ణ నరేష్ బాబన్న నవీన్ సిద్దు నర్సింలు అభిలాష్ తదితరు స్వాములు అందరూ శ్రీశైలం పాదయాత్రగా బయలుదేరడం జరిగింది



# బాలికా విద్య పై మమకారం..

**"మిడ్ వెస్ట్ లిమిటెడ్"30 సైకిళ్ళు వితరణ**





**(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు ఫిబ్రవరి 11**:బాలికలు చదువుకుంటేనే సంస్కారవంతమైన, అభివృద్ధి చెందిన'భారతం'ఆవిష్కృతం అవుతుందని ప్రగాఢ నమ్మకం కావచ్చు.ఇల్లాలు చదువు ఇంటికి వెలుగు నానుడిని సాకారం చేయాలని భావించి,బాలికలు సరైన ప్రయాణ సౌకర్యం లేక చదువు మధ్యలో ఆపకూడదని మిడివెస్ట్ గ్రానైట్ లిమిటెడ్ సంస్థ మండలంలోని మునిగల వీడు హై స్కూల్ విద్యార్థినిలకు 30 సైకిళు ్ళ మంగళవారం వితరణ చేసింది.సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ నాగవాణి సంబంధిత సంస్థ జనరల్ మేనేజర్ నాయుడును సంప్రదించి సమస్యను చెప్పారు.దీంతో నాయుడు యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన యాజమాన్యం కు వివరించారు.వెంటనే కంపెనీ సైకిల్ బహుకరణకు ఆదేశించింది. ఈ మేరకు పాఠశాలలో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో బాలికలకు సైకిళ్ళు అందజేశారు .కార్యక్రమంలో హెచ్ఎం స్వప్న, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ జిల్లా చైర్పర్సన్ డా.నాగవాణి,మిడ్ వెస్ట్ లిమిటెడ్ అర్పణ పల్లి మైండ్స్ అకౌంట్స్ ఆఫీసర్ మల్లయ్య హెచ్ఆర్ రామకృష్ణ,ఉపాధ్యాయులు రామస్వామి,సలీం,భవాని ,మురళీకృష్ణ, వెంకటేశ్వర్లు,యాకయ్య,విజయ సాగర్ ,రంజిత్ కుమార్, ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కరాటే పోటీల్లో సత్తా చాటిన వేణు

**తెలంగాణ పత్రిక ఖమ్మం ప్రతినిధి/ ఫిబ్రవరి 11**హైదరాబాద్ లోని



ఎల్బీ నగర్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన 4త్ ఇంటర్నేషనల్ ఓపెన్ టూ ఆల్ స్టైల్స్ కరాటే మరియు కుంగ్ ఫు ఛాంపియన్షిప్ 2025 అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్ న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్టియల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది . ఈ టోర్నమెంట్ను 'న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్' వ్యవస్థాపకుడు మరియు అధ్యక్షుడు పీవీ శ్రీ రాములు నిర్వహించారు . నేపాల్ , భూటాన్ , శ్రీలంకతో పాటు తమిళనాడు , మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల నుండి 3000 మంది విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు . ఈ టోర్నమెంట్లో ఖమ్మం జిల్లా సీనియర్ కరాటే మాస్టర్ కరాటే వేణు ఘన విజయం సాధించారు . మరియు తన కుమారుడు అభిషేక్ ఈ కరాటే టోర్నమెంట్ లో



పాల్గొని బంగారు పతకం గెలుచుకున్నారు . మీ విజయాలు ఖమ్మం జిల్లాకి గర్వకారణం అని పలువురు కొనియాడారు . కరాటే మాస్టర్ కరాటే వేణు సీనియర్ బ్లాక్ బెల్ట్ కుమిటే విభాగంలో ప్రథమ బహుమతి గోల్డ్ సర్టిఫికెట్ , ఛాంపియన్షిప్ 2025 ను దక్కించుకుని సినీ నటు భానుచందర్ తదితరు చేదు మీదుగా అందుకున్నారు .

# సర్వేల. పేరుతో ప్రజలను అయోమయానికి గురిచేస్తున్న బి ఆర్ ఎస్ సోషల్ మీడియా

**కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు దేగల అంజయ్య యాదవ్.**

**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 11.వలిగొండ యాదాద్రి భువనగిరి :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గంలో గత 10 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి సంవత్సర కాలములో జరిగిన అభివృద్ధిపై భారత రాష్ట్ర సమితి నాయకులు చర్చకు సిద్ధమా భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపొందిన తరువాత నియోజకవర్గంలోని ప్రధాన సాగునీటి కాలువైన బునాదిగాని కాలువ ధర్మారెడ్డి కాలువ పీలాయిపల్లి కాలువకు దాదాపు 500 కోట్లు నిధులు తీసుకరావడము జరిగింది మహిళలకు ఉచిత బస్ ప్రయాణం సబ్సిడీ గ్యాస్ 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించేందుకు అహరినీషలు కృషి చేస్తున్న వ్యక్తి అనిల్ కుమార్ రెడ్డి గత ప్రభుత్వంలో అధికారంలో వున్న శేఖర్ రెడ్డి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళైనా కొత్త రేషన్ కార్డు అయిన సాగునిటి కాలువల కోసం నిధులు తెగలిగినడా నియోజకవర్గం లో అనిల్ కుమార్ రెడ్డి గారికి వస్తున్న ఆదరన



చూసి భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా సర్వేల పేరుతో ప్రజలను అయోమయంలో పడేస్తున్నది ఇప్పటికైనా చిల్లర పనులు మానుకొని జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవొద్దని ప్రజలను అయోమయానికి గురి చేయవద్దని తెలిపారు.

# అనుమతి లేని ఇసుక ట్రాక్టర్ పట్టివేత ఇద్దరిపై కేసు నమోదు

**గంభీరావుపేట ఎస్ఐ ఎల్ శ్రీకాంత్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 11రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సై ఎల్ శ్రీకాంత్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ మంగళవారం రోజున ఉదయం 11 గంటల ప్రాంతంలో గోరంటాల గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా గ్రామానికి చెందిన మహమ్మద్ అస్లం తండ్రి గౌస్ బాషా 29 సంవత్సరాలు కులం ముస్లిం ఇసుకను ట్రాక్టర్ లో తీసుకొని ఎదురుగా వస్తుండగా అతని ఆపి అనుమతి పత్రాలు చెక్ చేయగా ఇసుక అనుమతి ఒక టాక్టర్ ఉండగా మరొక ట్రాక్టర్ ట్రైలర్ తో ఇసుక రవాణా చేస్తున్నాడు మహమ్మద్ అస్లాం అంగవైకల్యంతో ఉన్నాడు ఇతడికి డ్రైవింగ్ లైసెన్స్ లేదు ఇతడు ఇతని తండ్రి ఆదేశాల మేరకు ఇసుకను రవాణా చేస్తున్నాడు ఇసుక అనుమతికి ఒక ట్రాక్టర్ ట్రైలర్ రవాణాకు మరొక ట్రాక్టర్ ట్రైలర్ ఉపయోగించినందుకు మరియు అంగవైకల్యంతో వుండి ట్రాక్టర్ నడిపినందుకు గాను గోరంటాల గ్రామానికి చెందిన మొహమ్మద్ అస్లాం మరియు ఇతని తండ్రి గౌస్ పాషాపై ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగింది అని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు

# ఆర్.కె.పల్లి బాలికల టాలెంట్..

## ఎన్.ఎం.ఎం.ఎస్ కు ఎంపికైన దివ్య, భవ్య

**(తెలంగాణ పత్రిక) నెల్లికుదు ఫిబ్రవరి 11**: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రాజుల కొత్తపల్లి హైస్కూల్ 8 వ,తరగతికి చెందిన గుండెల దివ్య,వరిపెల్లి భవ్య లు కేంద్ర ప్రభుత్వం ఏటా రూ. 12 వేల చొప్పున ఇచ్చే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్(ఎన్ఎం ఎంఎస్) కు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన ఇంగ్లీష్ ఉపాధ్యాయులు రామయ్య ఎప్పటికప్పుడు విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఎన్.ఎం.ఎం.ఎస్ ఎంపిక కోసం ప్రత్యేక తరగతులు తీసుకున్నారు. సంబంధిత మెటీరియల్ను గ్రామానికి చెందిన బొమ్మెర శ్రీనాథ్ గౌడ్ కొండేటి నగేష్ రెడ్డి ఎగ్జామ్స్ ప్రిపేర్ అయ్యే స్టూడెంట్స్కు ఉచితంగా బహుకరించారు. స్కాలర్షిప్ ఎంపికైన దివ్య, భవ్యలు ఈ సందర్భంగా మాట్లాడుతూ




ఇంగ్లీష్ టీచర్ రామయ్య సార్ ప్రోత్సాహం మాపై తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ వలన మేం స్కాలర్షిప్ సాధించామని, దీంతో మా కుటుంబానికి మాపై కొంత ఆర్థిక భారం తగ్గిచేయూతనందిస్తుందన్నారు.

# అంబులెన్స్ డ్రైవర్ నిర్వాకం వల్ల ఓ వ్యక్తి మృతి

**వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 11 తెలంగాణ పత్రిక**అంబులెన్స్ డ్రైవర్ నిర్వాకం వల్ల ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మాసాయిపేట మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది పకృతి వైన్స్ షాప్ లో కొల్చారం గ్రామానికి చెందిన శంకర్ ముదిరాజ్ మాసాయిపేట్ పకృతి వైన్స్ లో అతిగా మందు సేవించి అపస్మారక స్థితిలో పడి ఉండడంతో అది గమనించిన వైన్స్ సిబ్బంది 108 కు కాల్ చేయగా 108 వాహనం వైన్స్ వద్దకు చేరుకొని అపస్మారక స్థితిలో ఉన్న శంకర్ చూసి తనకు సంబంధించిన వారు ఎవరు లేకపోవడంతో శంకరును అక్కడే వదిలేసి అంబులెన్స్ డ్రైవర్ వదిలి వెళ్ళాడు దీంతో శంకర్ మృతి చెందాడు సిబ్బంది స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న చేగుంట ఎస్సై



చైతన్య కుమార్ రెడ్డి మృతదేహాన్ని తూప్రాన్ మార్చురికి తరలించారు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత కొద్దిరోజులుగా చిన్న శంకరంపేట మండలం ధర్పల్లి గ్రామంలో నివసిస్తున్నాడు వారు తెలిపారు


# దుర్గంధం వెదజల్లుతున్న పట్టించుకోని అధికారులు



తంగళ్ళపల్లి, ఫిబ్రవరి 11,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం మండేపల్లి శివారులో గల కె,సి,ఆర్ నగర్ డబల్ బెడ్ రూమ్స్ లో నివసించే వారి బాధ ఇంత అంత కాదు రోడ్ నెంబర్ 3 లో గత సంవత్సరకాలంగా మురికి కాలువ దుర్వాసన వెదజల్లుతుంది మరియు రోడ్ నెంబర్ 11 లో వీధి లైట్ వెలగక పోవడం తో మరియు రోడ్ నెంబర్ 2 ల వీధి దీపాలు సరిగా రావడం లేదు దీనికి తోడు ఈ మురికి కాలువలు తీయక పోవడం తో దుర్వాసనతో తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు ఇప్పటికీ పలుసార్లు అధికారులకు విన్నవించిన వచ్చి చూడడం తప్ప సరి చేసిన పాపాన పోలేదు ఇప్పటికైనా అధికారులు స్పందించి మా యొక్క సమస్యను పరిష్కరించగలరని కోరుతున్నారు.



# 7 రోజుల జైలు శిక్ష...



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:11**
ఆర్మూర్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో మట్కా ఆడుతున్నారని సమాచారం రాగా సిఐ సత్యనారాయణ రైడ్ చేసి ఆరుగురును అదుపులోకి తీసుకున్నారు. రూ 28000 నగదు,
3 ఫోన్లు జప్తు చేసి వారిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టమన్నారు. సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరపరచగా ఒకరికి 7 రోజుల సాధారణ జైలు శిక్షతోపాటు 2 వేల జరిమానా, మిగిలిన వారికి జరిమానా విధించారని సిఐ తెలిపారు.


# జీజీహెచ్‌లో మూలకు చేరిన వెంటిలేటర్లు

రాజమహేంద్రవరం వైద్యం: ఎంసీయూలో ఒకటి.. క్యాజువాలిటీలో మూడు..ఇదీ జీజీహెచ్‌గా మారి రెండేళ్లయిన రాజమహేంద్రవరం ఆసుపత్రిలో వెంటిలేటర్ల పరిస్థితి. పదుల సంఖ్యలో వెంటిలేటర్లు మరమ్మతులకు గురై మూలకు చేరినా పట్టించుకునే నాథుడే లేడు. దీంతో అత్యవసర చికిత్సకు వచ్చేవారికి చిక్కులు తప్పడం లేదు. రాజమహేంద్రవరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి నిత్యం పది మంది వరకు రోగులు అత్యవసర పరిస్థితుల్లో వస్తుంటారు. అందులో కొందరికి వెంటిలేటర్ అవసరం ఉంటుంది. తీవ్ర అస్వస్థతకు గురై అత్యవసర పరిస్థితుల్లో వెంటిలేటర్‌పై ఆసుపత్రికి వచ్చేవారికి పూర్తిస్థాయి వైద్య సేవలు అందడం లేదు. అలాంటి కేసులను కాకినాడ జీజీహెచ్‌కు రిఫర్ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సాధారణంగా వెంటిలేటర్‌పై వైద్యమంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న పని. పేద, మధ్యతరగతి ప్రజలకు జీజీహెచ్‌లో వెంటిలేటర్‌పై అందించే వైద్యం ఓ వరంలాంటిది. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు అందక.. ప్రైవేటుకు వెళ్లలేక రోగులు నరకయాతన పడుతున్నారు. జీజీహెచ్‌లో వందకు పైగా వెంటిలేటర్లున్నాయి. ప్రస్తుతం హైబ్రిడ్ ఐసీయూ, ఎంఐసీయూ, క్యాజువాలిటీ కలిపి పదిలోపే పనిచేసేవి ఉన్నాయి. పనిచేయని వాటిని అలానే వదిలేశారు. హైబ్రిడ్ ఐసీయూ వద్ద గదిలో పదుల సంఖ్యలో వెంటిలేటర్లు అలాగే వదిలేశారు. తుప్పుపట్టి ఉన్నాయి. ఎన్ని మరమ్మతులకు గురయ్యాయో.. ఎన్ని పనిచేసేవి ఉన్నాయో తెలియని పరిస్థితి. క్యాజువాలిటీలో వెంటిలేటర్ కేసులు మూడుకంటే



ఎక్కువ వస్తే ఇక అంతే సంగతులు. పాత కేసులను ఐసీయూలోకి మార్చి కొత్త కేసుకు వెంటిలేటర్ పెట్టాలి. ఐసీయూలోనూ కొన్నే పనిచేస్తున్నాయి. పనిచేయని వాటికి మరమ్మతులు చేసేందుకు తగిన సిబ్బంది ఉన్నా వాటిని అందుబాటులోకి తెచ్చి ఎందుకు వినియోగించడం లేదో అర్థంకాని పరిస్థితి. జీజీహెచ్‌కు ఒక బయో మెడికల్ ఇంజినీరు, నలుగురు టెక్నీషియన్లు ఉన్నారు. వందకు పైగా ఉన్నవాటికి మరమ్మతులు చేసి అందుబాటులోకి తెస్తే రోగులకు మేలు చేకూరుతుంది. సమస్యను ఆసుపత్రి సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆక్సిజన్ ఎక్కువ ఫ్లో అవసరమైనవారికి మాత్రమే ఉపయోగపడతాయని.. సాధారణంగా వెంటిలేటర్ కేసులకు ఇవి పూర్తిస్థాయిలో పనిచేయవని చెప్పారు.

# చేపలరేవు అన్నారు.. చేతులెత్తేశారు



కాకినాడ: వైకాపా ప్రభుత్వం మత్స్యకార ఓటు బ్యాంకు కోసం చేపల రేవును ఎరగా చూపి ఆశల వల విసిరింది. ఇదిగో.. అదిగో.. అంటూ అయి దేళ్లూ గడిపేసింది.. ఎన్నికల ముందు వరకు ఊరించి పూర్తిచేయలేక చేతులెత్తేసింది. అవసరమైన భూమి పూర్తిస్థాయిలో కేటాయించకపోవడం, నిధులూ విదల్చకపోవడంతో పడకేసింది. ప్రాజెక్టు పూర్తవుతుందని, జీవన చిత్రం మారుతుందని ఎదురుచూసిన వేలాది మత్స్యకార కుటుంబాలకు నిరాశే మిగిలింది. దీంతో ఈ ప్రాజెక్టు పూర్తిచేసి భరోసా ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం భుజాన వేసుకుంది. ఉప్పాడ కొత్తపల్లి మండలంలోని అమీనాబాద్ తీరంలో చేపల రేవు నిర్మాణ పనులకు 2020 నవంబర్‌లో మత్స్యకార దినోత్సవ్మ రోజున అప్పటి సీఎం జగన్ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. రెండేళ్లలో నిర్మాణం పూర్తిచేస్తామని ఆర్భాటంగా ప్రకటించారు.

# తెల్లబంగారానికి చీడపీడలు

పులివెందుల:తెల్లబంగారంగా చెప్పుకునే పత్తి పంటను చీడ, పీడలు వెంటాడుతన్నాయి. పత్తి పంటకు తెగులు సోకడం, లద్దెపురుగు విజృంభిస్తుండడంతో రైతులకు శాపంగా మారింది. ప్రతి చేలో ఏదోక రోగం సోకి పంట దెబ్బతింది. ఈ ఏడాది ఎందు తెగులు ఉధృతి ఎక్కువగా ఉంది. అంతేకాక దాదాపు నెల రోజులపాటు వర్షం లేకపోవడంతో ఆకులు ఎండి రాలిపోయాయి. డిసెంబరు వరకు పచ్చగా ఉండాల్సిన పొలాలు నెల ముందుగానే ఆకులు రాలి ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొదలు కాసిన కాయలు గింజ కట్టకుండానే పగిలాయి. ముందుగా పగిలిన పత్తి బరువు తూగదని రైతులు అల్లాడిపోతున్నారు. పదిహేను రోజుల కిందట వర్షం ఉంటే పూతంతా కాతగా మారేది. చెట్లు ఎండిపోయాక వర్షం కురిసిందని, ఈ వానతో ప్రయోజనం లేదంటున్నారు. మూడు సార్లు పత్తి ఏరాల్సి ఉండగా, ఒకే దఫాతో పత్తి సేకరణ పూర్తయ్యేలా ఉందని రైతులు వాపోతున్నారు. ఈ ఏడాది పత్తిలో లద్దె పురుగు ఉధృతి అధికంగా ఉంది. మాయదారి చీడ రైతుల ఆశలను తొలిచేసింది. కాయలు పెరిగే దశలో పురుగు ఎక్కువకావడంతో రైతులకు దిక్కుతోచడం లేదు. రోజుల వ్యవధిలోనే ఆకు, పూత, పిందె, కాయలను తినేస్తున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. పురుగు నియంత్రణకు రైతులు పాడరానిపాట్లు పడుతున్నారు. వేలకు వేలు ఖర్చు పెట్టి మందులు స్ప్రే చేస్తున్నారు. గతంలో ఒకేసారి పురుగు మందు స్ప్రే చేస్తే లార్వా నుంచి పురుగుల వరకు నాశనం అయ్యేవి. పురుగులను అదుపు చేసేందుకు ఒక్కో రైతు మూడు సార్లు మందులు పిచికారీ చేశారు. మందు స్ప్రే చేసిన వారం పదిరోజుల్లో చేలల్లో పురుగులు మళ్లీ కనిపిస్తున్నాయని రైతులు పేర్కొంటున్నారు. పెరిగిన విస్తీర్ణం.. తగ్గనున్న దిగుబడిఈ సీజన్‌లో జిల్లాలో గతేడాది కంటే ఈ ఏడాది 12 వేల ఎకరాల్లో పత్తి సాగు విస్తీర్ణం పెరిగింది. సాగు విస్తీర్ణం పెరిగినప్పటికీ ప్రతికూల పరిస్థితులు, చీడపీడల కారణంగా దిగుబడులు తగ్గనున్నాయి. చెట్టుకు వందకుపైగా కాయలు ఉండాలి కానీ.. 20 నుంచి 25 మాత్రమే ఉన్నాయి. ఉన్న కాయలు కూడా సైజు పెరగడం లేదని అంటున్నారు. సాదారణంగా ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుంది. అలాంటిది 5 నుంచి



6 క్వింటాళ్లు దిగుబడి రావడమే కష్టమని రైతులు అంటున్నారు.సగం చేను ఎండిపోయిందినాలుగు ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తి వేశాను. మొదట మంచి గా ఎదిగింది. పదిహేను రోజుల కిందట తెగులు సోకింది. వారం పది రోజుల్లోనే సగం చేను ఎండిపోయింది. మిగతా చెట్లు కూడా వడలిపోతున్నాయి. ముం దుగా కాసిన కాయలే తప్ప, ఆ తర్వాత వచ్చిన పూత కాత రాలిపోయింది. ఏటా మూడు సార్లు పత్తి ఏరే వాళ్లం.. ఈ సారి ఒక్క సారికే చేను ఖాళీ అయ్యేలా ఉంది.– గంగమ్మ, పత్తి రైతు, పెర్నపాడు, వేముల మండలం లద్దె పురుగు లొంగడం లేదుపొగాకు లద్దెపురుగు పత్తికి తీవ్రంగా నష్టం చేస్తోంది. ఈ ఏడు వర్షాలు లేక చేలు సరిగ్గా ఎదగనే లేదు. పూత, కాతను దక్కించుకుందామంటే లద్దె పురుగు దాపురించింది. పురుగులు ఆకులను మేసి జల్లెడలా మారుస్తున్నాయి. రెండుమూడు రోజుల వ్యవధిలోనే చేనంత మేసేస్తున్నాయి. పూత, గూడ, కాయలను తినేస్తున్నాయి. ఇప్పటికి మూడు సార్లు పురుగు మందు పిచికారీ చేశాను. మందుకు పురుగులు లొంగడం లేదు. పురుగు మందులకు వేలకు వేలాది రూపాయలు ఖర్చవుతోంది.– నాగేశ్వర్‌రెడ్డి, రైతు, లింగాలవర్షాభావంతో తగ్గిన దిగుబడినాలుగు ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నా.. వర్షాలు మొదట్లో మంచిగా కురిశాయి. దీంతో చెట్లు ఏపుగా పెరిగినా కాయలు లేవు. కొంత పూత దశలో ఎండ వేడికి రాలిపోగా.. మరికొన్ని కాయలు వచ్చిన తర్వాత రాలిపోయాయి. చెట్టుకు 20 కాయలకు మించి లేవు. తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో తెలియడం లేదు

# ప్రైవేటు పాఠశాల కోసం పార్కు అభివృద్ధా...?

పీఎం పాలెం,:ఇళ్ల ముందు పార్కులు అభివృద్ధి చేయాలని ప్రజలు ఎన్నిమార్లు వినతులు ఇచ్చినా పట్టించుకోని జీవీఎంసీ అధికారులు.... ఓ ప్రైవేటు పాఠశాల విన్నపంతో పార్కు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు. పీఎం పాలెం క్రికెట్ స్టేడియం సమీపంలో వేంకటేశ్వరస్వామి ఆలయం పక్కన జీవీఎంసీ పార్కు స్థలం ఉంది. దీనికి సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు పాఠశాలకు క్రీడా మైదానం లేదు. పలువురు తమ పిల్లలు శారీరక క్రీడలకు దూరమవుతున్నారని సంబంధిత పాఠశాలలో చేర్పించేందుకు వెనకడుగు వేస్తున్నారు. దీంతో పాఠశాల యాజమాన్యం జీవీఎంసీ అధికారులతో అంతర్గత చర్చలు జరపడంతో వారు సైతం పచ్చజెండా ఊపినట్లు తెలిసింది. వెంటనే దీని అభివృద్ధికి సుమారు రూ.20 లక్షలు మంజూరు చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నారని సమాచారం. త్వరలోనే పలు క్రీడా పరికరాలతో పార్కును సిద్ధం చేస్తారనే చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో జీవీఎంసీ రెండు రోజుల క్రితం పార్కు ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రత చర్యలు పూర్తి చేసింది. పాఠశాల యాజమాన్యం లోతట్టుగా ఉన్న పార్కులో



మట్టిని వేసి చదును పనులు చేసింది. ఇదే ప్రాంతంలో జనావాసాల మధ్య విశాలమైన రెండు పార్కులను అభివృద్ధి చేయాలంటూ స్థానికులు పలుమార్లు అధికారులకు విన్నవించినా ఇంత వరకు కార్యరూపం దాల్చలేదు. ఈ పార్కు విషయంలో జీవీఎంసీ అధికారులు అత్యుత్సాహం చూపడంపై విమర్శలు వస్తున్నాయి.

# నిర్వాసితుల భూములను కాపాడాలి



ముద్దనూరు: అన్యాక్రాంతమైన గండికోట నిర్వాసితుల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, నిర్వాసితులకు పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి వి.అన్వేష్, డివైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వాసితులతో కలిసివారు తహశీల్దార్ వరద కిషోర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అన్వేష్ మాట్లాడుతూ గండికోట నిర్వాసిత ప్రజలకు ప్రభుత్వం ముద్దనూరులోని చౌటిపల్లె గ్రామంలో కేటాయించిన భూములు అన్యాక్రాంతం అయ్యాయన్నారు. నిర్వాసితులకు ముద్దనూరులోని మంగపట్నం రెవెన్యూ పొలంలో కేటాయించిన భూములకు జిల్లా అధికారులు పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. దీంతో ఆ భూములు స్థానికులు, కొందరు అక్రమార్కులు, రాజకీయ నాయకులు వందలు ఎకరాలు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. చౌటిపల్లి గ్రామం నిర్వాసితులకు కోసం అప్పటి ప్రభుత్వం 2010లో 869 ఎకరాల భూమి కేటాయించి, కంప చెట్లు, పొదలు తొలగించేందుకు రూ. 31,29,696 ఖర్చు చేసిందన్నారు. ఇప్పటికే అసైన్ మెంట్ ఆమోదం పొందిన భూములకు పట్టాలు మంజూరు చేయాల్సింది ఉందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు,ప్రజా ప్రతినిధులు నిర్వాసితుల భూములకు పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. అన్యక్రాంతమైన భూములను కూటమి ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని నిర్వాసితులందరికీ, ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున భూ పంపిణీ చేసి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నిర్వాసితులకు చెల్లించాల్సిన రూ. 3.5 లక్షలు ఇవ్వలేదన్నారు. నిర్వాసితులు అధికారులను అడిగితే బడ్జెట్ లేదని దాటేస్తున్నారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం
ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 12 లక్షల అమలు చేస్తామని వాగ్దానం చేశారన్నారు. వెంటనే నిధులు విడుదల చేసి నిర్వాసితులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల నిర్వాసితులను కలుపుకుని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో చౌటపల్లి నిర్వాసితులు రామలింగారెడ్డి యోహాన్, మాజీ ఎంపిటిసి సభ్యులు గురునాథ పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల నిర్మాణంపై నీలినీడలు

మార్కాపురం: మార్కాపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణంపై నీలి నీడలు కమ్ముకున్నాయి. గత మూడు నెలలుగా నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఈ పనులను దక్కించుకున్న మెగా కంపెనీ కూడా యంత్ర సామగ్రిని తరలించే పనిలో ఉంది. మెడికల్ కళాశాల నిర్మాణం నిలిచిపోతుందేమోనని పశ్చిమ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మార్కాపురం ప్రాంతం వైద్య రంగంలో పూర్తిగా వెనుకబాటులో ఉంది. మెరుగైన వైద్యం కోసం వందల కిలో మీటర్లు ప్రయాణించాల్సి వచ్చేది. ఆపద సమయాల్లో అత్యవసర సేవలు అందుబాటులో లేక దూర ప్రయాణం చేయాల్సి వచ్చేది. ఒంగోలు, గుంటూరు, విజయవాడ, కర్నూలు నగరాలకు చేరేందుకు గంటల పాటు సమయం పట్టేది. ఈ లోగా ఎందరో రోగులు మార్గమధ్యంలో మరణించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో గత వైసిపి ప్రభుత్వం మార్కాపురం ప్రాంతంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల అవసర మని గుర్తించింది. అందుకోసం మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద 53 ఎకరాల స్థలాన్ని సేకరించింది. ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణం కోసం రూ.473 కోట్లు కేటాయిం చింది. ఈ పనులను మెగా ఇంజనీరింగ్ కంపెనీ దక్కిం చుకుంది. నిర్మాణ పనుల ను అప్పటి ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కరోనా సమయంలో వర్చువల్ ద్వారా శంకుస్థాపన చేశారు. మార్కాపురం ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అత్యవసరమని తలచిన ప్రభుత్వం 2024 సెప్టెంబరు నాటికి పూర్తి చేయాలని నిర్ణయించింది. మెగా కంపెనీ కూడా నిర్మాణ పనులను వేగవంతం చేసింది. 30 శాతానికి పైగా పనులు పూర్తి చేసింది. పూర్తి స్థాయిలో పనులు పూర్తవ్వాలంటే మరో రెండేళ్ల పాటు సమయం పట్టనుంది. ముందుగా నిర్ణయించిన 2024 సెప్టెంబరులో మెడికల్ కళాశాలను నిర్వహణలోకి తీసుకురావాలనే సంకల్పంతో మార్కాపురంలోని ప్రభుత్వ జిల్లా వైద్యశాలను సర్వజన వైద్యశాలగా మార్పు చేశారు. ఆ వైద్యశాలలో కొన్ని భవనాలు నిర్మించారు. మెడికల్ కళాశాలకు సంబంధించిన వసతు



లన్నీ కల్పించారు. కొంద రు వైద్యులను, వైద్య సిబ్బందిని నియమించారు. ఇక్కడ పరిస్థితు ల దృష్ట్యా మెడికల్ కళాశాలను నిర్వహించా లని కోరు తూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కోరిన సంగతి తెలిసిందే. ఇంతలో సార్వత్రిక ఎన్నికలు రానే వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి ఓటమిపాలైంది. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చింది. గత ప్రభుత్వ కాలంలో ప్రారంభించిన మెడికల్ కళాశాలల నిర్మాణం తాత్కాలికంగా నిలుపుదల చేసింది. అందులో మార్కాపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల కూడా ఉంది. మొత్తానికి మూడు నెలలుగా నిర్మాణ పనులు ముందుకు సాగలేదు.
ఈ పాటికే మెడికల్ కళాశాలకు సంబంధించిన అనేక భవనాలు పూర్తి చేసుకున్నాయి. చుట్టూ ప్రహారీ గోడ కూడా నిర్మించారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తరువాత మెడికల్ కళాశాల నిర్మాణం నిలిచిపోయిందనే ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికార పార్టీ నేతలు ఎలాంటి ప్రకటనా చేయకపోవడంతో ప్రజల్లో అపనమ్మకం ఏర్పడింది. ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులు దక్కించుకున్న మెగా ఇంజనీరింగ్ కంపెనీ నిర్మాణ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు తెలిసింది. బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయని సమాచారం.